

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

19వ వసంతంలోకి ...

ఉత్తరాంధ్ర
విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం

శుక్రవారం 06-02-2026 పేజీలు : 24




# అవినీతిలో కుబేరుడు



- ఏసీబీకి చిక్కిన అవినీతి జలగ
- అక్రమ సంపాదన కేసులో పంచాయతీ రాజ్ శాఖ రిటైర్డ్ సూపరింటెండెంట్ అరెస్టు
- ఏసిబి సోదాలలో భారీ అక్రమాస్తుల గుర్తింపు
- ఏక కాలంలో ఐదు ప్రాంతాలలో సోదాలు
- విలువైన డాక్యుమెంట్ల స్వాధీనం



6వ పేజీలో

## ప్రభుత్వ భూములు కబ్జాకు
## అధికారులు నిర్లక్ష్యమే కారణమా..?

- పెందుర్తి తాసిల్దార్ కబ్జాలకు పూర్తి బాధ్యత వహిస్తారా...?
- ప్రభుత్వ ఆస్తులను కాపాడలేనప్పుడు ఇక్కడ ఎందుకు..
- నాయకుల ప్రలోభాలకు లొంగిపోతున్నారా.?



2 లో

## 27 బార్లకు లైసెన్సుల మంజూరు

– జాయింట్ కలెక్టర్ విద్యాధరి

3 లో




## శివారు ప్రాంతాల్లో కిక్కెక్కిస్తున్న బెల్ట్ షాపులు

(వార్త 3వ పేజీలో )

## గీతం అధీనంలో ఉన్న భూములపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలి - కె కె రాజు

2వ పేజీలో



## ప్రజా జీవితానికే మొదటి ప్రాధాన్యత



2వ పేజీలో

దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

- పోటెత్తిన అభిమానులు కార్యకర్తలతో వంశీకృష్ణ జన్మదిన వేడుకలు
- నగర నలుమూలల నుంచి హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన శ్రేయోభిలాషులు, అభిమానులు, కార్యకర్తలు
- భారీ గజమాలలు, కేకులతో సందడిగా మారిన వాతావరణం

## గోల్మాల్ గోపన్న..!అక్రమ నిర్మాణాల గోల పంటన్న..?

- ప్రభుత్వ ఉద్యోగులా. అక్రమ నిర్మాణాలకు వాచ్ మెన్లా
- అక్రమ నిర్మాణాలకి కోమ్ముకాస్తున్న ప్లానింగ్ అధికారులు
- జోన్8 ప్లానింగ్ లో అవినీతి తిమింగలాలు
- బాధ్యతారహితంగా టిపిఓ ప్రజలకు అందుబాటులో లేని వైనం



2వ పేజీలో

# గోల్మాల్ గోపన్న..!అక్రమ నిర్మాణాల గోల ఏంటన్న..?

- ప్రభుత్వ ఉద్యోగులా. అక్రమ నిర్మాణాలకు వాచ్ మెన్లా
- అక్రమ నిర్మాణాలకి కోమ్ముకాస్తున్న ప్లానింగ్ అధికారులు
- జోన్8 ప్లానింగ్ లో అవినీతి తిమింగలాలు
- బాధ్యతారహితంగా టిపిఓ ప్రజలకు అందుబాటులో లేని వైనం



**గోపాలపట్నం, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ లో అవినీతి నిర్మాణాలకు హద్దు అదుపు లేకుండా పోయింది అరికట్టవలసిన అధికారులు అక్రమ నిర్మాణదారకు సహకరిస్తూ చీకటి ఒప్పందాలకు పాల్పడుతూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతూ సొంత ఖజానా నింపుకొని దిశగా అడుగులు వేస్తూ భారీ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారు అని చెప్పడంలో అతిశయోక్తి లేదని స్థానికరంటున్నారు టిపిఓ గోపన్న అక్రమ నిర్మాణాల పై ఎటువంటి స్పందన ఇవ్వకపోగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న అభియోగాలు ఉన్నాయి ఈయన గారు ప్రజలకు సమాధానం చెప్పే ఓపిక లేదు అక్రమ నిర్మాణదారుల్ని వెనకేసుకు రావడమే ప్రధాన ఎజెండాగా మారింది. జవాబుదారితనం లేని ప్లానింగ్ వ్యవస్థ లోని నియమ నిబంధనలను తుంగలోపు తొక్కుతూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారు అని స్థానికులు మండిపడుతున్నారు ఇన్ని అక్రమ నిర్మాణాలు అయ్యగారు మూలన జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఫిర్యాదులు వచ్చిన ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ప్రజలను చేసే అవయోగాలు మరింత బలోపేతం చేస్తుందని స్థానికులు జోన్ 8 ప్లానింగ్ వ్యవస్థ లోని అధికారులపై మండిపడుతున్నారు. జీవీఎంసీ,జోన్8,95వ వార్డు పాపయ్య రాజుపాలెం శివ గాయత్రి నగర్ లో భారీ అక్రమ నిర్మాణం 502 ప్లానింగ్ సెక్రటరీ,టిపిఓ,గోపన్న ఎసిపి రామలింగేశ్వర రావు ఈ అక్రమ నిర్మాణం పై ఎటువంటి చర్యలు తీసుకోకపోగా ఈ నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారు జీవీఎంసీ కమిషనర్ ఈ నిర్మాణంపై తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానికలు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రభుత్వ భూములు కబ్జాకు అధికారులు నిర్లక్ష్యమే కారణమా...?

- పెందుర్తి తాసిల్దార్ కబ్జాలకు పూర్తి బాధ్యత వహిస్తారా...?
- ప్రభుత్వ ఆస్తులను కాపాడలేనప్పుడు ఇక్కడ ఎందుకు..
- నాయకుల ప్రలోభాలకు లొంగిపోతున్నారా..?




**పెందుర్తి, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** పెందుర్తిలో విలువైన ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమైపోతున్న పట్టించుకోని తాసిల్దార్ వ్యవహార శైలిపై ప్రజలు మండిపడుతున్నారు. మొన్న పెందుర్తి ఆదిత్య నగర్ 186 సర్వే నంబర్ లో ప్రభుత్వ భూమి కబ్జా,నేడు పెందుర్తి పోలీస్ స్టేషన్ కి కూతవేటు దూరంలో 123 ప్రభుత్వ స్థలం కబ్జా రోజు రోజుకి పెందుర్తి తాసిల్దార్ కార్యాలయలొ నిర్లక్ష్యపు నీలి నీడలు అలముకుంటున్నాయి ప్రభుత్వ ఆస్తులను కాపాడవలసిన రెవెన్యూ యంత్రాంగం అక్రమ దారులకు కుమ్మకాస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూములను నాయకులకు పేరు మోసిన కబ్జారాయులకు దారాదత్తం చేస్తున్నారని తద్వారా విలువైన ప్రజల ఆస్తులను కాపాడలేకపోతున్నారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు అత్యంత విలువైన ప్రభుత్వ భూములు పెందుర్తి తాసిల్దార్ కార్యాలయం పరిధిలో ఉండటం ఒక విషయం అయితే సమర్థవంతమైన అధికారులు ఇక్కడ



లేకపోవడం మరొక విశేషం ప్రభుత్వ ఆస్తులను కాపాడలేని అధికారులు తప్పించుకునే దోరణల్లో సమాధానం చెబుతూ కబ్జారాయులకు సహకరిస్తున్నారు. ఇక్కడ జరుగుతున్న అవినీతి కబ్జాలు వెనుక ఉన్న అధికారులపై విశాఖ జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకొని అన్యాక్రాంతమైపోయిన ప్రభుత్వ భూములను పరిరక్షించే విధంగా రెవిన్యూ భూములు పరిరక్షణ సంబంధిత అధికారులు జాయింట్ కలెక్టర్, కలెక్టర్, ఆర్డీవో, తక్షణమే స్పందించాలని అన్యాక్రాంతమైపోయిన ప్రభుత్వ భూములను వెనక్కి తీసుకోవాలని స్థానికులు కలెక్టర్ కోరుతున్నారు.

# ప్రజా జీవితానికే మొదటి ప్రాధాన్యత

- దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే సీహెచ్ వంశీకృష్ణ శ్రీనివాస్
- పోటెత్తిన అభిమానులు కార్యకర్తలతో వంశీకృష్ణ జన్మదిన వేడుకలు
- నగర నలుమూలల నుంచి హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన శ్రేయోభిలాషులు, అభిమానులు, కార్యకర్తలు
- భారీ గజమాలలు, కేకులతో సందడిగా మారిన వాతావరణం



**విశాఖపట్నం, ఫిబ్రవరి 05, మేజర్‌న్యూస్:** ప్రజా జీవితానికే మొదటి ప్రాధాన్యత ఇస్తానని విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే, జనసేన పార్టీ నగర అధ్యక్షులు సిహెచ్ వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. నియోజవర్గ అభివృద్ధి పాటు ప్రజల ఉన్నతకి నిరంతరం కృషి చేస్తానని తెలియజేశారు. విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే, జనసేన పార్టీ నగర అధ్యక్షులు సిహెచ్ వంశీకృష్ణ శ్రీనివాస్ జన్మదిన వేడుకలు గురువారం అత్యంత ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే క్యాంప్ కార్యాలయం వద్ద వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. నియోజవర్గానికి చెందిన అన్ని వార్డుల కూటమి నాయకులు, నాయకులు, అధికారులు, అనధికారులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు హాజరై వంశీకృష్ణ శ్రీనివాస్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా కనకమహాలక్ష్మి దేవస్థానం వేద పండితుల చే ఆశీర్వాదం అందుకున్నారు. తదుపరి వార్డు అధ్యక్షులు హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలనుంచి భారీ సంఖ్యలో హాజరై సందడి వాతావరణాన్ని తలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన పదహారేళ్లుగా రాజకీయ రంగంలో ఉన్నానని ఎన్ని కష్ట నష్టాలు వచ్చినా ప్రజలకు సేవ చేయడంలో మాత్రం ముందుండేవాడినని తెలియజేశారు. రెండు దపాలుగా ఎమ్మెల్యేగా పోటీ చేసినప్పటికీ ఓటమి చెందానని అయితే మూడోసారి భారీ మెజారిటీతో దక్షిణ నియోజకవర్గం ప్రజలు తనను ఆశీర్వదించారు అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షులు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నేతృత్వంలో మరింత కష్టపడి పనిచేసి నియోజవర్గ అభివృద్ధికి పాటుపడతానన్నారు. తన జన్మదిన పురస్కరించుకొని ప్రత్యక్షంగా వేలాది సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, అధికారులు, శ్రేయోభిలాషులు, పెద్ద ఎత్తున అభిమానులు పాల్గొన్నారు.

# గీతం అదీనంలో ఉన్న భూములపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలి - కేకే రాజు..



**విశాఖపట్నం, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** గీతం ఆక్రమణలో ఉన్న భూములపై ప్రజలకు అనేక అనుమానాలు ఉన్నాయని భూముల వివరాలను బహిర్గతం చేయులని వైసీపీ డిమాండ్ చేసింది. ఈ రోజు విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షులు శ్రీ కె.కె రాజు ఆధ్వర్యంలో నియోజకవర్గ సమన్వయకర్తలు, శాసన మండలి సభ్యులు, మాజీ శాసన సభ్యులు , కార్పొరేటర్లు తో కలిసి జిల్లా కలెక్టర్ ను కలసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ ఎండాడ – రుషికొండ గ్రామాలకు సంబంధించిన 54 ఎకరాలు 79 సెంట్ల ప్రభుత్వ భూమిని ఒక ప్రైవేటు యూనివర్సిటీకి (గీతం యూనివర్సిటీ) బదలాయించేందుకు ప్రతిపాదన రావడం వల్ల విశాఖ ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. విశాఖపట్నం రూరల్ తహసీల్దారు ద్వారా జీవీఎంసీ కమిషనర్ భూమి బదలాయింపు ప్రతిపాదన పంపడం జరిగింది. జనవరి 30న జరిగిన జీవీఎంసీ కౌన్సిల్ సమావేశంలో ఈ ప్రతిపాదనను 15వ అంశంగా అజెండాలో చేర్చారు ఎలాంటి ప్రజాస్వామిక చర్చ లేకుండా సభ్యుల స్పష్టమైన ఆమోదం లేకుండానే ఏకపక్షంగా ఆమోదించడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ భూమి బదలాయింపును విశాఖపట్నం ప్రజలు పూర్తిగా వ్యతిరేకిస్తున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున జిల్లా కలెక్టర్ కి స్పష్టం చేశారు. మొత్తం 54 ఎకరాలు 79 సెంట్లలో ఎంత ప్రభుత్వ భూమి ఉంది. అందులో గెడ్డ పోరంబోకు భూమి ఎంత? ఎస్ఐఓడి భూమి ఎంత మేరకు ఉంది భూమి బదలాయింపు నిర్ణయానికి సంబంధించిన పూర్తి ఫైల్ వివరాలు ప్రజలకు తెలియజేయాలని ఆయన కోరారు. జిల్లా కలెక్టర్ ఉ జిల్లా మేజిస్ట్రేట్ గా ప్రజల ఆస్తిని కాపాడాల్సిన బాధ్యత మీపై ఉందని గుర్తు చేస్తూఈ బదలాయింపును వెంటనే నిలిపివేయాలని కలెక్టర్ ని కోరారు. గీతం యూనివర్సిటీకి భూమి బదలాయింపు అంశంపై ప్రజాభిప్రాయాన్ని గౌరవించి న్యాయమైన నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాలో సమన్వయకర్తలు మొల్లి అప్పారావు, తిప్పల శ్రీనివాస్ దేవన్ రెడ్డి , శాసన మండలి సభ్యులు కుంభ రవి బాబు, డిప్యూటీ మేయర్ కట్టమురి సతీష్ , ఎస్.సి సి సభ్యులు బాణాల శ్రీనివాస్ , సంయుక్త కార్యదర్శి పి.వి.నారాయణ, కోరుకొండ వెంకట రత్న స్వాతి దాస్, పళ్ళ దుర్గ, జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాంజలి - జిల్లా స్థాయి అవగాహన సదస్సు



**విశాఖపట్నం, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** దాతలు, పూర్వ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే విద్యాంజలి 2.0 లక్ష్యమని డీఈవో శ్రీ ఎన్ ప్రేమ కుమార్ మరియు సమగ్ర శిక్ష ఏపీసీ డా జె చంద్రశేఖర్ రావు పేర్కొన్నారు. జిల్లా విద్యా శాఖ కార్యాలయం లో గురువారం పాఠశాల విద్యాశాఖ మరియు సమగ్రశిక్షా ఆధ్వర్యంలో విద్యాంజలిపై ఒకరోజు అవగాహనా కార్యక్రమాన్ని రిసోర్సుపర్సన్లు గా అసిస్టెంట్ ఏఎంఓ జి లక్ష్మి, సీఎంఓ జి శ్రీనివాస రావు, ఎమ్ఈఓ 2 జయప్రద మరియు సన్యాసినాయుడు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఈవో మాట్లాడుతూ విద్యాంజలిపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకుని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. పాఠశాల పోర్టల్ లో నమోదు చేసుకుని ఆయా పాఠశాలల అవసరాలను పొందుపరచాలని కోరారు. తదుపరి ఏపీసీ చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ విద్యాంజలి కార్యక్రమం మీద ప్రతీ పాఠశాలకు, దాతలకు, ఎన్ జి ఓ లకు, సీస్సార్ లకు అవగాహన కల్పించాలని, ప్రతీ ఒక్కరు ఈ పోర్టల్ లో రిజిస్టర్ చేసుకోవాలని, ఈ పోర్టల్ ద్వారా రిజిస్టర్ అయిన దాతలు నుండి పాఠశాలలు వారికి అవసరమైన వాటిని సేవలు, వస్తు రూపంలో సహాయం పొందాలని సూచించారు. ఈ అవగాహన కార్యక్రమం ను మండలం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయు లకు శనివారం నాడు అవగాహన కల్పించాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డీవైఈవో శ్రీ సోమేశ్వర రావు, సెక్టోరియల్ అధికారులు తో పాటుగా జిల్లాలోని ఎంఈవోలు, క్లస్టర్ ఉపాధ్యాయులు, సమగ్ర శిక్ష క్షేత్ర స్థాయి సిబ్బంది, ఎన్జీవోలు హాజరయ్యారు.

## వెర్ని దుర్గానగర్ రామాలయంలో నారాయణ సేవ

### – ఏడువాక సన్యాసిరావు దంపతుల ను సత్కరించిన సభ్యులు



**ఆరిలోవ, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13వ వార్డు, సెక్టార్–4,వెర్నిదుర్గానగర్ లో గల శ్రీ వరసిద్ధి వినాయక,సీతారామ లక్ష్మణ ఆంజనేయ సహిత శిరిడీసాయి దేవాలయంలో ప్రతి గురువారం జరిగే నారాయణ సేవలో భాగంగా జనవరి నెల మొత్తం 5 గురువారాలకు 13 వ వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు,శ్రీమహాలక్ష్మి దంపతులు ఆర్థిక సహాయం చేయగా అందులో భాగంగా నారాయణ సేవలో వార్డు అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు దంపతులు వెర్నిదుర్గానగర్ సేవా సంఘం సభ్యులతో కలిసి భక్తులకు అన్న ప్రసాదాన్ని వడ్డించి అనంతరం స్వామివారి ప్రసాదాన్ని భక్తులతో కలిసి స్వీకరించారు . వెర్నిదుర్గానగర్ సేవా సంఘం సభ్యులు ఏడువాక సన్యాసిరావు దంపతులను శాలువాతో సత్కరించి ఆలయ పురోహితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్యదర్శి తురకపూడి బాలస్వామి,ఉపాధ్యక్షులు కిల్లంశెట్టి, శ్రీనివాసరావు, వెర్నిదుర్గా నగర్ సేవా సంఘం అధ్యక్షులు పి ఐ బాలరాజు, ఉపాధ్యక్షులు ఓశెట్టి గురుమూర్తి,సెక్రటరీ చిమ్మిటి కిరణ్, గుర్తుర్తి శివప్రసాద్,ఓశెట్టి అప్పలరాజు, చింతలపూడి నాగేశ్వరరావు, నెల్లి అప్పారావు,కల్లూరి వెంకటేష్, గుబ్బల శివరాం, వెలగ వెంకట నరసింహారావు, జంధ్యం రాము, సాయి సేవకులు మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## వీ. బీ. జీ రామ్ జీ పేరుతో తెచ్చిన

### కొత్త చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి




**శృంగవరపుకోట, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** వీ. బీ. జీ రామ్ జీ పేరుతో తెచ్చిన కొత్త చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి మద్దిల రమణ డిమాండ్ చేశారు ఈ సందర్భముగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఉపాధి కూలీలతో కలిసి గురువారం ఎంపీడీవో సతీష్, ఏపీవో రమ్యకు వినతి పత్రాన్ని అందజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ. మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అభివృద్ధికి ఏడాదికి రెండు లక్షల 50 వేల కోట్లు కేటాయించాలని, ఫీల్డ్‌అసిస్టెంట్లుపై వేధింపులు, అక్రమ తొలగింపులు ఆపాలని, మేట్లకు జీతాలు ఇవ్వాలని, విధి నిర్వహణలో చనిపోయిన కార్మికులకు 10 లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని, ఎన్.ఎం.ఎం.ఎస్. యాప్ రద్దు చేయాలని, ఉపాధి హామీ పని ఒక్క పూటే పెట్టాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రాన్ని అందజేశామని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు టి రమేష్, మేటు కోటి, యాగంటి వీరమ్మ , యాగంటి సన్యాసమ్మ, మద్దిల పూర్ణ, వై. లక్ష్మి, తెరపల్లి సుభద్ర, టీ.చిన్న, గురుంబిల్లి, సుధారాణి, వైసత్యవతి,జి లక్ష్మి, నరవ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## కొన సాగుతున్న ఎ యూ సెంటనరీ క్రికెట్ పోటీలు



**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** ఆంధ్రాయూనివర్శిటి సెంటనరీ క్రికెటట్ పోటీలు ఏయూ వ్యాయామ విద్యా విభాగం క్రీడా మైదానంలో జరిగాయి. ఈపోటీలు గురువారం సిమ్స్ ఇనిస్టిట్యూట్ కి ఏయూ సైన్స్ కాలేజీ కి జరిగిన క్రికెట్ మ్యాచ్లో సిమ్స్ విజేతగా నిల్చింది. ఏయూ సెన్స్ కళాశాల జట్టు 10 ఓవర్లు ఆడి 31 పరుగులు చేయగా సిమ్స్ 10 ఓవర్లు ల్లో 36 పరుగులు చేసింది. ఈ మ్యాచ్ లో మ్యాచ్ విన్నర్ సిమ్స్ ను ఏయూ వ్యాయామ విద్యావిభాగం హెడ్ ఆచార్య ఎ. పల్లవి విజేతలను అభినందించారు. సైన్స్ కళాశాల రన్నర్ జట్టు కు సర్టిఫికేట్స్ ప్రధానం చేసి అభినందించారు.

# శివారు ప్రాంతాల్లో కిక్కెక్కిస్తున్న బెల్ట్ షాపులు

- ఏరులై పారుతున్న మద్యం
- వీధి వీధి కి పెరిగిన బెల్ట్ షాపులు
- రాత్రి పగలు విచ్చలవిడిగా అమ్మకాలు జోరు
- కనీసం చర్యలకు తొంగి చూడని స్థానిక పోలీసులు
- బెల్ట్ షాపులను మూయించాలని మహిళా సంఘాల డిమాండ్
- కఠినమైన చర్యలు తీసుకోవాలని మహిళలు సీపీ కి విజ్ఞప్తి




(క్రైం బ్యూరో :మేజర్ న్యూస్)

నగర శివారు ప్రాంతాల్లో బెల్ట్ షాపులు ఇబ్బడిముబ్బడిగా పెరుగుతున్నాయి. రాత్రి,పగలు తేడా లేకుండా విచ్చల విడిగా ఇక్కడ మద్యం ఏరులై పారుతుంది. బెల్ట్ షాపులను మూయించాలిసిన అధికారులే కాసులకు కక్కుర్తి పడి చూసి చూడనట్లు వదిలేస్తున్నారు. దీంతో బెల్ట్ షాపులు నిర్వాహకులు అసలు బదులు నకిలీ మద్యాన్ని ఒరిజినల్ సీసాలో నింపి ఇష్టమొచ్చిన రేట్లకు అమ్మేస్తూ మందుబాబులు జేబులు జేబులు చిల్లు చేస్తున్నారు!! ఇది వరకటి కంటే ఈ షాపుల సంఖ్య మరింతగా పెరిగింది.శివారు ప్రాంతాల్లో బెల్ట్ షాపులు అక్రమ దందా కోన సాగుతున్నాయి. ఇటీవలే శివారు ప్రాంతాల్లో ఓ మద్యం దుకాణం సమీపం లో పూటుగా మద్యం సేవించి ఇద్దరి వ్యక్తుల మధ్య జరిగిన ఘర్షణలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది.దీనికి తోడు రౌడీ గ్యాంగ్లు అర్ధరాత్రుళ్ళు మద్యం దొరకడంతో వీరి ఆగడాలకు పోలీసులు కంట్రోల్ చేయాలని పరిస్థితి ఏర్పడిన ఘటనలు అనేకం. మద్యం మత్తులో ఇలాగే ఒకరి పై ఒకరు దాడులు చేసుకున్న సందర్భంలో పలువు తీవ్రంగా గాయపడటమో,లేదా మృత్యువాత పడటమో జరుగుతుంది. గత 6 నెలలుగా ఇప్పటి వరకు విశాఖ నగరం లో అనేక కొట్లాట,హత్యయత్నం సంఘటలు చోటు చేసుకున్నాయి.విచ్చల విడిగా దొరుకుతున్న మద్యం వల్ల పలువురు మందుబాబులు రోడ్డు ప్రమాదాలకు కూడా కారణమవుతున్నారు. రాత్రి,పగలు అదే పనిగా మద్యాన్ని సేవిస్తూ ఆమత్తులో ఇష్టానుసారంగా ప్రవర్తిస్తూ హత్యలు చేస్తున్నాడు,వాహనాలను వేగంగా నడుపుతూ రోడ్డు ప్రమాదాలు చేస్తూ పలువురి ప్రాణాలు బలిగొంటున్నాడు.తను కూడా ఈ ప్రమాదాల్లో మరణిస్తున్నాడు. ఇప్పుడు నిబంధనలకు వ్యతిరేకంగా జాతీయ రహదారులకు ఆనుకుని ఏర్పాటు చేసిన మద్యం దుకాణాల వల్ల వస్తున్న సమస్యలు నేడు ఎక్కడికక్కడ నిర్వహిస్తున్న బెల్ట్ షాపుల తో కూడా మరిన్ని సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. ఈ బెల్ట్ షాపుల్లో కల్తీ మద్యం జోరందుకుంది. ఈ దాపుల కోసం పోలీసులకు, ఎక్సైజ్ శాఖ కు తెలిసిన తమకు వారి నుంచి రావాలిసిన మామూళ్లు వచ్చేస్తుండటం తో ఇక వారు కూడా గుట్టు చప్పుడు కాకుండా వున్నారు.బెల్ట్ షాపుల చుట్టుపక్కల కు వెళ్లడం మానుకున్నారు. దీంతో తమ పై అధికారుల కన్ను లేకపోవడం తో ఇక వీరు నచ్చినట్లు చేస్తున్నారు. ఇష్టమొచ్చినట్లు ప్రవర్తిస్తున్నారు. మద్యం దుకాణాలు ఇప్పుడు అర్ధరాత్రి అయిన కొనసాగుతున్నాయి. బెల్ట్ షాపులు అయితే ఇరవై నాలుగు గంటలు పని చేస్తున్నాయి.ఏ సమయానికి వెళ్లిన బెల్ట్ షాపు వద్ద తమకు ఇష్టమైన మద్యం రెడీగా ఉంటుంది. దీంతో చాలామంది మందుబాబులు బెల్ట్ షాపుల బాట పడుతున్నారు. వీరి పై పోలీసులు దాడులు చేయరు,ఎక్సైజ్ శాఖ వాళ్ళు అసలు పట్టించుకోరు. బెల్ట్ షాపుల నిర్వహణ మూడు పువ్వులు,ఆరు కాయలు అన్న చందంగా నడవడానికి అధికారులే కారణం అనడం లో ఎలాంటి సందేహం అక్కరలేదని మహిళా సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈ బెల్ట్ షాపుల నిర్వహణ పై కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ప్రభుత్వం బెల్ట్ షాపులను నియంత్రించకపోతే త్వరలో తాము పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరిస్తున్నాయి.

# పారదర్శకంగా 27 మద్యం బార్లకు లైసెన్సుల మంజూరు



**విశాఖపట్నం, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం డివిజన్ పరిధిలోని నోటిఫైడ్ బార్ అండ్ రెస్టారెంట్లకు సంబంధించిన లైసెన్సుల ఎంపిక ప్రక్రియను సోమవారం పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించారు. లాటరీ ప్రక్రియను జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి స్వయంగా పర్యవేక్షించారు. డివిజన్ పరిధిలో మొత్తం 52 నోటిఫైడ్ బార్లకు గాను 27 బార్లకు దరఖాస్తులు అందాయని వాటిలో మూడు బార్లకు ఒకటి కంటే ఎక్కువ దరఖాస్తులు రాగా, మిగిలిన బార్లకు సింగిల్ అప్లికెంట్లు మాత్రమే ఉన్నట్లు జాయింట్ కలెక్టర్ వెల్లడించారు. బహుల దరఖాస్తులు వచ్చిన బార్లకు లాటరీ పద్ధతిలో ఎంపిక చేయడంతో పాటు, ప్రతి బార్‌కు ఆర్1, ఆర్2 రిజర్వ్ అభ్యర్థులను కూడా ఖరారు చేశామన్నారు. డ్రాలో ఎంపికైన అభ్యర్థులు రూ.18.5 లక్షల సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందన్నారు. డిపాజిట్ చెల్లించిన వెంటనే ప్రొవిజనల్ లైసెన్స్ జారీ చేసి, తక్షణమే వ్యాపార కార్యకలాపాలకు అనుమతి ఇస్తామని స్పష్టం చేశారు. పూర్తి లైసెన్స్ ఫీజును ఆరు వాయిదాలలో చెల్లించే వెసులుబాటు కల్పించగా, రెండు, మూడో సంవత్సరాల్లో లైసెన్స్ ఫీజుపై ఏటా 10 శాతం పెంపు ఉంటుందని పేర్కొన్నారు. లైసెన్స్ పొందిన వారు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు, చట్టాలకు కట్టుబడి, నిర్ణీత ప్రాంగణాల్లోనే వ్యాపారం నిర్వహించాల్సి ఉంటుందన్నారు. విక్రయాలు, నిబంధనల అమలుపై నిశిత పర్యవేక్షణ చేపడతామని, ఉల్లం ఘనలు జరిగితే కఠినమైన శాఖాపరమైన చర్యలు తప్పవని జేసీ ఈ సందర్భ ంగా హెచ్చరించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ డీసీ రామచంద్రమూర్తి, సూపరింటెండెంట్ ఆర్. ప్రసాద్, ఇతర అధికారులు, ఆశావహులు పాల్గొన్నారు.

# విశాఖ అభివృద్ధికి రూ.4,180 కోట్ల భారీ కేటాయింపు

### మౌలిక వసతుల బలోపేతంతో నగరానికి దీర్ఘకాల వృద్ధి దిశగా స్పష్టమైన అడుగులు



**విశాఖపట్నం, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** 2026--27 ఆర్థిక సంవత్సరానికి గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ ఆమోదించిన రూ.4,180 కోట్ల బడ్జెట్ విశాఖ నగర అభివృద్ధికి బలమైన ఆధారం అని క్రెడాయి విశాఖపట్నం అధ్యక్షుడు ఈ అశోక్ కుమార్ అన్నారు. మౌలిక వసతులపై పెరిగిన కేటాయింపులు నగర భవిష్యత్తుపై ఉన్న విశ్వాసాన్ని ప్రతిబింబిస్తున్నాయని పేర్కొన్నారు. నగర అవసరాలను దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ నిర్ణయం ముందుచూపుతో కూడుకున్నదని ఆయన తెలిపారు. మౌలిక వసతుల అభివృద్ధి నగరానికి స్థిరత్వం, స్పష్టమైన దిశను అందిస్తుందని, ఇది నివాసితులు, పెట్టుబడిదారులు, ఆర్థిక సంస్థల్లో విశ్వాసాన్ని పెంచుతుందని చెప్పారు. రోడ్లు, డ్రైనేజ్, తాగునీటి సరఫరా, ప్రజా ఆరోగ్య రంగాలపై నిరంతర కేటాయింపులు సుస్థిర అభివృద్ధికి దోహదం చేస్తాయని అశోక్ కుమార్ అభిప్రాయపడ్డారు. పౌర సదుపాయాలు మెరుగుపడితే జీవన ప్రమాణాలు పెరుగుతాయని, దాని ప్రభావం గృహ కొనుగోలుదారులు, వ్యాపారాలు, దీర్ఘకాల పెట్టుబడిదారులపై ఉంటుందని వివరించారు. బడ్జెట్ ప్రకారం ఇంజినీరింగ్ పనులకు రూ.1,028 కోట్లు, ప్రజా ఆరోగ్యానికి రూ.455 కోట్లు, అమృత్ పథకాల కోసం రూ.363 కోట్లు, నీటి సరఫరాకు రూ.260 కోట్లు, ఫైనాన్స్ కమిషన్ నిధుల ద్వారా రూ.200 కోట్లు, వీధి లైటింగ్‌కు రూ.129 కోట్లు, పార్కులు తదితర సదుపాయాలకు రూ.36 కోట్లు కేటాయించారు. ఇవి సాధారణ వ్యయాలు కాదని ఆయన స్పష్టం చేశారు. రహదారులు, వర్షపు నీటి కాలువలు, నీటి సరఫరా వ్యవస్థలు ప్రజల దైనందిన జీవనాన్ని ప్రభావితం చేస్తాయని, విశ్వసనీయ సేవలు నివాస ప్రాంతాల విలువను పెంచుతాయని చెప్పారు. మౌలిక వసతుల ఆధారిత అభివృద్ధి రియల్ ఎస్టేట్ రంగానికి ఊతమిస్తుందని ఆయన పేర్కొన్నారు. మెరుగైన కనెక్టివిటీ, పౌర సదుపాయాలు గృహ, వాణిజ్య స్థలాలపై డిమాండ్ పెంచుతాయని, డెవలపర్లు, కొనుగోలుదారులు, రుణదాతలకు ఇది అనుకూల వాతావరణాన్ని సృష్టిస్తుందని తెలిపారు. సమతుల్య కేటాయింపులు నగర పోటీ సామర్థ్యాన్ని పెంచుతాయని, ఈ బడ్జెట్ విశాఖపట్నాన్ని పెట్టుబడులకు మరింత ఆకర్షణీయంగా మారుస్తుందని అశోక్ కుమార్ తెలిపారు. ప్రణాళిక ప్రకారం అమలు జరిగితే నగరం సుస్థిరంగా, ప్రణాళికాబద్ధంగా విస్తరిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం




## త్వరలో నర్సీపట్నం ఆయుష్ ఆసుపత్రిలో పంచకర్మ సేవలు

**- స్పీకర్ అయ్యన్న సహకారంతో మరింత అభివృద్ధి**

**: కమిటీ ఛైర్‌పర్సన్ చింతకాయల పద్మావతి**



**నర్సీపట్నం, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం ప్రభుత్వ ఆయుష్ ఆసుపత్రిలో గురువారం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆసుపత్రి అభివృద్ధి, ఆయుర్వేద వైద్యంపై ప్రజలకు అవగాహన కల్పించడం మరియు రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించడం వంటి అంశాలపై కమిటీ సభ్యులు ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా కమిటీ చైర్‌పర్సన్ శ్రీమతి సిహెచ్. పద్మావతి మాట్లాడుతూ.ఆసుపత్రి అభివృద్ధికి ప్రభుత్వం కేటాయించిన నిధులతో పాటు, గౌరవనీయులైన స్పీకర్ గారి సహకారంతో మరిన్ని నిధులు సమకూర్చి, ఆసుపత్రిని మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రస్తుతం ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోందని, రోగుల వ్యాధులను అనుసరించి వారికి ప్రత్యేకంగా యోగా శిక్షణ ఇస్తున్నట్లు వెల్లడించారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కూడా యోగాలో శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారికి తక్కువ సమయంలో ఉపశమనం కలిగించే 'పంచకర్మ' సేవలను త్వరలోనే ఆసుపత్రిలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఆసుపత్రిలో పంచకర్మ థియేటర్ ఏర్పాటు ఆవశ్యకతను స్థానిక ఎమ్మెల్యే, స్పీకర్ శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారి దృష్టికి తీసుకువెళ్తామని వారు పేర్కొన్నారు. మహాశివరాత్రికి ఉచిత వైద్య శిబిరం: నెల 16వ తేదీన మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని, బలిఘట్టం శివాలయం ఆవరణలో ప్రజల సౌకర్యార్థం ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు కమిటీ సభ్యులు ప్రకటించారు. ఈ సమావేశంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి.ఎస్. యశోదా దేవి, కమిటీ సభ్యులు మున్సిపల్ కౌన్సిలర్ ఎన్. సీతా చంద్రిక, పి. దేవానంద్, కె. మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలు

**- ఘనంగా నిర్వహించిన హోం మంత్రి వంగలపూడి అనిత**





**నక్కపల్లి/యస్.రాయవరం, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట నియోజకవర్గంలో ఆధ్యాత్మిక ప్రవచన చక్రవర్తి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (నైతిక విలువలు) బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఇటీవల విశాఖపట్నంలో చాగంటి కోటేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసిన హోం మంత్రి అనిత, పాయకరావుపేట నియోజకవర్గంలో ప్రవచనాలు నిర్వహించాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ క్రమంలోనే తొలిసారిగా పాయకరావుపేట నియోజకవర్గంలో చాగంటి వారి ప్రవచనాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఎస్. రాయవరం మండలం అడ్డరోడ్డు తిమ్మాపురం శ్రీ ఆదర్శ పాఠశాల వద్ద చాగంటి కోటేశ్వరరావు గారికి హోం మంత్రి అనిత ఘన స్వాగతం పలికారు. ఆదర్శ పాఠశాలలో నిర్వహించిన విద్యాదీప్తి - సంస్కార స్ఫూర్తి కార్యక్రమంలో చాగంటి కోటేశ్వరరావు విద్యార్థులకు నైతిక విలువలు, వ్యక్తిత్వ వికాసంపై మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో హోం మంత్రి అనితతో పాటు సుమారు రెండు వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు. చాగంటి కోటేశ్వరరావు , హోం మంత్రి అనిత కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాయకరావుపేట నియోజకవర్గంలో తొలిసారిగా చాగంటి వారి ప్రవచనాలు ఏర్పాటు చేసిన సందర్భంగా నియోజకవర్గ ప్రజలు హోం మంత్రి వంగలపూడి అనితకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ పాయకరావుపేట నియోజకవర్గ ప్రజల తరపున చాగంటి కోటేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు. ఈ రోజు నేను ఎంతో అదృష్టవంతురాలినని భావిస్తున్నాను అన్నారు. విద్యార్థి లోకానికి నైతిక విలువలు అందించాలనే లక్ష్యంతో మంత్రి నారా లోకేష్ గారు నిరంతరం కృషి చేస్తున్నారని, రాబోయే తరానికి బంగారు భవిష్యత్ అందించేందుకు పలు ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నారని చెప్పారు. గురువుగారి నోటి నుంచి వచ్చే ప్రతి మాట భవిష్యత్తుకు నాంది అని చెప్పారు. మంచి మనిషిగా సమాజంలో నిలబడేందుకు ఇలాంటి ప్రవచనాలు ఎంతో అవసరమని తెలిపారు. తెలుగు ప్రజలు ఉన్నంతవరకు చాగంటి కోటేశ్వరరావు గారి ప్రవచనాలు సువర్ణ అక్షరాలతో ఖించబడతాయి" అని తెలిపారు.

### - చాగంటి కోటేశ్వరరావు ప్రవచనశీ



"అమ్మ కంటే గొప్పవారు ఈ లోకంలో లేరు. అమ్మలా త్యాగం చేసేవారు ఎవరూ ఉండరు. పిల్లల కోసం తల్లి అవసరమైతే ప్రాణం కూడా త్యాగం చేస్తుంది. తల్లి రుణం తీర్చుకోవడం పిల్లలకు సాధ్యం కాదు. అమ్మను మోసం చేయడం మానవత్వానికి కలంకం. మనిషి ఎదగాలంటే కష్టపడాలి. రాయి ఎన్నో ఉలి దెబ్బలు తింటేనే దేవాలయంలో విగ్రహం అవుతుంది. విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు మహాత్ముల జీవిత చరిత్రలను చదవాలి. ప్రతి విద్యార్థికి ఒక లక్ష్యం ఉండాలి. గురువును, తండ్రిని గౌరవించడం నేర్చుకోవాలి. సమయం చాలా విలువైంది, దానిని సద్వినియోగం చేసుకోవాలి. చదవడాన్ని బరువుగా కాకుండా అదృష్టంగా భావించాలి. సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలి" అని హితవు పలికారు. చాగంటి కోటేశ్వరరావు గారి ప్రవచనం అనంతరం విద్యార్థులు చాగంటి గారిని పలు ప్రశ్నలు అడగగా, చాగంటి కోటేశ్వరరావు గారు విద్యార్థుల ప్రశ్నలకు సమాధానం చెప్పారు. చిన్నతనం నుండి పిల్లలకు ఆధ్యాత్మిక విలువలు ఉండాలని అన్నారు. విద్యార్థులకు విద్యా సమపార్జుని ముఖ్యం అని,విద్యార్థులు బాగా చదువుకోవాలి అన్నారు. మీ కుటుంబంలో కూడా గురువుగారు సమానమే అన్నారు. జీవితాంతం మీ గురువుగారు కూడా మీ కుటుంబంలో ఒక సభ్యులే అన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## 14 కేసుల్లో ముద్దాయితో సహా ఏడుగురు అరెస్ట్

**- 50 కేజీల గంజాయి, కారు, మూడు స్కూటీలు ఏడు సెల్ ఫోన్లు స్వాధీనం**

**- కృష్ణ దేవి పేట పోలీసులను అభినందించిన ఎస్పీ : నర్సీపట్నం డి.ఎస్.పి శ్రీనివాసరావు**





**నర్సీపట్నం, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఉత్తర్వులు మేరకు నర్సీపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్ రేవతమ్మ కేడీపేట ఎస్సై వి రుషికేశ్వరరావు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి 14 కేసుల్లో ముద్దాయిలుగా ఉన్న వ్యక్తులను అరెస్టు చేశామని డిఎస్పి శ్రీనివాసరావు తెలిపారు. వివరాల ప్రకారం గొలుగొండ మండలం కృష్ణదేవిపేట సమీపంలో గురువారం 50 కేజీల గంజాయిని పట్టుకొని ఏడుగురిని అరెస్టు చేసినట్లు నర్సీపట్నం డీఎస్పీ పీ. శ్రీనివాసరావు తెలిపారు. ఈ కేసుకు సంబంధించి వివరాలను గురువారం నర్సీపట్నంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీఎస్పీ వెల్లడించారు. కృష్ణదేవిపేట ఎస్సై రుషికేశ్వరరావు కు ముందుగా అందిన సమాచారం మేరకు గురువారం ఉదయం పల్లావూరు నేషనల్ హైవే చెక్ పోస్టు వద్ద వాహనాలు తనిఖీలు చేపట్టారన్నారు. ఈ నేపథ్యంలో ఒక కారులో 50 కేజీల గంజాయిని పట్టుకున్నారన్నారు. రాజఒమ్మంగికి చెందిన గంటిమల్ల రాజుకుమార్ ప్రధాన నిందితుడు అన్నారు. ఆయనపై 14 కేసులు నమోదయ్యాయన్నారు. రాజ్ కుమార్ చింతపల్లి ప్రాంతానికి చెందిన వాడు అయినప్పటికీ తుని మండలం ఎస్ సూరవరం ప్రాంతంలో నివాసం ఉంటూ గంజాయి స్మగ్లింగ్ చేస్తున్నాడని తెలిపారు. చిత్రకొండ వద్ద ఈ గంజాయిని కొనుగోలు చేసి రాజమండ్రి వెళుతుండగా పల్లావూరు వద్ద పట్టుకోవడం జరిగిందన్నారు. గంటిమల్ల రాజుకుమార్ తో పాటు అభినేష్ మునియప్పన్, మెరిపో కిశోర్, గంటిమల్ల లోవరాజు, చెన్నాడ ప్రవీణ్ కుమార్, మెరిపో లావణ్య, మెరిపో విజయ్ కుమార్ లను అరెస్టు చేశామన్నారు. వీరి వద్ద నుంచి ఒక కారు, 3 స్కూటీలు, ఏడు సెల్ ఫోన్లు స్వాదీనం చేసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం రూరల్ సీఐ ఎల్.రేవతమ్మ, కృష్ణదేవిపేట ఎస్సై రుషికేశ్వరరావు, గోల్కొండ ఎస్సై. సిబ్బంది కె చిరంజీవి కె వరహాలు ఎం రామారావు గణపతిరావు రవికుమార్ చిన్ని గణేష్ చంద్రరావు. తదితర సిబ్బంది పాల్గొన్నారు. పోలీస్ సిబ్బందిని ఎస్పీతుహిన్ సిన్హా . నర్సీపట్నం డిఎస్పి శ్రీనివాసరావు అభినందించారు. వీరికి జిల్లా రివ్యూ మీటింగ్ లో ఎస్పీ ప్రత్యేకంగా అభినందిస్తారని డిఎస్పీ తెలిపారు.




# కనకమహాలక్ష్మి అమ్మవారి జాతరకు ఘనంగా ఏర్పాట్లు



**చీపురుపల్లి ఫిబ్రవరి 5 (మేజర్ న్యూస్) :** చీపురుపల్లి గ్రామ దేవత శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి వార్షిక జాతర మహోత్సవాలను ఈ నెల 22, 23, 24 తేదీల్లో అత్యంత వైభవంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు శాసనసభ్యులు కిమిడి కళా వెంకటరావు తెలిపారు. జాతర ఏర్పాట్లపై ఆలయ ప్రాంగణంలో సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. పోలీస్, దేవాదాయ, పంచాయతీ, రెవెన్యూ, పంచాయతీరాజ్, విద్యుత్, అగ్నిమాపక, ఆర్ అండ్ బి, ఎక్సైజ్, వైద్య, నీటిసరఫరా విభాగాల అధికారులతో ఏర్పాట్లపై చర్చించారు. ట్రాఫిక్ నియంత్రణ, విద్యుత్ అంతరాయం లేకుండా చూడటం, తాగునీటి సరఫరా, పారిశుధ్యం, భద్రతా ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గద్దె బాబురావు, కూటమి నాయకులు కె త్రిమూర్తులరాజు, రౌతు కామునాయుడు, ఆలయ కమిటీ చైర్మన్ గవిడి నాగరాజు, సభ్యులు, వి శ్రీనివాసరావు, డీఎస్పీ ఎస్ రాఘవులు, సిఐ జి.శంకరరావు, ఎంపిడిఓ సురేష్, తహసీల్దార్ డి.ధర్మరాజు, ఎస్ఐ ఎల్.దామోదరరావు, పలు ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఎల్.కోట తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన జాయింట్ కలెక్టర్



**లక్కవరపుకోట ఫిబ్రవరి 5 (మేజర్ న్యూస్)** : లక్క వరపు కోట తహసీల్దార్ కార్యాలయంను విజయనగరం జిల్లా జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్ గురువారం సందర్శించారు ఈ సందర్భంగా కార్యాలయంలో పెండింగ్ ఉన్న రెవెన్యూ క్లినిక్ పిటిషన్ వివరాలు, మ్యుటేషన్ పెండింగ్, మ్యుటేషన్ ఫైల్స్ రిజక్ట్ కేసుల్లో ఏ కారణం చేత రిజక్ట్ చేశారని,అడిగి తెలుసు కున్నారు. అలాగే రెవెన్యూ సర్వీసులుకి సంబంధించి ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా వచ్చిన ప్రజల స్పందన గూర్చి వివరించి అందరూ ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని తగిన సూచనలు జారీ చేసి సర్వీసులు అన్ని క్లియర్ చేయాలని ఆదేశించారు తదుపరి రిసర్వే పూర్తి అయిపోయి మార్చి నెలలో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కొరకు ముందుగా ఆ గ్రామానికి చెందిన ఖాతాలు 851 డ్రాఫ్ట్ పట్టాదారు పాసుపుస్తకాలు ప్రింట్ తీసి వాటి ఆధారంగా గ్రామంలో రైతుల వద్ద సదరు డేటా సరిపోయింది లేనిదీ ఎలా వివరాలు సేకరిస్తున్నారో అనే విషయం ను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ టి.రమేష్, ఉప తహశీల్దార్ (రీ సర్వే) జె.కోట అప్పారావు, మండల సర్వేయర్ సుజనకుమార్,ఆర్ఐ సన్యాసి రావు విఆర్వోలు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని పెంపొందించడానికే క్రికెట్ పోటీలు

## – ఎస్పీ ఎ.ఆర్.దామోదర్



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్ :** విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడానికే క్రికెట్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ వెల్లడించారు. మండలంలో సతివాడలో నెల్లిమర్ల పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నెల్లిమర్ల ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను ఆయన గురువారం ప్రారంభించారు. ఎస్పీ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలోని విద్యార్థుల్లోగల క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు, విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు నెల్లిమర్ల పోలీసుల ఆధ్వర్యంలో ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నా మన్నారు. క్రీడలు విద్యార్థుల ఎదుగుదలకు సహాయపడతాయ న్నారు. క్రీడల్లో రూల్స్ అండ్ రెగ్యులేషనులు ఉన్నట్లే సమాజంలో ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా జీవించడానికి నిర్వహించాల్సిన బాధ్యతలు కొన్ని ఉంటాయన్నారు. నిబంధనలకు విరుద్ధంగా క్రీడలు ఆడితే ఏవిధంగా తప్పు చేసిన వారమవుతామో, చట్టాన్ని గౌరవించని వారు, ఉల్లంఘించిన వారు జైలుకు వెళ్ళక తప్పదన్నారు. కావున, విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో వ్యవహ రించి ప్రతికూల పరిస్థితులను అనుకూలంగా మార్చుకుంటూ, విజయాలను సొంతం చేసుకోవాలన్నారు.

గేమ్స్‌లో ఒకసారి అపజయం ఎదురైనా వాటి నుండి గుణపాఠాలను నేర్చుకొంటూ విజయం కోసం ఏవిధంగా కలిసికట్టుగా ప్రయత్నిస్తామో, అదే క్రీడా స్ఫూర్తితో వ్యవహరిస్తూ జీవితంలో ఎదురైన ఒడిదుడుకులను ఎదు ర్కొంటూ, విజయం సాధించాలన్నారు. దేశ భవిష్యత్తు అంతా యువతపైనే ఉందన్నారు. మన మంచి కోసం తల్లిదండ్రులు చెప్పిన మాటలను వినాలని, చెడు స్నేహాలకు స్వస్తి పలికాలన్నారు. మంచి భవిష్యత్తును నిర్ణయించేది చదువేనన్న విషయాన్ని విద్యార్థులు ముందుగా గుర్తించాలన్నారు. ఆత్మ విశ్వాసంతో, క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. తెలిసీ తెలియని వయస్సులో ప్రలోభాలకు, సోషల్ మీడియాకు అలవాటు పడడం వలన భవిష్యత్తు నాశనం అవుతుందన్నారు. సాంకేతికత అన్న నేడు ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉందని, దీనిని సక్రమంగా వినియోగించుకొంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. అలా కాకుండా, ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్ రీల్స్, ట్విట్టరు వంటి సోషల్ మీడియా మాధ్యమాలకు అలవాటు పడితే లక్ష్యం దెబ్బతింటుందన్నారు. పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు తల్లిదండ్రులు ఎంతో శ్రమపడి, కూలి పనులు చేసుకొని, వారి అవసరాలను తగ్గించుకొని, చదివిస్తుంటే, మీరు ప్రక్కదారి పట్టడం సరికాదన్నారు. కావున, ప్రతీ విద్యార్థి వారి తల్లిదండ్రుల శ్రమను గుర్తించి, ఉన్నతంగా, క్రమశిక్షణతో విద్యను అభ్యసించి, ఉన్నత స్థానానికి చేరుకోవాలన్నారు. చదువుకొనే వయస్సులో ఆకతాయిల మాటలను నమ్మవద్దని, వారు చెప్పే మాయ మాటలను నమ్మి మోసపోవద్దన్నారు. ఈ పోటీలలో మండలంలో నలుమూలలు నుంచి 30 టీంలు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో భోగాపురం రూరల్ సిఐ జి.రామకృష్ణ, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, నెల్లిమర్ల ఎస్ఐ గణేష్, డెంకాడ ఎస్ఐ ఎ.సన్యాసి నాయుడు, ఇతర పోలీసు అధికారులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ



**రామభద్రపురం, మేజర్.న్యూస్, ఫిబ్రవరి 5 :** మండలం సోంపురంలో బొంకురు శ్రీదేవి లక్ష రూపాయలు రామభద్రపురంలో పూడి వినోద్ కు లక్ష ఇరవై మూడు వేలు చెక్కులను గురువారం ఎమ్మెల్యే బేబీ నాయన చేతుల మీదుగా పంపిణీ చేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు బొబ్బిలి నియోజకవర్గంలో ఎంతవరకు మూడు కోట్ల రూపాయలు సీఎం సహాయ నిధి కింద చెక్కులు పంపిణీ చేయడం జరిగిందన్నారు నిరుపేదలకు ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అండగా ఉంటారని ఆయన అన్నారు గ్రామాల్లో తారు రోడ్ల నిర్మాణం చేయడానికి ప్రభుత్వం పెద్ద పేట వేస్తుందన్నారు రామభద్రపురం మేజర్ పంచాయతీలో రోడ్లు కాలువలు రక్త మంచినీటి ట్యాంకులు పైప్ లైన్లు ఏర్పాటు చేయడానికి తన వంతు కృషి చేస్తున్నట్లు బేబీ అని అన్నారు ఈ సమావేశంలో తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు మడక తిరుపతిరావు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కారణం భాస్కర్ రావు.టీడీపీ మండల ఉప అధ్యక్షుడు . సిరిపురం శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి చింతల చినమ్మ తల్లి గ్రామ సర్పంచ్ రవా ఈశ్వరరావు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు వసంతుల సన్యాసినాయుడు తూముల దాలయ్య తూముల గోపాలకృష్ణ మూడడ్ల కృష్ణ కనిమేరక వెంకటి నాగేశ్వరరావు బి.సీతారాం, బి.చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సచివాలయాలపై డీఎల్‌డీఓ-ఎంపీడీవో సుడిగాలి పర్యటన

**– యునైటెడ్ ఫ్యామిలీ, అక్షరాంధ్ర సర్వేలపై క్షేత్రస్థాయి సమీక్ష**

**– నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు**



**బాడంగి, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్ :** మండలంలో రెగ్యులర్‌గా జరుగుతున్న గ్రామ సచివాలయాల ఆకస్మిక తనిఖీల్లో భాగంగా గురువారం డివిజనల్ పంచాయతీ అధికారి, బాడంగి మండల ప్రత్యేక అధికారి ఎం. కిరణ్ కుమార్, బాడంగి ఎంపీడీవో ఎస్. రామకృష్ణ కలిసి సుడిగాలి పర్యటన నిర్వహించారు.ఈ సందర్భంగా రేజేరు, వాడాడ, గూడుపు వలస, కోటిపల్లి, ముగడ తదితర గ్రామ సచివాలయాలను అధికారులు సందర్శించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యునైటెడ్ ఫ్యామిలీ సర్వే, అక్షరాంధ్ర సర్వేల పురోగతిపై సచివాలయ ఉద్యోగులతో పాటు క్షేత్రస్థాయికి వెళ్లి సమీక్షించారు.అదేవిధంగా సచివాలయ సిబ్బంది హాజరు, పనితీరు, ప్రజలకు అందుతున్న సేవల నాణ్యత, హౌస్ టాక్స్ వసూళ్ల పరిస్థితిని అధికారులు పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాలను సమర్థవంతంగా అమలు చేయడంలో నిర్లక్ష్యం వహించినా, ప్రజలతో అమర్యాదగా ప్రవర్తించినా సంబంధిత ఉద్యోగులపై తీవ్రమైన క్రమశిక్షణ చర్యలు తప్పవని స్పష్టంగా హెచ్చరించారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో అందేలా అధికారులు, సిబ్బంది పూర్తి బాధ్యతతో పనిచేయాలని ఈ సందర్భంగా సూచించారు.

# అవినీతి లో కుబేరుడు..!

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

ప్రభుత్వ కార్యాలయాలకు పని మీద వెళ్లిన ప్రజలను లంచగొండులు జలగల్లా రక్తం పీల్చుతున్నారు. చాలామంది ఉద్యోగులు, అధికారులు చేతులు తడిపితేగానీ పనులు చేయడంలేదు. ముడుపులు ముట్టందే దస్త్రం కదపడం లేదు. భారీగా అక్రమాస్తులు కూడబెట్టుకుని రాజభోగాలు అనుభవిస్తున్నారు.ఇలాంటి వారిపై అవినీతి నిరోధకశాఖ (ఏసీబీ) కొరడా ఝులిపిస్తున్నది. అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) దాడుల్లో ప్రభుత్వ అధికారుల అక్రమాస్తులు భారీగా బయటపడుతున్నాయి. సబ్‌రిజిస్ట్రార్, విద్యాశాఖ ఏడీ, చివరికి హోంగార్డులు కూడా రూ. కోట్ల విలువైన ఆస్తులు (బంగారం, స్థిరాస్తులు, నగదు) కూడబెట్టినట్లు తేలింది. ఏఐ సాంకేతికత ద్వారా బినామీ ఆస్తులను గుర్తించి, 2025లో వందలాది మందిపై కేసులు నమోదు చేశారు. ఏసీబీ విభాగంలో పనిచేసిన ఒక హోంగార్డు కోట్ల రూపాయల వరకు అక్రమాస్తులు కూడబెట్టినట్లు సోదాలలో తేలింది. విశాఖలో ఒక అటెండర్, జూనియర్ అసిస్టెంట్ ఇళ్లలో కూడా ఏసీబీ తనిఖీల్లో భారీగా ఆస్తులు గుర్తించడం జరిగింది. అలాగే విశాఖలో పంచాయతీరాజ్ రిటైర్డ్ ఉద్యోగి ఇంట్లో ఏసీబీ సోదాలలో భారీ అక్రమాస్తులు బయటపడ్డాయి. చిత్తూరు జిల్లాలో విద్యాశాఖ ఏడీ రాజశేఖర్ రూ. 1.60 కోట్ల ఆస్తులు కలిగి ఉన్నట్లు వెల్లడయింది.ప్యాటన్, ఆఫీస్ తిరుపతిలో ఆఫీస్ సబార్డినేట్ తిరుమలేష్ ఇంట్లో రూ. 50 కోట్ల విలువైన ఆస్తులు, టీటీడీ చైర్మన్ మాజీ పీఏ చిన్నప్పన్న వ్యవహారాలు వెలుగులోకి వచ్చాయి.అవినీతి అధికారుల అక్రమాస్తులపై, బినామీ ఆస్తులపై ఏసీబీ దృష్టి సాధించడం జరిగింది. 2025లో 199 మంది అవినీతి అధికారుల అరెస్టు, సుమారు రూ. 100 కోట్ల ఆస్తుల అటాచ్‌మెంట్ జరిగాయి.

### అక్రమ సంపాదన కేసులో పంచాయతీ రాజ్ శాఖ రిటైర్డ్ సూపరింటెండెంటింగ్ ఇంజనీర్ అరెస్టు..

పంచాయతీ రాజ్ శాఖ లో సూపరింటెండెంటింగ్ ఇంజనీర్ గా పనిచేసి, ఇటీవలే పదవీ విరమణ చేసిన కల్లేపల్లి శ్రీనివాసరావు ఆదాయానికి మించి ఆస్తులు సంపాదించినట్లు అందిన సమాచారం ఆధారంగా విశాఖ ఎ.సి.బి. అధికారులు, అతని పై అవినీతి నిరోధక చట్టం మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా, అతనికి సంభందించిన నివాసంతో పాటు విశాఖ, సాలూరు, హైదారాబాద్ లోని మొత్తం 5 చోట్ల ఏక కాలంలో గురువారం ఎ.సి.బి. అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ సోదాలలో అతని అక్రమ ఆస్తులకు సంభందించిన వివిధ డాక్యుమెంట్స్ ను స్వాధీనం చేసుకున్నారు. ఆ ఆస్తులలో మూడు ఇళ్ల స్థలాలు, రెండు ప్లాట్ లు, ఎ.18.57 సెంట్ల వ్యవసాయ భూమి, రూ. 61.87 లక్షల నగదు, సుమారు 2.5కె.జి. ల బంగారం, సుమారు 20.3 కె.జి.ల వెండి, హుండాయ్ కారు, మోటారు సైకిల్, అలాగే విలువైన గృహోపకరణాలు గుర్తించడం జరిగింది.సోదాలలో 5 బ్యాంక్ లాకర్ తాళాలు గుర్తించారు.ఈనెల ఆరవ తేదీన శుక్రవారం వాటిని తెరవనున్నారు. శుక్రవారం నాడు కూడా సోదాలు కొనసాగనున్నాయి. సోదాలు అనంతరం, చట్ట నిభందనలకు లోబడి, ముద్దాయి ని అరెస్టు చేసి,ఎ.సి.బి.కోర్టు న్యాయమూర్తి, ఎదుట హాజరు పరచనున్నారు.

### ఆదాయానికి మించి అక్రమాస్తులు..

ముద్దాయి కల్లేపల్లి శ్రీనివాసరావు పంచాయతీ రాజ్ శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్ గా 1990 వ లో ఎంపికై, విశాఖ, విజయనగరం జిల్లాలలోని వివిధ ప్రదేశాలలో విధులు నిర్వహించడం జరిగింది. అనంతరం వివిధ హోదాలలో పనిచేసి, సూపరింటిండెంటింగ్ ఇంజనీర్ గా పదోన్నతి పొంది, విశాఖపట్టణం లో పనిచేస్తూ 2025 డిసెంబర్ 31న పదవీ విరమణ చేయడం జరిగింది.ఈ క్రమంలోనే అతను భారీ ఎత్తున అవినీతికి పాల్పడినట్లు తెలుస్తోంది.అప్పట్లో అతనిపై అవినీతి ఆరోపణలు కూడా రావడం జరిగింది.అయితే అతను రిటైర్డ్ అయిన తర్వాత ఆదాయానికి మించి ఆస్తులు కూడగట్టినట్లు సమాచారం రావడంతో ఏసీబీ అధికారులు గురువారం నాడు ఏకకాలంలో ఐదు చోట్ల తనిఖీలు నిర్వహించి భారీగా



అక్రమాస్తులను గుర్తించడం జరిగింది.

### మరో కేసులో రిటైర్డ్ తాహసిల్దార్ కు జైలు శిక్ష..

లంచం డిమాండ్ చేసి, తీసుకొన్న కేసులో విశాఖ జిల్లా, భీమునిపట్నం మాజీ తహశీల్దార్ అయిన సుంకేశుల సిద్దయ్య పై విశాఖ అవినీతి నిరోధక శాఖ అధికారులు కేసు నమోదు చేయగా, ఆ కేసులో, కేసు విచారణానంతరం గురువారం ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానం తీర్పు వెలువరించింది. ముద్దాయికి 3 సంవత్సరాల సాధారణ శిక్ష , రూ.10,000ల జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగింది. విశాఖపట్టణం జిల్లా, భీమునిపట్నం మండలం, కృష్ణంరాజు పేట గ్రామ నివాసి అయిన సురాల వెంకట రావు, అతని సోదరుడు సురాల సత్యన్నారాయణ లు కలసి మజ్జివలస గ్రామ రెవిన్యూ పరిధిలో 33 సెంట్ల వ్యవసాభూమిని 2013 వ సంవత్సరంలో కొనుగోలు చేసి, తమ పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకొన్నారు. దాని మీదట, పట్టాదారు పాసు పుస్తకాల కొరకు 2014 ఆగస్టు 4వ తేదీన ఆన్ లైన్ ద్వారా భీమిలి తహశీల్దార్ కార్యాలయానికి వారు దరఖాస్తు చేసుకొన్నారు. అయితే వారి పేరిట పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వడానికి గాను, అప్పటి భీమిలి తహశీల్దార్ గారైన సుంకేశుల సిద్దయ్య ఫిర్యాదు దారుడు అయిన సురాల వెంకట రావు వద్దనుండి రూ.15,000ల లంచం డిమాండ్ చేయడం జరిగింది. అయితే ఆ లంచం డబ్బులు ఇవ్వడం ఇష్టం లేని, ఫిర్యాది దారుడు సదరు తహశీల్దార్ పై విశాఖ అవినీతి నిరోధక శాఖ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగింది. అనంతరం రంగంలోకి దిగిన విశాఖ అవినీతి నిరోధక శాఖ అధికారులు సదరు తహశీల్దార్ పై కేసు నమోదు చేయడం జరిగింది. 2015 సెప్టెంబర్ 9న సదరు తహశీల్దార్ సుంకేశుల సిద్దయ్య ఫిర్యాదు దారుడు వద్దనుండి ఆ లంచం డబ్బులను తన కార్యాలయంలోనే తీసుకొంటుండగా, ఎ. సి. బి. అధికారులు అతనిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని, అరెస్టు చేశారు.ఎ.సి.బి. ప్రత్యేక న్యాయస్థానం లో 2016 లో చార్జ్ షీట్ వేశారు. కోర్టులో కేసు విచారణ 2025 లో ప్రారంభమైంది. ప్రారంభమైనది. కేసు విచారణానంతరం గురువారం కోర్టు తన తీర్పును ఇవ్వడం జరిగింది.

### పెరుగుతున్న అవినీతి కేసులు..

సమాజంలో అవినీతి రోజురోజుకూ పెరిగిపోతోంది. ప్రతి అంశంలోను అవినీతి ముడిపడి ఉంటోంది. ప్రపంచ యుద్ధం వల్ల కలిగే నష్టం కంటే అవినీతి వల్ల జరుగుతున్న కీడు ప్రభావం ఎక్కువగా ఉంటుందని న్యాయస్థానాలు వ్యాఖ్యానిస్తున్నాయి. అవినీతికి పాల్పడేవారిని కఠినంగా శిక్షించాలని న్యాయస్థానాలు పేర్కొంటున్నాయి.అయితే అందుకు అనువైన చట్టాలు లేకపోవడంతో అవినీతిపరులు సునాయసంగా కేసులు నుంచి తప్పించుకుని స్వేచ్ఛగా తిరుగుతున్నారు. ప్రభుత్వ శాఖల కంటే రాజకీయాల్లో అవినీతి ఎక్కువగా ఉందని సర్వేలు స్పష్టం చేస్తున్నాయి. సాధారణ జీవితం గడుపుతున్న అనేక మంది రాజకీయాల్లోకి వచ్చి కేవలం నాలుగైదు సంవత్సరాల్లోనే కోట్లకు పడగెత్తిన దాఖలాలు అనేకం ఉన్నాయి.అవినీతికి పాల్పడే అధికారులకు, వారికి సహకరించే వ్యక్తులకు కూడా చట్టంలో నేరస్తులుగా గుర్తించాలని స్పష్టంగా ఉంది. గతంలో ఎసిబీ, సిబిఐ అధికారులు అవినీతి అధికారులను పట్టుకున్న సందర్భంలో కేవలం కేసులు మాత్రమే పెట్టేవారు. అయితే సుమారు 12 ఏళ్ల క్రితం చట్టంలో సవరణలు చేసి అవినీతి సొమ్ముతో దొరికిన అధికారిని అప్పటికప్పుడు అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెడుతున్నారు.ఈ విధానం వల్ల అవినీతి అధికారులు కొంత భయం కలిగింది. అయితే అరెస్ట్ కావడం వెంటనే బెయిల్ పై బయటకు రావడం జరిగిపోతోంది. అంతేకాకుండా ఈ కేసులు కోర్టులో నెగ్గకపోవడంతో అవినీతి అధికారులు తిరిగి విధుల్లో చేరుతున్నారు.

### రెండు రకాలుగా అవినీతి కేసులు..

అవినీతి అధికారులపై కేసులు రెండు రకాలుగా ఉంటాయి. ఒకటి - ఏదైనా పనిచేసేందుకు ఎదుటి వ్యక్తి నుంచి కొంత సొమ్ము ఆశించి అది తీసుకుంటున్న సమయంలో ఎసిబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుంటారు. రెండోది - ఏదైనా అధికారి ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నట్లు సమాచారం అందితే అతని ఇంటిపైనా, బంధువుల ఇళ్లలో సోదాలు చేసి ఆస్తుల వివరాలు లెక్కిస్తారు.నెలసరి తీసుకునే జీతంతో ఈ ఆస్తులను పోల్చి చూస్తారు. ఆదాయం కంటే ఆస్తులు ఎక్కువగా ఉంటే కేసులు పెడతారు.ఈ రెండు కేసుల్లో మొదట్లో విస్తృత ప్రచారం ఉంటుంది.అదేవిధంగా చాలా మంది ఎసిబీ అధికారులు కోర్టులో కేసు దాఖలు అయిన తరువాత సాక్ష్యాలను ప్రవేశపెట్టడంపై అంతగా ఆసక్తి చూపించరనే విమర్శలు ఉన్నాయి.ఈ విషయంలో అనేక కారణాలు ఉన్నాయి. ప్రభుత్వం నుంచి వత్తిడి రావడం, ఎసిబీకి చెందిన కొందరు సిబ్బంది అభియోగం మోపిన అధికారితో కుమ్మక్కుకావడం, సిబ్బంది కొరత కారణంగా కోర్టు కేసును ఫాలో కాలేకపోవడం.కోర్టుల్లో కూడా ఎక్కువ కేసులు ఉండటంతో విచారణ సంవత్సరాల తరబడి కొనసాగుతుంది.సర్వీసు రూల్స్ ప్రకారం అంతకాలం పాటు అధికారులను సస్పెండ్ పెట్టే అవకాశం ఉండదు. దీనితో వారు తిరిగి విధుల్లో చేరి మళ్లీ తమ వ్యవహారాలు కొనసాగించే అవకాశాలు ఉన్నాయి.చాలా సందర్భాల్లో అధికారి అవినీతిపై ఏసీబీకి ఫిర్యాదు చేసి లంచం మొత్తం ఇస్తూ పట్టించిన బాధితులు ఆ తరువాత పోలీసులకు సహకరించరు.వారి కోపం చల్లారిపోవడమో, లేకపోతే అరెస్ట్ చేయించాం ఇక చాలు అన్న భావన వారిలో రావడం జరుగుతుంది.మరోపక్క వారు దైనందిన జీవితాల్లో బిజీ కావడంతో కోర్టుకు హాజరుకాకపోవడంతో కేసులు కొట్టేసిన సందర్భాలు అనేకం ఉన్నాయి.విచిత్రం ఏమిటంటే అవినీతి కేసులు కోర్టులో 95 శాతం వరకు వీగిపోతుంటాయి. శిక్షలు పడే కేసులు చాలా తక్కువగా ఉంటాయి.

### ఏసీబీలో పనిచేసే సిబ్బంది పై ఆరోపణలు వెల్లువ ?..

అదేవిధంగా పోలీసు శాఖలో పనిచేసే వారినే ఎసిబీ విభాగానికి తీసుకుంటూ ఉంటారు. గతంలో ఈ విభాగానికి సిబ్బందిని నియమించే సమయంలో అనేక అంశాలను పరిశీలించే వారు. ప్రస్తుతం ఎలాంటి పరిశీలన లేకుండా ఎసిబీ సిబ్బంది నియామకం జరుగుతోంది. ఈ విభాగానికి వచ్చాక కొందరు సిబ్బంది అవినీతికి పాల్పడుతూ సస్పెండ్ అయిన సందర్భాలు ఉన్నాయి. కొందరు ఎసిబీ లో విధులు నిర్వహించడం పట్ల ఆసక్తి ఉండదు. లా అండ్ ఆర్డర్ విభాగానికి వెళ్లిపోవడానికి శ్రద్ధ చూపిస్తారు.దీనితో వీరు ఇక్కడ పూర్తిస్థాయిలో విధులు నిర్వహించేందుకు ఆసక్తి చూపించరు. అయితే కొందరు మాత్రం అవినీతి అధికారులతో చేతులు కలిపి అడ్డగోలుగా ఆస్తులను సంపాదించడంలో నిమగ్నం అయిపోతుంటారు.ఇలాంటి పరిస్థితులను నిర్మూలించేందుకు సరైన అధ్యయనం జరగడం లేదు. చట్టాల్లో మార్పులు తీసుకురావాలి. వ్యవస్థలో, ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి. అవినీతికి మార్గం చూపించే లోపాలను సరిదిద్దాలి. అప్పుడే ఆశించిన ఫలితాలు లభిస్తాయని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

# అక్షరాంధ్ర సెంటరును సందర్శించిన జిల్లా కలెక్టర్

**● బోధన విధానం, స్వచ్ఛంద ఉపాధ్యాయులు, కమిటీల పనితీరుపై ఆరా**

**విశాఖపట్నం, ఫిబ్రవరి 05, మేజర్‌న్యూస్:** వయోజనుల్లో నిరక్షరాస్యతను తగ్గించి అక్షరాస్యతను పెంపొందించడం, ప్రాథమిక విద్యను అందించడమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న అక్షరాంధ్ర నిర్వహణ కేంద్రం పనితీరును జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పరిశీలించారు. గురువారం రాత్రి యూసీడీ పీడీ సరోజినితో కలిసి సౌత్ జోన్ పరిధిలోని దండుబజార్ కేంద్రాన్ని



సందర్శించిన కలెక్టర్, అక్కడ చదువుకుంటున్న వయోజనులు, స్వచ్ఛంద ఉపాధ్యాయులతో మాట్లాడారు. బోధన విధానం, స్వచ్ఛంద ఉపాధ్యాయుల సేవలు, నిర్వహణ కమిటీల పనితీరుపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు, ఉద్దేశాలను సరిగా అర్థం చేసుకొని ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని సూచించారు. అక్షరాంధ్ర కార్యక్రమం ద్వారా కల్పిస్తున్న అవకాశాన్ని 15 నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్సు గల అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హితవు పలికారు. ఈ సందర్భంగా అక్కడి లబ్ధిదారులతో మాట్లాడి, వివిధ అంశాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు

# భూ వివాద కేసులను పరిష్కరించాలి

**– రెవెన్యూ మరియు పోలీస్ అధికారులు సమన్వయంతో కలిసికట్టుగా పనిచేయాలి : రెవిన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్..**



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** స్థానిక జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధ్యక్షతన జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్, జిల్లా రెవెన్యూ అధికారి, జిల్లాలో గల ఆర్డీవోలు,ఎమ్మార్వోలు, పోలీస్ అధికారులతో రెవెన్యూ సదస్సు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ భూ సమస్యల కేసుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అందుకు సంబంధించిన పవర్ ప్రజెంటేషన్ ద్వారా అందించిన వివరాలు పై కలెక్టర్ స్పందిస్తూ రెవిన్యూ మరియు పోలీసు యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్ వారిగా భూ వివాద కేసుల వివరాలు తెలుసుకుని ఎక్కడ ఎటువంటి అధికార దుర్వినియోగం జరగరాదని అధికారులు ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తప్పుడు కేసులకు అండదండలు అందించిన వారికి భయం కలిగేలా బైండ్ ఓవర్ కేసుల్లో పూచికత్తుగా ఉన్న మొత్తాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ తగ్గించకూడదని తప్పు చేయాలనే ఉద్దేశం ఉన్నవారికి కేసుల భయం మరియు ఆర్థిక భారం దృష్టికి వచ్చేలా అధికారులు కఠినంగా వ్యవహరించాలని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 292 కేసులు జనవరికి ముందు ఉన్నాయని వాటిని పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. జిల్లా రెవెన్యూ అధికారి ఎస్వీ లక్ష్మణమూర్తి మాట్లాడుతూ గతంలో పోలీసు యంత్రాంగం కంటే రెవెన్యూ యంత్రాంగం దగ్గరే ఇటువంటి కేసులు వివరాలు ఉండేవని, అప్పట్లో నాయుడు కరణం మరియు తలయారి గ్రామాల్లో వివరాల సేకరణలో ముందంజలో ఉండేవారని, ఇప్పటికీ రిటైర్ అయి గ్రామాల్లో ఉన్న నాయుడు, కారణం తదితర వాళ్ల సహాయంతో రెవెన్యూ వ్యవస్థలో మార్పు తీసుకురావాలని అన్నారు. తహసిల్దార్లు, వీఆర్వోలు వివరాల సేకరణలో పోలీసు అధికారులకు తగు సమాచారం అందించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి, డిఆర్ఓ ఎస్ వి లక్ష్మణమూర్తి, శ్రీకాకుళం ఆర్డీవో సాయి ప్రత్యూష, పలాస ఆర్డిఓ వెంకటేశ్వరరావు, టెక్కలి ఆర్డిఓ కృష్ణమూర్తి, ఎమ్మార్వోలు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖలింగేశ్వర స్వామి శివరాత్రి మహోత్సవ ఏర్పాట్లు

**– దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు – గత ఏడాది కంటే ఈ ఏడాది భక్తులు పెరిగే అవకాశం**



**జలుమూరు, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీముఖలింగేశ్వర స్వామి మహాశివరాత్రికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు ఏర్పాట్లు చేయాలని నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి వెల్లడించారు. గురువారం శ్రీముఖలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఆయన అధ్యక్షతన,ఆర్డీవో సాయి ప్రత్యూషతో కలిసి సమావేశ నిర్వహించారు. ఈనెల 15 నుండి 18 వ తేదీ వరకు మహాశివరాత్రి ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు. దర్శనాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగు ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ నాలుగు రోజులు పాటు జరిగే యాత్రకు ఈ ఏడాది 70 నుండి 80 వేల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని వివరించారు. దేవాలయాల్లో జరుగుతున్న సంఘటనలు దృష్టిలో పెట్టుకొని ఏర్పాట్లు చేయాలన్నారు. వచ్చిన భక్తులకు భద్రత, క్యూలైన్లు,భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా దర్శనానికి తగు సూచనలు ఇవ్వాలన్నారు. భక్తులకు మొబైల్ టాయిలెట్స్,స్నానాలు అనంతరము డ్రెస్ చేంజింగ్ గదులు ఏర్పాటు చేయాలన్నారు. నిధులు సేకరణ,ప్రసాదాల పంపిణీ, తదితర అంశాలపై చర్చించారు. శ్రీముఖలింగం ఊరికి వెలుపల ఒక బెలూన్ ఏర్పాటు చేయాలన్నారు. శానిటేషన్ విషయంలో పంచాయతీ అధికారులు చూడాలన్నారు. అందరూ కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఆర్డీవో కే సాయి ప్రత్యూష మాట్లాడుతూ దర్శనాలకు వచ్చే భక్తులకు క్యూలైన్లు ఏర్పాటు చేయాలన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు. అదే విధముగా విద్యుత్ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, అగ్నిమాపక శాఖ, పార్కింగ్ పై రవాణా, త్రాగునీరు,ఆయా శాఖల అధికారులు ఏర్పాటు చేయాలని ఆర్డీవో ఆదేశించారు. ప్రధానంగా వంశధార నదిలో చక్ర తీర్థ స్నానాలకు తగునీరు విడుదల చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. అనంతరం ఆలయ పరిసరాలను,ఆలయము లోపల భాగాన్ని పరిశీలించారు. డీఎస్పీ లక్షణరావు మాట్లాడుతూ దేవాలయాల వద్ద జరిగిన గత సంఘటనలు దృష్టిలో పెట్టుకొని తగు ఏర్పాటు చేయాలన్నారు. మన ఇంట్లో కార్యక్రమం లాగా అందరూ భావించి తన వంతు సహాయ సహకారాలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ప్రసాద్ పట్నాయక్,ఆలయ చైర్మన్ శివప్రసాద్ పాడి, టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, మండల పార్టీ అధ్యక్షులు వెలమల రాజేందర్ నాయుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ తర్ర బలరాం, స్థానిక సర్పంచ్ తమన్న గారు సతీష్, స్థానిక ఎమ్మార్వో జె రామారావు,ఎంపీడీవో బి చిన్నమ్మడు, ఆర్ అండ్ బిఈఈ తిరుపతిరావు, ఆలయ ఈవో టి ఏడుకొండలు, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

# ఊరి బడిని కాపాడుకుందాం....



**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** యూటీఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ప్రభుత్వ బడుల బలోపేతమే లక్ష్యంగా “ఊరుబడిని కాపాడుకుందాం” అనే నినాదంతో స్థానిక ఎంఈఓ గోవిందరావు చేతుల మీదుగా గోడపత్రిక ను ఆవిష్కరించడం జరిగింది. ప్రతీ గ్రామంలోనూ ఇంటింటి ప్రచారం “బడిఈడు పిల్లల్ని గుర్తించడం”ప్రజాసంఘాలు, గ్రామపెద్దలు,యాజమాన్య కమిటీలు సహకారంతో పిల్లల్ని బడిలో చేర్పించడం,తద్వారా ఊరుబడినవి కాపాడుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల పైన ఉందని, పాఠశాల ఆవాస ప్రాంతంలో గల బడిఈడు పిల్లలను గుర్తించి అంగన్వాడి,గ్రామ పెద్దల సహకారంతో ప్రభుత్వ బడిలో చేర్పించాలని తద్వారా ఊరుబడిని బ్రతికించాలని యు టీ ఎఫ్ జిల్లా కార్యదర్శి గొండు నారాయణరావు పిలుపునిచ్చారు. ఈ సంవత్సరం రేషనైజేషన్లు జరిగితే వేలాది పాఠశాలలు మూతపడనున్నాయని, గణనీయంగా ఉపాధ్యాయ పోస్టులు తగ్గనున్నాయని, ప్రభుత్వ పాఠశాలలు కంటే ప్రతి ఏటా ప్రైవేట్ పాఠశాలల్లో లక్షలాది మంది విద్యార్థులు చేరుతున్నారని దీనిని ఉపాధ్యాయులే అడ్డుకట్ట వేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బలగ తవితమ్మ గారు తెలిపారు. ఊరుబడిని బతికించుకునేందుకు నాలుగు దశల్లో ఎన్రోల్మెంట్ డ్రైవ్ నిర్వహించాలని ఆ దిశగా యుటిఎఫ్ నాయకత్వం విస్తృతంగా ప్రచారం చేయాలని యుటిఎఫ్ సీనియర్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలోశ్యామ్ కుమార్, సింహాచలం, ఆనందరావు, కమలాభాయి, రవి,మన్మధ రావు, శారదా, గోవిందా రావు, నీలకంటేశ్వరరావు, వరలక్ష్మి,చంద్రమోహన్, ఆదినారాయణ, రమణమ్మ, సునీల్, 54 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## ప్రజల ఆరోగ్యానికి, సంక్షేమానికి భరోసా సీఎం సహాయ నిధి

**: పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష**



**పలాస, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** ప్రజల ఆరోగ్యానికి సంక్షేమానికి భరోసా సీఎం సహాయనిధి అని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష పేర్కొన్నారు.పలాస నియోజకవర్గంలో 20 మందికి రూ.10.85 లక్షల చెక్కులు పంపిణీ జరిగింది. పలాస నియోజకవర్గంలోని ఆపదలో ఉన్న ప్రజలకు అండగా నిలుస్తూ,వారి సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు పలాస శాసనసభ్యురాలు గౌతు శిరీష ఉద్ఘాటించారు.ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) అనేది అనారోగ్యంతో బాధపడుతూ,ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలకు ఒక వరం లాంటిదని ఆమె పేర్కొన్నారు.గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో, నియోజకవర్గంలోని 20 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 10,85,655/- విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆమె స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకోవడం నా ప్రథమ కర్తవ్యం. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రతి ఒక్క అర్హుడికి సహాయం అందించేందుకు కృషి చేస్తున్నాను.ఇది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, మానవతా దృక్పథంతో మనం అందించే భరోసా,” అని తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి గణనీయమైన ఆర్థిక సహాయం అందింది. వీరిలో పిన్నింటి భానుప్రియకు అత్యధికంగా రూ. 1,24,700/, గర్తం సవరయ్యకు రూ. 1,06,055/, మరియు ఎమ్. దేవరాజుకు రూ. 1,01,485/- అందజేశారు.అదేవిధంగా కొర్రాయి ధర్మారావుకు రూ. 97,767/-, డబ్బీరు సాయికుమార్ పట్నాయక్ (కేరాఫ్ డబ్బీరు లక్ష్మీనారాయణ పట్నాయక్) కు రూ. 79,724/- చెక్కులను పంపిణీ చేశారు. ఇతర లబ్ధిదారులలో రాపాక హిమావతికు రూ. 62,038/, దువ్వ దాలిబందుకు రూ. 60,000/, ఇప్పిలి విమలకు రూ. 60,000/- సహాయం అందింది. ఇంకా, పుచ్చ సావిత్రమ్మకు రూ. 47,919/, సిద్ధభక్తుల శివకు రూ. 44,587/, బైరి అప్పన్నకు రూ. 41,048/, యలమంచి తిరుపతిరావుకు రూ. 39,883/-, కొండప్ప భానుమతికు రూ. 37,205/, బత్తిని గోపికు రూ. 32,500/, జవ్వాది కీర్తికు రూ. 32,100/, తామాడ సాయి (కేరాఫ్ కాంతమ్మ)కు రూ. 30,000/, నూకల తులసికు రూ. 25,166/-, చొప్పారి భరత్ కుమార్కు రూ. 24,746/-, పుచ్చ ఆనందరావుకు రూ. 20,000/-, మరియు నూకల కాములమ్మకు రూ. 18,732/- చొప్పున చెక్కులను ఎమ్మెల్యే శిరీష అందజేశారు.ప్రభుత్వం నుండి సకాలంలో అందిన ఈ సహాయానికి లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే శిరీషకు మరియు ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆయా వార్డులు,పంచాయతీలకు చెందిన ముఖ్య నాయకులు,కార్యకర్తలు మరియు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ఎస్ స్కూలుకు ప్రింటర్ వితరణ



**జలుమూరు, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** మండలంలోని జడ్పీహెచ్ఎస్ య లమంచిలి పాఠశాలకు ప్రింటర్ను వితరణగా ఇచ్చినట్లు ప్రధాన ఉపాధ్యాయులు రఘు తెలిపారు. యలమంచిలి పంచాయతీ ఉప సర్పంచ్ కొర్ని జగ్గారావు 18 వేల రూపాయలు విలువగల ప్రింటర్ను వితరణగా ఇచ్చినందుకు పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు, ధన్యవాదములు తెలిపారు అన్నారు.




## నూనె గింజల రైతుల విజ్ఞాన యాత్ర



**పాచిపెంట, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్ :** కొమరాడ సాలూరు మరియు పాచిపెంటకు చెందిన నూనె గింజలు పండించే గిరిజన రైతులను బొబ్బిలి గ్రోత్ సెంటర్లో ఉన్న మహి ఆయిల్ ఫ్యాక్టరీకి విజ్ఞాన యాత్ర కోసం తీసుకు వెళ్లడం జరిగింది. వేరుశనగ నువ్వులు మరియు పొద్దుతిరుగుడు పంటలకు జిల్లాలో ఎంత అవకాశం ఉందని ఈ పంటలను విస్తృతంగా పండిస్తే మంచి మద్దతు ధరతో కొనుగోలు చేస్తామని ప్రస్తుతం వేరుశనగ కోసం మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాలకు వెళ్లాల్సి వస్తుందని కంపెనీ ప్రతినిధి రెడ్డి ఈశ్వరరావు అన్నారు. ఈ ఖరీఫ్ నుండి నూనె గింజల పంటల విత్తనాలను రాయితీపై రైతులు అందించడానికి ప్రభుత్వానికి నివేదికలు పంపించామని క్లస్టర్గా ఏర్పాటు చేసి అన్ని మండలాలలో నూనె గింజల అభివృద్ధి పథకం కింద నూనె గింజల పంటల అభివృద్ధికి జిల్లా వ్యవసాయ అధికారి వారు ప్రణాళికలు సిద్ధం చేశారని అన్నారు.

## పాలకొండలో రైతు రాజ్యాధికారానికి రాజముద్ర

– పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ




**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ నియోజకవర్గ చరిత్రలో నేడు సరికొత్త అధ్యాయం ఆవిష్కృతమైంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్పుస్తకాల పంపిణీ కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. శాసనసభ్యులు నిమ్మక జయక్రిష్ణ వీరఘట్టం మండలం చేబియ్యం వలస మరియు పాలకొండ మండలం టి.డి.పారాపురం గ్రామాల్లో స్వయంగా పాల్గొని రైతులకు పాస్ పుస్తకాలను అందజేశారు. 'మీ భూమి–మీ హక్కు' నినాదంతో సాగుతున్న ఈ కార్యక్రమం ద్వారా భూ హక్కులకు భరోసా లభిస్తుందని, రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఈ సందర్భంగా జయక్రిష్ణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాలకొండ తహసీల్దార్ రాదాకృష్ణ మూర్తి, ఎంపిపి బొమ్మాలి భాను,వాకముడి అనిల్, కర్నెన అప్పలనాయుడు, జాడ శ్రీధర్, గర్భన సత్తి బాబు, కర్నెన యెగిత తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు తోడుగా కూటమి ప్రభుత్వం ఉంటుంది

– భూ ఆక్రమణ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం – కాలువను, చప్టాను ఆక్రమించిన వ్యక్తులపై కేసులు పెట్టిస్తాం

– హెచ్చరించిన పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర







**పార్వతీపురం, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్ :** ప్రజలకు తోడుగా కూటమి ప్రభుత్వం ఉంటుందని, ప్రజల జోలికి వెళ్తే చూస్తూ ఊరుకోమని, భూ ఆక్రమణ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర హెచ్చరించారు. గురువారం స్థానిక వైకేఎంకాలనీ శివారుగల సురేష్ స్కూల్ పక్కన ఆక్రమణకు గురైన కాలువ, చప్టాను పరిశీలించారు. ముందుగా స్థానిక మహిళలు, ప్రజలు ఆక్రమణకు గురైన స్థలం వద్దకు చేరుకుని ఆక్రమణలను తొలగించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే హుటాహుటిన చేరుకుని మహిళలకు అండగా నిలిచి మాట్లాడారు. పార్వతీపురానికి చెందిన సురగాల ఉమా, గ్రంధి వాసు అనే వ్యక్తులు కాలువ, చప్టాను ఆక్రమించడంతో స్థానిక ప్రజలు ఇళ్లల్లో వాడే నీరు బయటకు వెళ్లకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ ప్రదేశంలో భవన నిర్మాణానికి ఎవరు అనుమతి ఇచ్చారో తెలియదని, ఇక్కడ అనుమతులు ఇచ్చిన ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకోడానికి ఉన్నతాధికారులకు తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ ఆక్రమణ పై స్థానిక ప్రజలు రెవెన్యూ, పంచాయతీ, పోలీసు అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, అయినా సమస్య పరిష్కరించలేదన్నారు. ఈ సమస్య పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందని, ప్రజలకు న్యాయం చేస్తామన్నారు. ఈ ఆక్రమణలకు పాల్పడిన వారు వైసీపీ ట్రైనింగ్ తీసుకున్నవాళ్లేనని ఆరోపించారు. ఈ కాలనీ జోలికి ఎవరు వచ్చినా చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.

# సహజసిద్ధమైన సౌందర్యాలకు కేరాఫ్ అడ్రస్ మన్యం

– మరో ఆంధ్రా ఊటీలా జిల్లాను తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యం – జలపాతాల ఖిల్లా మన్యం జిల్లా

– మహా లొద్ద జలపాతం' ప్రారంభోత్సవంలో మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వెల్లడి





**పాచిపెంట/సాలూరు, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్ :** సహజసిద్ధమైన సౌందర్యాలకు కేరాఫ్ అడ్రస్ మన్యం ప్రాంతామని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి గుమ్మిడి సంధ్యారాణి వెల్లడించారు. జలపాతాల ఖిల్లా మన్యం జిల్లా అని కితాబిచ్చారు. జిల్లాలో అనేక సహజ సౌందర్యాలు ఉన్నాయని, మరో ఆంధ్రా ఊటీలా జిల్లాను తీర్చిదిద్దడమే తమ ముందున్న ప్రధాన లక్ష్యమని అన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధి మరియు పర్యాటక రంగానికి ఊతమిచ్చేలా సాలూరు మండలం, కొదమ గిరిజన పంచాయతీ పరిధిలోని ప్రకృతి రమణీయమైన మహా లొద్ద జలపాతాన్ని మంత్రి గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన ఇన్నేళ్ల తర్వాత, తొలిసారిగా లొద్ద జలపాతానికి శాశ్వత రహదారి సౌకర్యాన్ని కల్పించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మంత్రి తెలిపారు. మహా లొద్ద జలపాతానికి చేరుకునేందుకు వీలుగా 6 కిలోమీటర్ల మేర రహదారిని సుమారు రూ.6 కోట్ల వ్యయంతో నిర్మించనున్నట్లు మంత్రి ప్రకటించారు. ఈ రోడ్డు మార్గం పూర్తయితే పర్యాటకుల తాకిడి పెరిగి, స్థానిక గిరిజనులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని ధీమా వ్యక్తం చేశారు. ప్రకృతికి ఆనవాలమైన ఈ జలపాతం నుంచి అందాలను వీక్షించేలా పెద్ద గెస్ట్ హౌస్ ను నిర్మించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. డోలీ మోతలు లేని జిల్లాగా చేయాలని అన్ని రోడ్లను మంజూరు చేస్తున్నామని అన్నారు. సిరివరకు రూ. 14 కోట్లతో మరొక రోడ్డును మంజూరు చేశామని, త్వరలో అది కూడా పూర్తయితే, విద్య, వైద్యానికి ఇబ్బంది ఉండదని చెప్పారు. జిల్లా కలెక్టర్ వినూత్న ఆలోచనలు చేస్తున్నారని, ముస్తాబు, రెవిన్యూ క్లినిక్, జలపాతాలను ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ జలపాతం వద్ద పిల్లలు ఆనందంగా గడపాలని, ట్రెక్కింగ్ కూడా చేయవచ్చని అన్నారు. తమ నియోజకవర్గంలో మూడు నీటి ప్రాజెక్టులు ఉన్నాయని, వాటిని కూడా పర్యాటక కేంద్రాలుగా మార్చి, బోట్ షికారు ఏర్పాటు చేయాలని ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. తమ ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై హర్షం వ్యక్తం చేస్తూ, స్థానిక గిరిజనులు మంత్రికి బ్రహ్మరథం పట్టారు. మంత్రిపై పూలవర్షం కురిపించి, హారతులు ఇచ్చి, తమ సంప్రదాయ గిరిజన నృత్యాలతో మంత్రికి ఘనంగా స్వాగతం పలికారు. జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి మాట్లాడుతూ.... జిల్లా అభివృద్ధికి కృషిచేయాలని, విద్య, వైద్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి సూచించడం జరిగిందన్నారు. స్థానిక మంత్రి గారి ఆధ్వర్యంలో ఈ రోజు ఏడవ జలపాతాన్ని ప్రారంబించుకున్నామని అన్నారు. జిల్లాలో అనేక జలపాతాలు ఉన్నాయని, ఇప్పటివరకు ఇవి ప్రజలకు అందుబాటులో లేవని, మరుగున పడ్డాయని, వాటిని జిల్లా, రాష్ట్ర, దేశ ప్రజలకు అందుబాటులోకి తేవడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగానే గత మూడు నెలల్లో ఏడు జలపాతాలను ప్రారంభించుకున్నామని, ఇది నిరంతరం కొనసాగుతుందని చెప్పారు. ఈ పర్యటనలో సబ్ కలెక్టర్లు ఆర్.వైశాలి, పవార్ స్వప్నిల్ జగన్నాథ్, జిల్లా అటవీ శాఖాధికారి జిపిపీ ప్రసూన, జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి డా. ఎస్.మన్మధరావు, అటవీ రేంజ్ అధికారులు, ఇతర అధికారులు, ప్రజా సంఘాలు, గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

– ఐటీడీఏ ఏపీవో జి.చిన్నబాబు



**పాలకొండ, మేజర్ న్యూస్ :** సీతంపేట ఐటిడిఏ పరిధిలో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించాలని ఐటీడీఏ ఏపీవో జి.చిన్నబాబు అన్నారు. గురువారం ఆయన పాలకొండ మండలం బడ్డుమాసింగి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏపీవో మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థుల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టి ఉత్తమ ఫలితాలు సాధించుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని అన్నారు. మెనూ ప్రకారం భోజనం పెట్టడంతో పాటు రుచికరంగా ఉండాలని సూచించారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండటంపై సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల ఆవరణలో పీఎం జన్ మాన్ పథకం కింద మంజూరైన వసతి గృహ భవన నిర్మాణాన్ని పరిశీలించి పనులను వేగవంతం చేసి, నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కోటిబాబు ఇతర ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాడాడలో నూతన పశు వైద్యశాల భవనం మంజూరు చేయాలి



**బాడంగి, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్ :** వాడాడ గ్రామంలోని పశు వైద్యశాలను మండల స్పెషల్ ఆఫీసర్, డిఎల్‌డిఓ కిరణ్ కుమార్, ఎంపీడీవో ఎస్.రామకృష్ణ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో పాడి అభివృద్ధి మరింత బలోపేతం అయ్యేలా కార్యాచరణ రూపొందించాలని పశువైద్యాధికారి డాక్టర్ సత్య నారాయణకి వారు ఆదేశాలు జారీ చేశారు. పశు వైద్యశాల సందర్శన సమయంలో గ్రామ పెద్దలు పూడి సూర్యనారాయణ, ఆర్నెపల్లి అచ్యుతరావు, అలాగే పాడి అభివృద్ధి సంఘం కమిటీ సభ్యులు కొల్లి వెంకట నాయుడు, రమేష్ పాల్గొన్నారు. ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్న పశు వైద్యశాల భవనాన్ని స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో కు చూపిస్తూ, గ్రామ పశుపోషకుల ఇబ్బందులను వివరించారు.గ్రామంలో పశు సంపద ఎక్కువగా ఉండటంతో పాటు పాడి పరిశ్రమపై అనేక కుటుంబాలు ఆధారపడి ఉన్న నేపథ్యంలో, ఆధునిక వసతులతో కూడిన నూతన పశు వైద్యశాల భవనం మంజూరు చేయాలని స్పెషలాఫీసర్ మరియు ఎంపీడీవోను వారు వినతిపత్రం ద్వారా కోరారు.ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన వారు పరిస్థితిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ

### – పాల్గొన్న జనసేన కూటమి నాయకులు



**పూసపాటిరేగ, ఫిబ్రవరి 5 (మేజర్ న్యూస్) :** మండలంలోని గోవింద పురం పంచాయతీ శివారు గ్రామమైన భరణిక చింతపల్లి సీసీ రహదారి పనులకు జనసేన కోట నాయకులు అయిన బాల అప్పలరాజు దుర్గా, జమరాజులతో కలిసి పనుల ప్రారంభానికి భూమి పూజను గురువారం నిర్వహించారు. ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ఆదేశాల మేరకు ఈ రహదారి నిర్మాణ పనులు వలన ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందని ఆశాభావాన్ని జనసేన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు, కూటమికి చెందిన నాయకులు కూడా పాల్గొన్నారు.

### రోగులకు అందుబాటులో

## అంబులెన్స్ రవాణా ఛార్జీలు

### కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లాలని చింతపల్లి దుర్గారావు విజ్ఞప్తి



**విజయనగరం కార్పొరేషన్, ఫిబ్రవరి 5: మేజర్ న్యూస్ :** ఆపత్కాలంలో రోగులకు అందుబాటులో ఉండేలా అంబులెన్స్ రవాణా ఛార్జీలు వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లాలని జై భీమ్ రావ్ పార్టీ జిల్లా ఇన్ ఛార్జ్ చింతపల్లి దుర్గారావు అన్నారు. విజయనగరం మహారాజా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద విజయనగరం ఓనర్స్ అండ్ డ్రైవర్ అసోసియేషన్ ప్రైవేట్ అంబులెన్స్ యూనియన్ మొదటి వార్షికోత్సవ సందర్భంగా ముఖ్య అతిథిగా జై భీమ్‌రావ్ పార్టీ జిల్లా ఇంచార్జ్ దుర్గారావు హాజరయ్యారు. ఈ సంద ర్భంగా దుర్గారావు మాట్లాడుతూ ఆపత్కాలంలో రోగులకు అందుబాటులో ఉండే విధంగా ధరలు పట్టిక పెట్టి, ఆసుపత్రిలో అంబులెన్స్ పార్కింగ్‌కి స్థలం కేటాయించడానికి కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్ళడంలో యూనియన్‌కి అండగా ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘ నాయకుడు ధార వెంకటేష్, విజయనగరం అంబులెన్స్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అంబులెన్స్ శివ, సభ్యులు అంజి, శరత్, వాసు, ఎన్.గణేష్, సమేష్,ఆశీర్వాదం, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## ముంజేరును రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేస్తాం : సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ



**భోగాపురం, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్ :** ముంజేరు సమస్యపై గత 62రోజులుగా చేపడుతున్న దీక్ష పట్ల ఏ నాయకుడికి గాని అధికారికి గాని చలనం లేకపోవడం మన రాజ్యాంగాన్ని భ్రష్టు పట్టించేలా వారి ధోరణి ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ ఆగ్రహం వ్యక్తం చేశారు. మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతున్న పట్టనట్లుగా ఉండడం ఏమిటని ప్రశ్నించారు. గురువారం భోగాపురం ఎంపిడిఓ కార్యాలయం వద్ద దళితుల దీక్ష శిబిరాన్ని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అలమండ ఆనందరావు, దళిత హక్కుల పోరాట సమితి నాయకులతో కలసి సందర్శించారు. గత 62 రోజులుగా దళితులు చేపడుతున్న దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మాకు అన్యాయం జరిగిందని దళితులు నిరాహారదీక్షలు చేస్తుంటే ప్రజాప్రతినిధి ఎమ్మెల్యే లోకం మాధవి పట్టించుకోకపోవడం దుర్మార్గమని ధ్వజమెత్తారు. ముంజేరులో ఉన్న చెత్తను మురుగు కాలువ ద్వారా దళిత వాడలోకి జొప్పించడం అన్యాయమన్నారు. ఇంత జరుగుతున్నా ఎమ్మెల్యే, స్థానిక పంచాయతీ అధికారులు, రెవెన్యూ అధికారులు, పోలీసులు, కూటమి నాయకులు చోద్యం చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. స్థానిక, జిల్లా అధికార యంత్రాంగం ఇంత జరుగుతున్నా కళ్ళు మూసుకోవడం విడ్డురంగా ఉందని ఎద్దేవా చేసారు. మీకు చిత్త శుద్ధి ఉంటె వెంటెనే దళితులతో చర్చించి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఐ పార్టీ దీనిపై ఉద్యమం తీవ్ర తరం చేస్తామన్నారు. ఎమ్మెల్యే ఇంటిని ముట్టడిస్తామని ఎవ్వరికి భయపడేది లేదన్నారు. ముంజేరు సమస్యను రాష్ట్ర నాయకులకు తెలిపి రాష్ట్ర స్థాయిలో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. అనంతరం సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి అలమండ ఆనందరావు మాట్లాడుతూ అసలు ముంజేరులో దళితులు ప్రజాస్వామంలో ఉన్నారా? లేదా? అని ప్రశించారు. రాజ్యాంగం పట్ల విధేయత, ప్రజాస్వామ్యం విలువలు ఇవేమి ప్రభుత్వ పెద్దలకు లేవని ఆగ్రహం వ్యక్తం చేసారు. ముంజేరు దళితులు ఇన్ని రోజులు నిరాహార దీక్షలు చేపడుతున్న కనీసం వారితో అధికార యంత్రాంగం చర్చించకపోవడ వారి దురాలోచ అర్ధమౌతుందన్నారు. ఎమ్మెల్యే లోకం మాధవి దళితులను చిన్న చూపు చూస్తోందని దుయ్యబట్టారు.స్వాత్రంతం వచ్చి ఇన్నేళ్లు కావస్తున్నా బలహీన వర్గాల మీద దాడులు కొనసాగుతున్నాయని అన్నారు. సిపిఐ పార్టీ ముంజేరు దళితులకు అండగా ఉంటుందని హామీ ఇస్తూ, ఇన్ని రోజులు మొక్కవోని దైర్యంతో నిరాహార దీక్షలు చేస్తున్న ముంజేరు దళితులను అభినందించారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లాప్రధాన కార్యదర్శి రేగేటి సంతోష్, పోరాట సమితి జిల్లా దళిత హక్కుల పోరాట సమితి నిర్మాణ కార్యదర్శి రామకృష్ణ, జిల్లా కన్వీనర్ అయినడా కృష్ణ,గరుగుబిల్లి వినయ్ బాబు, పెంట సంతోష్, కాకర కృష్ణ, గంట సింహాద్రి, కింతాడా అచ్యుతరావు,బి. కృపారావు తదితరులు పాల్గొన్నారు.

## పార్వతమ్మ జన జాతర.. సిరుల తల్లికి భక్త జన మొక్కులు





**పూసపాటిరేగ, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్ :** కొప్పెర్ల పరిసర ప్రాంతాల ఇలవేల్పు అయిన పార్వతమ్మ జాతరోత్సవం జన జాతరను తలపించింది. రెండో రోజైన లక్ష్మీవారం అమ్మవారికి ప్రీతికరం కావడంతో వేకో జాము నుంచే అమ్మవారికి చీరలు, పసుపు కుంకుమ గాజులతో అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.

కొప్పర్ల పరిసర ప్రాంతాలతో భక్తజనం నిండిపోయారు. అమ్మవారిని, గుడి ప్రాంగణాన్ని పుష్పాల దాత పిన్నింటి ఎల్లంనాయుడు బెంగళూరు నుంచి తెప్పించిన పుష్పాలు సమ కూర్చడంతో వాటిని అమ్మవారితో పాటు గుడి ప్రాంగణం చుట్టూ శోభాయ మానంగా అలంకరించారు.

నడిపల్లి చెందిన తెదేపా నాయకుడు సర్పంచ్ ప్రతినిధి లంకలపల్లి శ్రీనివాసరావు ఏర్పాటుచేసిన కవాలి కార్యక్రమం ఆ కట్టుకుంది. అమ్మవారి జాతరకు విచ్చేసిన భక్తులందరికీ ఆలయ కమిటీ నిర్వాహకులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. అదేవిధంగా రాత్రి పలు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తజనాన్ని ఆకట్టుకునేలా కట్టి పడేశాయి. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు కూడా నిర్వహించారు.

## ఈ పంట నమోదుపై అవగాహన



**పూసపాటిరేగ, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్ :** ఆధునిక సాంకేతిక విజ్ఞానాన్ని జోడించి వ్యవసాయ రంగంలో మెరుగైన ఫలితాలను సాధించవచ్చునని మండల వ్యవసాయ అధికారిని నీలిమ అన్నారు. ఈ పంట నమోదు కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొవ్వాడ గ్రామంలో పంటల సాగు పంటల వివరాలను నమోదు చేసుకునే యాప్ పై రైతులకు మొక్కజొన్న పంట క్షేత్రాలలో గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిని నీలిమ ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన ఎయిమ్స్ యాప్ ద్వారా ఈ పంటను మొబైల్ ద్వారా ఎలా నమోదు చేసుకోవచ్చని అంశంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ యాప్ ద్వారా పంటల సాగు వివరాలతో పాటు పంటలు దుక్కు దున్నుంచి పంట చేతికి వచ్చేవరకు పంటలను ఎలా సంరక్షించుకోవాలి అన్నదానిపై రైతులకు సంక్షిప్తంగా వివరించారు. ఏఐ యాప్ ద్వారా పంటలకు సంబంధించి పలు సూచనలు, పంటల నవీకరణకు సంబంధించిన వివరాలను కూడా అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులతో పాటు వ్యవసాయ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో విద్యా రంగానికి పెద్దపీట

### భోగాపురంలో విద్యార్థులకు ఉచిత కంటి అద్దాల పంపిణీ



**భోగాపురం, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వ సహకారంతో జాతీయ ఆరోగ్య మిషన్ కింద రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతోందని జనసేన పార్టీ క్లస్టర్ ఇంచార్జి పల్లంట్ల జగదీష్, సిహెచ్సి సభ్యులు బొల్లు త్రినాథ్ తెలిపారు.

మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్లద్దాలను అందజేశారు. ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ మార్గదర్శకత్వంలో విద్యార్థులకు వీటిని అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పల్ల రాంబాబు, మాత నవీన్, లోకేష్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం పాల్గొన్న ఎమ్మెల్యే కోళ్ల, ఎంపీపీ గేదెల



**లక్క వరపు కోట, ఫిబ్రవరి 5 (మేజర్ న్యూస్) :** మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సమావేశం డాక్టర్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సమావేశం లో ముఖ్య అతిథిగా టీడీపీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అలాగే వైసీపీ పార్టీ ఎంపీపీ గేదెల శ్రీనివాస రావులు ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆసుపత్రి అభివృద్ధి కొరకు ప్రభుత్వం నుండి వచ్చిన 88000 నిధులు వినియోగించుట కొరకు పలు తీర్మానాలు అమోదించండ జరిగింది వీటిలో ఆసుపత్రి పరిశుభ్రత కొరకు చీపుర్లు, ఫినాయిల్ మొదలగు వస్తువులు, ఓపీ చీటీల ప్రింటింగ్ కొరకు, ఆసుపత్రి ఆవరణలో జంగిల్ క్లియరెన్స్ కొరకు, ప్రాథమిక ఆరోగ్య కేద్రం నకు జిల్లా కార్యాలయం నుండి మందులు మరియు ఇతర సామాగ్రి తరలించుటకు గాను రవాణా ఖర్చులు. ఆసుపత్రిలో బయోమెడికల్ వేస్ట్ మానేజ్మెంట్ కు గాను రెడ్, బ్లూ అండ్ ఎల్లో బాగ్స్ కొనుగోలు చేయుటకు విద్యుత్ పరికరాలు మరియు రిపేర్స్ కొరకు, స్టేషనరీ కొరకు, ప్రింటర్స్ క్యాటరిడ్జెస్ కొరకు, దోబీ ఖర్చులు కొరకు, ప్లబింగ్ ఖర్చులు కొరకు, మందులు భద్ర పరచుటకు బీరువా, సిబ్బంది అవసరమైన కుర్చీల కొరకు.నిధులు ఖర్చు చేసేందుకు ఆమోదం కమిటీ సభ్యులు తెలిపారు రోగులకు మెరుగైన వైద్యం అందించాలి ఆని కమిటీ సభ్యులు వైద్యులకు సూచించారు ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ కేర్రు పార్వతి మార్కెట్ కమిటీ అధ్యక్షులు మల్లు నాయుడు మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వర రావు ఎంపీడీఓ దొర డాక్టర్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీ కల్తీ పార్టీ.... పాలు లేని కల్తీ నెయ్యితో లడ్డు తయారీ



**చీపురుపల్లి ఫిబ్రవరి 5 (మేజర్ న్యూస్) :** తిరుమల లడ్డు ప్రసాదంలో పాలు లేకుండా కల్తీ నెయ్యిని వాడి హిందువుల మనోభావాలను దెబ్బతీసి కల్తీ నాయకులు తో కూడినదే కల్తీ వైసీపీ పార్టీ అని జనసేన పార్టీ నియోజకవర్గం ఇంచార్జీ వి శ్రీనివాసరావు విమర్శించారు. చేసిన తప్పుని కప్పిపుచ్చుకునేందుకు తిరిగి ఆ నిందలను కూటమి ప్రభుత్వం పై తోయడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. రామలింగాపురం చెరువు కబ్జా విషయంలో తనను కలిసిన రైతులతో గురువారం ఆయన మాట్లాడారు. అవినీతి అక్రమాలతో నిరంతరం జైళ్ల చుట్టూ కోర్టుల చుట్టూ ప్రదక్షిణ చేస్తూ, తిరిగే జగన్మోహన్ రెడ్డి తో నిత్యం ప్రజల కోసం పోరాడుతూ, సనాతన ధర్మం కోసం దేశంలో ఉన్న ప్రతి దేవాలయంలో దైవ ప్రదక్షిణలు చేస్తూ హైందవధర్మాన్ని కాపాడుతూ తాను సంపాదించిన ప్రతిపైసా ప్రజల కోసం ఖర్చుపెడుతూ అభినవ దాన కర్ణుడిగా పేరు తెచ్చుకున్న పవన్ కళ్యాణ్ తో పోలికా అంటూ ప్రశ్నించారు. ఈ విషయంలో వైసీపీ నాయకులంతా ఆత్మ విమర్శ చేసుకోవాలని సూచించారు. చీపురుపల్లి మండలం పుర్రేయవలస గ్రామంలో సర్వేనెంబర్ 12లో 6.02 ఎకరాల ప్రభుత్వ వైదాల చెరువును ఆక్రమించి దాని మధ్యగుండా 30 అడుగుల రోడ్డును తమ సొంత రియల్ ఎస్టేట్ వ్యాపారానికి అనుకూలంగా నిర్మించిన వైనంపై ఆయన మాట్లాడారు. చెరువు ఆయుకట్ట కింద ఉన్న పేద రైతులు ప్రశ్నించగా చెరువు తమది అనీ, దీనిపై ఎవరికి హక్కు లేదని వారిపై బెదిరింపులుకు, దాడులకు దిగే ప్రయత్నం గతంలో జరిగిందని బాధితులు వాపోయారు. చెరువును కబ్జా చేసి, దాని చుట్టూ ఫెన్సింగ్ పెట్టి దాని మధ్యగుండా 30 అడుగుల రోడ్డును తమ రియల్ ఎస్టేట్ వ్యాపారాలకు అనుగుణంగా నిర్మించి దోచేసుకున్న వైనం స్థానిక వైయస్సార్ సీపీ పార్టీలో బడా నాయకులు గా చలామణి అవుతున్నారని స్థానిక ప్రజలు ఆరోపించారు. స్థానిక వైసీపీ నేతల భూ భాగోతాన్ని జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్ళి వివరిస్తామని విసినిగిరి శ్రీనివాసరావు రైతులకు చెప్పారు. . ఇప్పటికైనా అధికారులు స్పందించి గతంలో ఇచ్చిన నాగంపేట చెరువు, పుర్రేయవలస చెరువు, అలాగే చీపురుపల్లి నియోజకవర్గం లో ప్రతి గ్రామంలో ఆక్రమణలకు గురైనటువంటి చెరువులకు విముక్తి కల్పించే విధంగా సర్వే జరిపించి ఆక్రమణదారులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళ్తామని హెచ్చరించారు.

# జమ్మదేవి పేట జ్యోతి భా స్కూల్ జూనియర్ కాలేజీ కాబోతుంది : ప్రిన్సిపాల్



**లక్క వరపు కోట ఫిబ్రవరి 5 (మేజర్ న్యూస్) :** మండలంలోని జమ్మదేవి పేట గ్రామం కేంద్రం గా నిర్వహిస్తున్న కొత్త వలస మహాత్మా జ్యోతి భా పూలే బీసీ బాలికల పాఠశాలను జూనియర్ కాలేజీ స్థాయి కల్పించనున్నట్లు సీఎం చంద్రబాబు గురువారం ప్రకటించారు ఆని ఈ వార్త విని ఇక్కడ చదువు తున్న విద్యార్థినిలు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు ఆని ప్రిన్సిపాల్ యూ విజయ్ కుమార్ పాత్రో తెలిపారు గురువారం అయన విలేకరుల తో మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువు తున్న విద్యార్థినీలకు చక్కగా విద్య నేర్పడం వలన వారు మంచి మార్కులు సాధించిన ట్రిపుల్ ఐటీలో జాయిన్ అవడం జరిగిందని అయితే మిగిలిన విద్యార్థినిలు కూడా జూనియర్ ఇంటర్ దూరంగా వెళ్లి చదివే స్తోమత లేక ఇబ్బంది పడుతున్న తరుణం లో ఈ పాఠశాలలో జూనియర్ ఇంటర్ కి అవకాశం కల్పించడం ఆయా పేద విద్యార్థినీలకు ఎంతో ఊరట ఇచ్చినట్లే అవుతుంది ఆని ఈ పాఠశాలను జూనియర్ కాలేజీ గా మార్చేందుకు ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి చేసిన కృషి మరువలేమని ఆయన ఈ సందర్భంగా ఆమెకి కృతజ్ఞతలు తెలిపారు అలాగే ఈ పాఠశాల లో బ్యాక్ లాగ్ సీట్స్ కి అలాగే 5 వ తరగతి లో ప్రవేశం కి నోటిఫికేషన్ ప్రభుత్వం ఇవ్వడం జరిగింది ఆని అర్హత వున్నా విద్యార్థినిలు ఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి ఆని అన్నారు. ఈ నెల 4/2/2026 నుంచి 4/3/2026 వరకు ప్రస్తుతం రెగ్యులర్‌గా 4వ తరగతి చదువుతున్న ఆదాయం ఏడాదికి 1400000 లోపు పట్టణ వాసులు 120 వేలు గ్రామీణ వాసులు వున్నా బిసిఈ బీసీ విద్యార్థిని లు మిగిలిన వారు దరఖాస్తు చేసుకోవచ్చు ఆని పోటీ పరీక్ష లో వచ్చిన మార్కులు రిజర్వేషన్ ఆధారంగా సీట్లు కేటాయిస్తారని ప్రిన్సిపాల్ తెలిపారు మొత్తం 40 సీట్స్ 5 వ తరగతి లో వున్నాయి ఆని తెలిపారు 2015-2017 మధ్య జన్మించిన వారు ఈ ఇంట్రన్స్ పరీక్షకి 100 రూపాయలు ఫీజ్ కట్టి దరఖాస్తు చేసుకోవాలి అని అన్నారు. పరీక్షల తేది వారు దరఖాస్తు లో ఇచ్చిన ఫోన్ నెంబర్ ద్వారా తెలుపుతామన్నారు.

## కొలతల ప్రకారం ఉపాధి పనులు చేపట్టాలి



**రామభద్రపురం, ఫిబ్రవరి 5 (మేజర్.న్యూస్) :** మండలంలోని ఉపాధిహామి పథకం పనులు కొలతల ప్రకారం చేపట్టాలని ఏపీవో గొలగాని త్రినాథరావు తెలిపారు. సోంపురం గ్రామంలో గుర వారం అమ్మవారి చెరువు పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేతనదారులు నాణ్యతకు పెద్దపీట వేయాలని సూచించారు. అలాగే వేతనదారుల సంఖ్య కూడా పెంచాలని ఫీల్డ్ అసిస్టెంట్కు సూచించారు. అనంతరం మస్టరును తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామి పథకం సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## కొత్త పాసుపుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి, ఫిబ్రవరి 05 (మేజర్ న్యూస్) :** ప్రభుత్వం మంజూరు చేసిన రాజముద్రతో కూడిన పాసుపుస్తకాలను ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కె.కె. రంగా రావు (బేబీ నాయన) రైతులకు అందజేశారు.రాజముద్రతో కూడిన పట్టా దారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో భూముల రీసర్వే పూర్తి అయిన గ్రామాల్లో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేస్తున్నారు. గురువారం దిబ్బగుడివలస గ్రామ రైతులకు నూతన పట్టాదారు పాసుపుస్తకాలను అందజేయడం జరిగింది. ఈ కార్య క్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి అల్లాడ భాస్కరరావు, ఆర్డీవో జే.వీ.ఎస్.ఎస్.రామ్మోహనరావు, బొబ్బిలి మండలం టీడీపీ అధ్యక్షులు వాసిరెడ్డి సత్యనారాయణ, ఎంపీటీసీ వెన్నెల నాగరాజు, తహశీల్దార్ ఎం.శ్రీను, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయ నిర్మాణ పనులకు విరాళం



**చీపురుపల్లి ఫిబ్రవరి 5 (మేజర్ న్యూస్) :** చీపురుపల్లి సమీపంలో కొత్తగా నిర్మిస్తున్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణం నిమిత్తం గరివిడి అబ్యాస్ స్కూల్ యజమాన్యం అంగూరు సుధీర్, గునపర్తి నరసింగరావులు విరాళం గురువారం అందజేశారు. ఆలయం 18 మెట్ల నిర్మాణం నిమిత్తం రూ.54 వేలు ఆలయ కమిటీ సభ్యులు అప్పికొండ ఆదిబాబు, ఎస్వీజీ శ్రీనివాసరావు గంట్యాడ విష్ణు, దాసరి రవి, గంట్యాడ బుజ్జి, గుడ్ల శ్రీను, నాగులకు అందజేశారు.

## ఈ నెల 7న విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

### ఎ.పి.ఇ.పి.డి.సి.యల్ బొబ్బిలి వారు ప్రకటన

**తెర్లాం జనవరి 5 (మేజర్ న్యూస్) :** స్థానిక సెక్షన్ కార్యాలయంలో ఈ నెల 7వ తేదీన విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక జరుగ నుందని ఎ.పి.ఇ.పి.డి.సియల్ బొబ్బిలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.రఘు ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 10.30 గంటల నుంచి 1.30 గంటల వరకు విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక నిర్వహించ నున్న ట్టు ఆయన తెలిపారు. ఆనాటి పరిష్కార వేదికకు సి.జి.అర్.ఎఫ్.చైర్మన్ డాక్టర్.బి. సత్య నారాయణ సాంకేతిక సభ్యులు సులోచన రాణి ఆర్థిక సభ్యులు ఎస్.సుబ్బారావు. స్వతశీత్ర సభ్యులు బి.మురళి కృష్ణ ఎగ్జక్యూటివ్ ఇంజినీర్ బి.రఘు. హాజరవుతా రని ఆయన తెలిపారు. అందుకు తెర్లాంతో పాటు పరిసర ప్రాంతాలలో ఉన్న విద్యుత్ వినియోగదారుల ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

కుక్క కాటుకు గురై మృతి చెందిన

## కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకుంటాం

– ఎమ్మెల్యే బేబినాయన



**బొబ్బిలి, ఫిబ్రవరి 05 (మేజర్ న్యూస్) :** బొబ్బిలి మండలం దిబ్బ గుడివలస గ్రామంలో నాలుగవ తరగతి చదువుతున్న విద్యార్థి, పిచ్చికుక్క కాటుకు గురై బుధవారం మరణించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో,ఆ అబ్బాయి యొక్క తల్లిదండ్రులను ఎమ్మెల్యే బేబినాయన పరామర్శించి,ధైర్యం చెప్పి,వారికి ఆర్థికంగా చేయూత అందించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు అల్లాడ భాస్కరరావు, వాసిరెడ్డి సత్యనారాయణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్ :** పాఠశాలలో వైద్యశిబిరాలను నిర్వహించి కంటిచూపు సమస్య ఉన్న విద్యార్థులను గుర్తించి ప్రభుత్వం కళ్లద్దాలు ఉచితంగా అందజేస్తోందని కౌన్సిలర్ జనా సంధ్యారాణి చెప్పారు. నెల్లిమర్లలోని జ్యోతిబాపూలె మత్స్యకార బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులకు గురువారం ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ పోషకాహారలోపం ఆన్‌లైన్ చదువులు, టీవి, సెల్ ఫోన్ తెరకు అతుక్కుపోవటం చిన్న వయసులోనే పిల్లలను కంటి సమస్యలు వేధిస్తున్నాయని చెప్పారు. పేద విద్యార్థులకు ఆర్థికంగా భారమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం జిల్లా అంధత్వ సంస్థ ద్వారా ఉచితంగా పరీక్షలు నిర్వహించి కళ్లద్దాలు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎన్.కవిత, కౌన్సిలర్ మజ్జి అన్నపూర్ణ, ఎఎన్ఎం గౌరీశ్వరి, సరస్వతి, ఆశలు పద్మ, సత్యవతి పాల్గొన్నారు.

## రైల్వే ట్రాక్ భద్రతపై అవగాహన



**దత్తిరాజేరు (మేజర్ న్యూస్) :** మండలంలో పెదమానాపురం గ్రామంలో గురువారం సాయంత్రం బొబ్బిలి రైల్వే ఇన్స్పెక్టర్ పి పండ ఆధ్వర్యంలో రైల్వే ట్రాక్ భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే పట్టాలపై నడవడం కూర్చోవడం, ప్రమాదకరమని అన్నారు. ప్రయాణిస్తున్న రైల్వే బోగిలపై రాళ్లు విసరడం, పట్టాలపై చిల్లర ఆగతాయి పనులు చేయడం చట్టరీత్య నేరమని హెచ్చరించారు. ఆర్ ఓ బి నిర్మాణం పూర్తవడం, రైల్వే గేట్ మూసివేయడం జరిగిందని, ప్రజల భద్రత కోసం గ్రామానికి అనుకొని రైల్వే ట్రాక్ ఇరువైపులా భద్రతా కంచె ఏర్పాటు చేయడం జరుగుతుందని, కావున గ్రామస్తులందరూ సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సిలు కృష్ణ, ఐ.ఈ. రావు, కానిస్టేబుల్ ఎన్.కృష్ణ పలువురు గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పోలీసు బందోబస్తు మధ్య యూరియా పంపిణీ

– అన్నదాతల మధ్య వాదోపవాదములు ఘర్షణలు – తప్పిదం ఎక్కడ జరుగుతుంది అన్వేషణ చేయాలి



**గుర్ల, ఫిబ్రవరి5 (మేజర్ న్యూస్) :** ఈ మధ్యకాలంలో యూరియా కోసం అన్నదాతలు పడుతున్న తపన కష్టాలు చెప్పలేనివిగా ఉన్నాయి. ఒకపక్క యూరియా కొరత అయితే మరోపక్క వ్యవసాయ పెట్టుబడులతో అన్నదాతలు నలిగిపోతున్నారు. ఈ పరిస్థితి మండలంలో అన్ని గ్రామాలలో రైతన్నల బాధలు చెప్పలేనివిగా ఉన్నాయి. ప్రభుత్వం అందిస్తున్న యూరియా రేటు 270 అయితే డీలర్లు 300 రూపాయలకు అమ్ముతున్నారు. యూరియా కొరత ఏర్పడడంతో పలు గ్రామాలలో బస్తా 600 రూపాయలు పైచిలుకు బ్లాకు అమ్మడం విశేషం. అరికట్టవలసిన అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఈ తప్పిదం ఎక్కడ జరుగుతుంది అన్న విషయాన్ని అన్వేషించవలసిన అధికారులు ఏమీ పట్టనట్లు వ్యవహరించడం దీంతో యూరియా ఎక్కడికి ఏ గ్రామం వచ్చిన ప్రభుత్వ ధరకు కొనుక్కోవడం ఉత్తమంగా భావిస్తున్నారు రైతన్నలు. డీలర్ నుండి బ్లాక్‌కు మల్లుతోందా లేదా ఇంకేమైనా చీకటి బజారు మాటన యూరియా మళ్లింపు జరుగుతుందా అన్న పలు అనుమానాలు తావిస్తున్నాయి. ఏ గ్రామంలో చూసిన ఎక్కడ చూసినా యూరియా కోసం రైతులు పడుతున్న కష్టాలు చెప్పలేనివిగా ఉన్నాయి. అవి బహిరంగంగా కళ్ళకు కనిపిస్తుంది. యూరియా కొరత ఉన్నప్పటికీ నానో యూరియా ఎరువులు షాపులలో అమ్మిన వాటిపై నమ్మకం లేక రైతులు వాటి వైపు కూడా చూడడం లేదు దీనిపై రైతుల్లో నమ్మకం ఏర్పడకపోవడం ఒకతప్పిదం చేశారు.

అయితే మరో ప్రక్క గ్రామ సచివాలయాల ద్వారా వీఏ ఓ ద్వారా రైతులకు నానోజురియాపై అవగాహన పెంచకపోవడం యూరియా కోసం పాట్లు పడుతున్నారు. యూరియా కొరత ఒకపక్క అన్నదాతను వేధించడం అవుతుంది. నానో యూరియా ఫ్రీగా దొరికిన దానిపై అవగాహన లేకపోవడం వలన అయితే అధికారులు అన్వేషణ చేయవలసిన ఆవశ్యకత ఉంది. గురువారం గుజ్జింగివలస గ్రామంలో గురువారం పోలీసు బందోబస్తు మధ్య యూరియా పంపిణీ జరుగుతున్న సంగతి చూస్తే అర్థమవుతుంది. ఉదయం నుండి మహిళలు,పురుషులు ఒక్క యూరియా బస్తా కోసం ఆరు గంటలు పాటు శ్రమించి, పోరాడి సాధించడం ఒక ఘనవిజయంగా భావిస్తున్నారు. మరోపక్క యూరియా కోసం రైతులు మధ్య వాదోపవాదనలు, ఘర్షణలు కూడా జరిగాయి. చేసేది లేక సిబ్బంది పోలీసులను ఆశ్రయించారు. దీంతో యూరియా పంపిణీ సజావుగా సాగిందని చెప్పుకోవచ్చు.

# బ్రూణ హత్యలపై చట్టం కఠినంగా వ్యవహరిస్తుంది

పిఎన్‌డిటిపై ప్రజలకు అవగాహన కలిగించేందుకు కృషి చేయాలి : ఆర్డీవో రామ్మోహనరావు



**బొబ్బిలి, ఫిబ్రవరి 05: మేజర్ న్యూస్ :** బ్రూణ హత్యలపై చట్టం కఠినంగా వ్యవహరిస్తుందని బొబ్బిలి ఆర్డీవో రామ్మోహనరావు తెలిపారు. ఈ మేరకు గురువారం ఆర్డీవో కార్యాలయంలో డివిజన్ స్థాయిలో వైద్యాధికారులు తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల సంతానం విషయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఆడ,మగ అనే విషయం లో లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరమని విషయం ప్రజలకి అవగాహన కలిగించేందుకు కృషి చేయాలని కోరారు. దీనిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గైనకాలజిస్ట్ సంతోషి కుమారి, చిన్న పిల్లల వైద్యులు మరడ సంధ్య, ఎస్ఐ రమేష్, ఐసిడిఎస్ సూపర్ వైజర్ సుబ్బలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ అభివృద్ధి లక్ష్యంగా వైసీపీ కమిటీ పాటుపడాలి



**గుర్ల ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్ :** పార్టీ అభివృద్ధి లక్ష్యంగా వైసీపీ కమిటీ పాటుపడాలని మండల పార్టీ అధ్యక్షులు పొట్నూరు సన్యాసినాయుడు కోరారు. గురువారం చోడవరం గ్రామంలో మన పార్టీ మన కుటుంబం కార్యక్రమంలో భాగంగా కమిటీలు నియామకంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా అభివృద్ధి కార్యక్రమాలు అందించే జగన్ ప్రభుత్వం పట్ల ప్రజలకు విశ్వాసం ఉందన్నారు. అదే స్ఫూర్తితో వైసిపి కమిటీ కార్యకర్తలు అంతా స్థానిక ఎన్నికలు రానున్న శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని ఇప్పటి నుంచే కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించే బాధ్యత తీసుకోవాలన్నారు.

జగన్ ప్రభుత్వం హయాలో ప్రజలకు జరిగే మేలును కూడా వివరించాలని సూచించారు. కష్టపడే ప్రతి కమిటీ సభ్యులకు రానున్న రోజుల్లో గుర్తింపు ఉంటుందని వివరించారు. శాసనమండలి విపక్షత నేత,రాష్ట్ర మాజీ మంత్రివర్యుల బొత్స సత్యనారాయణ ఆదేశాలు,జడ్పీ చైర్మన్ జిల్లా పార్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గ్రామ కమిటీలుడ అనుబంధం విభాగాల కమిటీలు నియామకం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జి బోళ్ల మణి,మండల పార్టీ ఉపాధ్యక్షులు అట్టాడ అప్పలరాజు,గ్రామ పార్టీ పెద్దలు,యూత్ తదితరు పాల్గొన్నారు

## బత్తిన మెహన్‌కు అభినందనల వెల్లువ



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పార్వతీపురంమన్యం జిల్లా ఆల్ ఇండియా దళిత రైట్స్ ఫారం జిల్లా అధ్యక్షులు బత్తిన మోహన్ కు భారత జాతీయ కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం కల్పించిన సందర్భంగా పలువురు దళిత సంఘ నాయకులు సన్మానించి అభినందనలు తెలియజేశారు. పార్వతీపురం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా ఉంటూ మరోవైపు దళిత సంఘ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ దళితుల సమస్యల పట్ల నిత్యము పోరాటం చేస్తున్న బత్తిన మోహన్‌కు అరకు పార్లమెంట్ కోఆర్డినేటర్‌గా బాధ్యతలు అప్పగించడం పట్ల పాలకొండ ప్రాంతంలో చుట్టుపక్కల ఉన్నటువంటి దళిత సంఘ నాయకులు మరియు దళిత యువసేన సభ్యులు పలు గ్రామాల యువజన సంఘాలు శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందించారు కార్యక్రమంలో దళిత సంఘ నాయకులు యమ్మల సతీష్, గురుబెల్లి రవికుమార్, భోగి విశ్వేశ్వరరావు, రాయి రామకృష్ణ,తలియా ఆనంద్ పాల్, దళిత యువసేన నాయకులు పొట్నూరు రమేష్, నల్లబారిక సురేష్,తిర్లంగి సుధాకర్, తందర వెంకట్, కరజాడ ప్రసాద్, అనిల్ పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకుందాం రండి

**– పార్వతీపురం నియోజకవర్గం ఇంచార్జ్ బత్తిన మోహన్**



**సీతానగరం ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్ :** మండలం చినబోగిలి గ్రామంలో బచావో సంగ్రహ కార్యక్రమం నిర్వహించారు. ఈమేరకు పార్వతీపురం నియోజకవర్గం ఇంచార్జ్ బత్తిన మోహన్ మాట్లాడుతూ మహాత్మా గాంధీజీ ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకునేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఉపాధి హామీ చట్టంలో మహాత్మా గాంధీజీ పేరును తొలగించడం , ఉపాధి హామీ చట్టానికి వీబీ జీ రాం జీ కొత్త పేరు పెట్టడం మహాత్మా గాంధీజీని అవమానించడమే అన్నారు ఇది దేశ ప్రజలను మనోభావాలను అవమానించడం అని అన్నారు కొత్త చట్టం ద్వారా ఉపాధి హామీ వేతన దారులకు తీవ్ర నష్టం కలుగుతుందని తెలిపారు ఉపాధి హామీ చట్టం నిధులు కేంద్రమే పూర్తిస్థాయిలో భరించాలని రాష్ట్ర ప్రభుత్వాలకు లింకు పెట్టకూడదని ప్రతి వేతనదారుడు కి 400 రూపాయలు అందజేయాలని గ్రామస్థాయిలో కచ్చితంగా పని కల్పించాలని తెలిపారు ఉపాధ హామీ పరిరక్షణ యాత్ర ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి వైస్ షర్మిల రెడ్డి చేస్తున్నట్లు త్వరలో పార్వతిపురం మన్యం జిల్లాకు యాత్రతో వస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీతానగరం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జాగాన భాస్కరరావు, మండల కాంగ్రెస్ పార్టీ పిట్టల సత్యనారాయణ, పార్వతీపురం మన్యం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తీళ్ల గౌరీ శంకరరావు, పట్ల సింగు రవికుమార్, గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రశంసా పత్రాలు అందుకున్న పంచాయతీ కార్యదర్శులు

**– ప్రశంసా పత్రాలు అందజేసిన పి ఆర్ అండ్ ఆర్డీ కమీషనర్ కృష్ణతేజ**

**– భార్గవ్ కుమార్, రాజేష్ కుమార్, సౌజన్య, వెంకటలక్ష్మిలు**

**– శతశాతం ఇంటి పన్ను బకాయిలు వసూలు చేసిన భార్గవ్ కుమార్**



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్ :** గ్రామ పంచాయతీల అభివృద్ధితో పాటు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలు సాధించిన పలువురు గ్రామ పంచాయతీ కార్యదర్శులు రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖమిషనర్ మైలవరపు కృష్ణతేజ చేతుల మీదుగా గురువారం ప్రశంసా పత్రాలను అందుకున్నారు. రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ మైలవ రపు కృష్ణతేజ డిప్యూటీ ఎంపీ డీవోలు, పంచాయతీ కార్యదర్శుల తో సమీక్ష సమావేశం నిర్వహించిన అనంతరం విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పంచాయతీ కార్యదర్శు లకు ప్రశంసా పత్రాలను అందజేశారు. మండల పరిధిలోని మరుపెంట గ్రామ పంచాయతీ కార్యదర్శి మరడాన భార్గవ్ కుమార్ శత శాతం ఇంటి పన్నులు బకాయి లు వసూలు చేసిన నేపథ్యంలో రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణతేజ అభినందిం చడంతో పాటు ప్రశంసా పత్రమును అందజేశారు. ఇదే స్ఫూర్తితో ప్రభు త్వం నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి మరడాన భార్గవ్ కుమార్‌కు సూచించారు. అదే విధంగా గ్రామ పంచాయతీల్లో ప్రభుత్వ కార్యక్రమాలను పగడ్బందీగా అమలు చేయ డంతో పాటు లక్ష్యాలను సాధించడంలో తమదైన ప్రతిభ కనబ రిచిన సుంకి గ్రామ పంచాయతీ కార్యదర్శి పి.రాజేష్ కుమార్, వల్లరిగుడబ గ్రామ పంచాయతీ కార్యదర్శి పి సౌజన్య, దళాయి వలస గ్రామ పంచాయతీ కార్యదర్శి పి.వెంకటలక్ష్మీలకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణ తేజ ప్రశంసా పత్రాలను అందజేశారు. మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులు తమ విధి నిర్వహ ణలో చక్కని ప్రతిభ కనబరిచిన నేపథ్యంలో రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణతేజ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందుకున్న నేపథ్యంలో మండల పరిషత్ అధ్యక్షులు ఉరిటి రామా రావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లితో పాటు గ్రామపంచాయతీ కార్యదర్శుల మండల సంఘ అధ్యక్షులు బంటు అప్పారావు,తిరుపతి భాస్కర రావు, రంభ శశిభూషణరావు తదితరులు అభినందనలు తెలియజేశారు.

# ముందస్తు పరీక్షలతో క్యాన్సర్ ముప్పు నివారించవచ్చు

**- అవగాహనతోనే కేన్సర్ వ్యాధికి అడ్డుకట్ట - వైద్యాధికారి డాక్టర్ ఎన్ ఎం కె తిరుమలప్రసాద్**

**- ప్రారంభ దశలో గుర్తిస్తే వైద్య సేవలతో సత్ఫలితాలు - స్క్రీనింగ్ అత్యంత ముఖ్యం.. డాక్టర్ తిరుమలప్రసాద్**



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్:** ముందస్తు పరీక్షలతో క్యాన్సర్ ముప్పు నివారించవచ్చుని...అదే విధంగా క్యాన్సర్ వ్యాధి నేడు ప్రపంచంలో అత్యంత సవాళ్లతో కూడిన వ్యాధులలో ఒకటని...వైద్య పురోగతిలో చికిత్స ఎంపికలను మెరుగుపరుస్తూనే ఉన్నప్పటికీ నివారణ కీలకమైన వ్యూహంగా మిగిలి పోయింది. క్యాన్సర్ వ్యాధి ప్రమాదాన్ని తగ్గించడానికి ఉత్తమ మార్గాలలో ఒకటి...ప్రస్తుతం మారిన ఆధునిక జీవనశైలి, ఆహారపు అల వాట్లు, వంశ పారంపర్య కారణాలతో క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరుగుతోందని వైద్యులు చెబుతున్నారు.వీటితోపాటు క్యాన్సర్ వ్యాధిపట్ల ప్రజల్లో సరైన అవగాహన లేకపోవ డం కారణంగా మరింత ప్రమాద కరంగా పరిణ మిస్తోంది.కేన్సర్ ను ప్రాథమిక దశలోనే గుర్తిస్తే రేడియే షన్, కిమోథెరపీ ద్వారా చాలా వరకు విస్తరించకుండా నివారించే అవకాశం ఉందని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. అయితే కేన్సర్ర్ పై ప్రజల్లో చైత న్యం రాకపోవడం ప్రాణాపాయ పరిస్థితుల్లోకి నెడుతున్నదని కొన్ని సందర్భాల్లో మరణాలు కూడా జరుగుతున్నాయని గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్ వెల్లడించారు.కేన్సర్ వ్యాధి నివారణలో స్క్రీనింగ్ అత్యంత ప్రాధాన్యత వుంటుందన్నారు. నివారణకు అవకాశం ఉన్న కేన్సర్‌లు అయిన రొమ్ము కేన్సర్, సర్వికల్ క్యాన్సర్, నోటి కేన్సర్ ను ప్రారంభ దశలోనే గుర్తిం చడం ద్వారా చాలా వరకు నివారిం చవచ్చని పేర్కొన్నారు.

ఎన్‌సిడి 4.0 యాప్ ద్వారా ఆశవర్కర్‌లు, ఏఎన్ఎంల సహకారంతో అనుమానిత వ్యక్తులను గుర్తించి అందుబాటులోని ప్రివెంటివ్ అంకాలజీ యూనిట్ లకు పంపించడం ద్వారా సత్ఫలితాలు పొందే అవకాశం ఉంటుందని డాక్టర్ తిరుమలప్రసాద్ పేర్కొన్నారు.కేన్సర్ వ్యాధి పట్ల గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణాలలో పెద్ద అవగాహన లేకపోవడంతో క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయన్నారు.ఇందుకు ప్రధాన కారణం పొగాకు నమలడం, ధూమ పానం ,ఆల్కహాల్ కు దూరంగా ఉండకపోవడమే ప్రధాన కారణమని చెప్పారు. ప్రతి ఒక్కరు మంచి ఆహారం తీసుకోవాలన్నారు. క్రమం తప్పకుండా కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం ద్వారా కేన్సర్‌కు దూరంగా ఉండవచ్చని తెలిపారు. ముఖ్యంగా కొన్ని రకాల ఆహారాలు శరీరమును కేన్సర్ నుండి రక్షించ డంలో సహాయపడే శక్తివంతమైన పోషకాలు కలిగి ఉంటాయని పేర్కొన్నారు. ఈ ఆహారాలను రోజువారి భోజనంలో చేర్చుకోవడం ద్వారా కేన్సర్ బారి నుండి రక్షించుకోవడంతో పాటు మొత్తం ఆరోగ్యాన్ని పెంచుకోవచ్చని వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్ తెలిపారు.

# పాలకొండ వృద్ధాశ్రమంలో ఘనంగా మెగా వైద్య శిబిరం

**– 350 మందికి ఉచిత పరీక్షలు**



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ పట్టణంలోని బాలగోపాల లక్ష్మీ నరసమ్మ వృద్ధాశ్రమంలో గురువారం భారీ వైద్య శిబిరం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఎన్. ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు, జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు సహకారంతో 'మల్టీ స్పెషాలిటీ కంప్రెసివ్ జెరియాట్రిక్ అసెస్మెంట్' పేరిట ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా డి.సి.హెచ్ డాక్టర్ జి.నాగభూషణరావు, ఎన్.సి.డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి.జగన్మోహనరావు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 350 మంది వృద్ధులకు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ శిబిరంలో పాలకొండ ఏరియా ఆసుపత్రికి చెందిన నిపుణులైన వైద్య బృందం సేవలందించింది. డాక్టర్ ఎస్. రాజీవ్, గైనకాలజిస్ట్ డాక్టర్ ఆర్. భారతి, డెంటల్ వైద్యులు డాక్టర్ ఎం. లోకేశ్వర రెడ్డి, ఇ.ఎన్.టి నిపుణులు డాక్టర్ పి.రాజేశ్వరరావు, ఆప్తమాలజిస్ట్ డాక్టర్ ఎన్. లక్ష్మణరావు తదితరులు రోగులను పరీక్షించారు.

వీరితో పాటు సైక్రియాటిస్ట్ కె. కృష్ణారావు, ల్యాబ్ టెక్నీషియన్ పి. సుబ్రమణ్యం, స్టాఫ్ నర్స్ మాధవి మరియు స్థానిక యు.పి.హెచ్.సి మెడికల్ ఆఫీసర్, సిబ్బంది తమ సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమం నిర్వాహకులు ఎన్.శ్రీనివాసరావుతో పాటు హర్షవెల్లి సేవా సంస్థ ప్రతినిధులు చురుగ్గా పాల్గొన్నారు. సంస్థ అధ్యక్షులు ఎన్.సుధాకర్, ఉపాధ్యక్షులు జె.రమణ, సంయుక్త కార్యదర్శి టి.సింహాచలం, పలువురు ఎం.ఎల్.హెచ్.పిలు, హెల్త్ అసిస్టెంట్లు మరియు ఆశా వర్కర్లు పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు. వృద్ధుల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం మరియు స్వచ్ఛంద సంస్థలు కలిసి ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని స్థానికులు కొనియాడారు.

# ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో రైతులు పంటలు పండించాలి

**– రావుపల్లి పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేష్ – ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించిన డిపిఎం ప్రవీణ్**

**– సర్పంచ్ బొంతాడ మహేష్ ఆధ్వర్యంలో ర్యాలీ**





**గరుగుబిల్లి, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్ :** ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో పంటలు పండిస్తే అధిక దిగు బడులు సాధించవచ్చని మండల పరిధిలోని రావుపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు(మహేష్) అన్నారు.మండల పరిధిలోని రావుపల్లి గ్రామంలో గురువారం ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించేం దుకు గ్రామంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్) జిల్లా ప్రకృతి వ్యవసా యం అడిషనల్ డీపీఎం ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం యొక్క ఆవశ్యకతను తెలియజేసేందుకు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ర్యాలీ నిర్వహిం చారు.అదే విధంగా ప్రకృతి వ్యవ సాయం చేసేందుకు గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో రైతులు ముందుకు రావాలని గ్రామపంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేష్ కోరారు. అనంతరం జరిగిన సమా వేశంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్) మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో రైతులు పంటలు పండించి భూమిని పరిరక్షిం చుకోవాలని పేర్కొన్నారు.ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయంకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందని తెలిపారు.జిల్లా ప్రకృతి వ్యవసా యం అడిషనల్ డీపీఎం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గ్రామం నుంచి ప్రకృతి వ్యవసాయం చేసేం దుకు అధిక సంఖ్యలో రైతులు ముందుకు రావాలని పేర్కొన్నారు. వచ్చే ఖరీఫ్ సీజన్ కు ముందుగానే ప్రణాళికలు తయారు చేసుకోవాలని ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి సూచించారు.అనంతరం గ్రామంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతు లకు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో బొబ్బిలి శంకర్రావు, ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకులు మర్రాపు శంకర్రావు,మాస్టర్ ట్రైనర్ శ్రీరాములునాయుడు, ఐ సి ఆర్ పిలు అపర్ణ,పార్వతి, సరస్వతి, రామలక్ష్మి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రత,ఆరోగ్యం నినాదంతో ఫ్యామిలీ "ముస్తాబు"

**– కుటుంబ"ముస్తాబు"విజయవంతంపై వెలుగు అధికారులు కృషి – "మస్తాబు"పై డిఆర్‌డిఏ పిడిఎం సుధారాణి సూచనలు**
**– ఏపిఎం పెదిరెడ్ల అప్పల నాయుడు ఆధ్వర్యంలో ర్యాలీలు – ఫ్యామిలీ"ముస్తాబు"పై గ్రామాల్లో డ్వాక్రా మహిళలు అవగాహన**



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్ :** పరిశుభ్రత ఆరోగ్యం.. ఆరోగ్యమే ఆనందం...అందరి ఆరోగ్యం దేశ సౌభాగ్యం నినాదంతో మండల వెలుగు అధికారులు గ్రామ పంచాయతీల పరిధిలో ఫ్యామిలీ ముస్తాబు కార్యక్రమమును విజయ వంతం చేసేందుకు ప్రత్యేక దృష్టి సారించారు. ఈనేపథ్యంలో గ్రామ పంచాయతీ పరిధిలోని వివోఏలు, డ్వాక్రా మహిళల సహకారంతో ఫ్యామిలీ ముస్తాబు కార్యక్రమం యొక్క ఆవశ్యకతను తెలియ జేసేందుకు ర్యాలీలు నిర్వహించడంతో పాటు ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతోందని మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పల నాయుడు వెల్లడించారు.పార్వతీ పురం మన్యం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్ ప్రభాకరరెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు ఫ్యామిలీ"ముస్తాబు" కార్యక్రమం విజయవంతంలో భాగంగా గ్రామాల్లో పెద్ద ఎత్తున ర్యాలీలతో పాటు అవగాహన సదస్సులను నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.అదే విధంగా పార్వతీపురం మన్యం జిల్లా గ్రామీణాభివృద్ధిసంస్థ(డిఆర్‌డిఏ)ప్రాజెక్టు డైరెక్టర్ ఎం.సుధారాణి సూచనలు,సలహాలు మేరకు గ్రామ పంచాయతీల పరిధిలోని వివో ఏలు,డ్వాక్రా మహిళల సహకారంతో ముస్తాబు కార్యక్రమం యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు ఆధ్వర్యంలో గ్రామ"ముస్తాబు" కార్యక్రమంపై ర్యాలీలు అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నారు.

గ్రామ పంచాయ తీల పరిధిలో గ్రామ "ముస్తాబు" కార్యక్ర మంను నిర్వహించాలని ఇటీవల జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్ ప్రభాకర్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు మండ ల కేంద్రంలో మండల కేంద్రం లో వెలుగు ఏపీఎం ఆధ్వర్యంలో ఆయా వీధులలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు మాట్లాడుతూ ముస్తాబు కార్యక్రమం యొక్క ఆవశ్యకతను తెలియజేసేందుకు ఆయా గ్రామ పంచాయతీల్లో నిర్వహించిన ర్యాలీలకు ప్రజల నుంచి మంచి స్పందన లభించిం దన్నారు.గ్రామాల్లో ముస్తాబు కార్యక్రమమును విజయవంతం చేసేందుకు తగు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. గ్రామ ముస్తా బు కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీల్లో పరిసరాల పరిశుభ్ర త,అదే విధంగా వ్యక్తిగత పరిశుభ్ర తపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఎటువంటి వ్యాధులు ప్రబలవని పేర్కొన్నారు. ఫ్యామిలీ ముస్తాబు కార్యక్రమం విజయవంతంకు క్లస్టర్ కోఆర్డినేటర్లు చందాన తిరు పతిరావు, బొంగు రామినాయుడు, వడిశాపు లక్ష్మణ రావు,తోయక చంద్రమోహన్, కోటిపల్లి మరియదాసు, కార్యాలయ సిబ్బంది ఉడమల శాంతికుమారి, కొప్పర రమేష్ తదితరులు తమ వంతు సహకారం అందిస్తున్నారని ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు వెల్లడించారు.

# ధన్యవాదములు సీఎం సార్



**పాలకొండ, మేజర్ న్యూస్ :** ప్రతి నియోజకవర్గంలో ఒక బీసీ రెసిడెన్షియల్ స్కూల్ పెట్టే విధంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిపాదించారని, కావున ముఖ్యమంత్రివర్యులుకి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కి జాతీయ బీసీ ప్రజా సంక్షేమ సంఘం తరపున ధన్యవాదాలు తెలియజేశారు. బీసీ రెసిడెన్షియల్ స్కూల్స్ వేగంగా అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటారని కోరుకుంటున్నాము అలాగే ఎలక్షన్ల హామీలో భాగంగా బీసీ సోదరులకు 50 సంవత్సరాలు పెన్షన్ ఇచ్చేటట్లు చర్యలు తీసుకోవాలని మరియు స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం ఉండేటట్లు నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు గురుబిల్లి చంద్రశేఖర్ నాయుడు, ప్రధాన కార్యదర్శి కనపాక ధనుంజయ పాలకొండ నియోజకవర్గ అధ్యక్షులు గురుబిల్లి దిలీప్ కుమార్ ప్రధాన కార్యదర్శి సాసపు తిరుపతిరావు, బీసీ సోదరులు వారాడా శశి బాబు రణస్థలం చంద్రశేఖర్ గంగరాజు మహేష్ శివ పాల్గొన్నారు.

# గ్రామాల్లో నాటు సారా విక్రయిస్తే కఠిన చర్యలు

- నాటు సారా నిర్మూలనపై అవగాహన సదస్సు
- అనధికార మద్యం విక్రయాలపై సమాచారం అందించాలి
- సీతానగరం ఎక్సైజ్ సిఐ డి.పద్మావతి



**సీతానగరం, ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్ :** గ్రామాల్లో నాటు సారా తయారు చేయడంతో పాటు రవాణా చేయడం మరియు విక్రయించడం చట్టరీత్యా నేరమని సీతానగరం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి పద్మావతి అన్నారు. ఈ మేరకు మండల పరిధి లోని నిడగల్లు గ్రామంలో గురువారం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నాటు సారా నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా జరిగిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ నాటు సారా సేవించడం వలన జరిగే అనర్థాలపై ప్రజలకు క్లుప్తంగా వివరించారు. ఈమేరకు గ్రామాల్లో నాట్ సారా తయారు చేయడం రవాణా చేయడం మరియు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా గ్రామాల్లో ఎక్కడైనా అనధికారికంగా నాటుసార మరియు మద్యం విక్ర యాలు చేపడితే సమాచారం అందించాలని గ్రామాల్లో నాటు సారా మరియు మద్యం విక్రయాలు చేపడితే టోల్ ఫ్రీ నెంబర్ 14405 లేదా 9440902373 మొబైల్ నెంబర్‌కు సమాచారం అందించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఎస్సై ఎండి షరీఫ్. సిబ్బంది పాల్గొన్నారు.

# మట్టి నమూనాలు సేకరణ

**జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రబంధకులు (డిపిఎం)**
**యం.శ్రావణ్ కుమార్ నాయుడు**



**బలిచి పేట ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్ :** నేషనల్ మిషన్ నేచురల్ ఫార్మింగ్‌లో బాగంగా బలిజిపేట మండలం పలగర గ్రామంలో మండల వ్యవసాయ అధికారి శివ గణేష్ ఆధ్వర్యం లో రైతు గౌర్నాయుడు క్షేత్రంలో మట్టి నమూనా సేకరణ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో 1064 మంది రైతుల యొక్క పొలాలలో మట్టి నమూనాలు సేకరించి భూసార పరీక్ష చేయించడం జరుగుతుందన్నారు. పొలంలో మట్టిని సేకరించి ల్యాబ్‌కి పంపించటం జరుగుతుందని దీనిని బట్టి పొలం యొక్క స్థితి గతులు తేలుసుకోవచ్చున్నారు. భూమిలో సేంద్రీయ కర్బన్ శాతం మోతాదు, పోషక లోపాలు ఏమైనా ఉన్నాయా అనేది ఈ భూసార పరీక్ష ద్వారా ద్వారా తెలుసుకోవచ్చున్నారు. ఈ విధంగా చేయడం వలన లోపాలను గుర్తించి, నివారణ చర్యలు తీసుకోవడానికి అవకాశం కలుగుతుందని పెట్టుబడులు తగ్గి దిగుబడును పెరగడానికి ఆస్కారం కలుగుతుందన్నారు. ప్రకృతి వ్యవసాయం చేయటం ద్వారా భూమిలో సూక్ష్మ జీవులు అభివృద్ధి చెందుతాయని, భూమి లో సేంద్రీయ కర్బన శాతం పెరిగి మంచి దిగుబడులు సాధించడం జరుగుతుందన్నారు. ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులు పండించడం వల్ల ఉత్పత్తిదారులకు వినియోగదారులకు బహుళ ప్రయోజనాలు కలుగుతాయి న్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రకృతి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అందరు రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించడం జరిగినది. కార్య క్రమంలో ఎన్ఎఫ్ఏలు తిరుపతి, లక్ష్మి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబాలు అభివృద్ధి చెందే విధంగా ప్రణాళికలు రూపొందించాలి

**– వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు వెల్లడి – సిసిలు తిరుపతిరావు, రామినాయుడు, లక్ష్మణరావు, చంద్రమోహన్, మరియదాసు**





**గరుగుబిల్లి, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్ :** స్వయం సహాయక సంఘాల మహిళలతో పాటు వ్యక్తులు మరియు గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధికి ఉద్దేశించిన ఒక ప్రణాళిక బద్ధమైన కార్యక్రమం ఎం సీ ఎల్ ఎఫ్ విజన్ బిల్డింగ్ 3 కార్యక్రమని మండల వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పెదిరెడ్ల అప్పలనాయుడు అన్నారు. మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో నాలుగు రోజులు పాటు వివోఏ లు, వివో ఓబిలు, ఎంఎస్ఓబిలకు ఎంసీ ఎల్ఎఫ్ విజన్ బిల్డింగ్3పై నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో భాగంగా వెలుగు ఏపిఎం పెదరెడ్ల అప్పలనాయుడు మాట్లాడారు. డ్వాక్రా మహిళలను లక్షాధికారులను చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.

ఇందులో భాగంగా ఎంసిఎల్ఎఫ్ విజన్ బిల్డింగ్ 3పై శిక్షణ కార్యక్రమమును నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈమేరకు వెలుగు వివోఏలు వివో ఓబిలు, ఎంఎస్ ఓబిలు శిక్షణ కార్యక్రమమును సద్వినియోగం చేసుకోవాలని ఏపిఎం అప్పలనాయుడు కోరారు. ఈకార్యక్రమంలో భాగముగా చేపట్టే కార్యక్రమాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా ఈ విజన్ ఉండాలన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రతి ఒక్కరు తమ గ్రామాల పరిధిలో అమలు చేసే విధముగా ప్రణాళికలు రూపొందించాలని వివోఏలు, వివో ఓబిలు, ఎం ఎస్ ఓబిలకు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు దిశ నిర్దేశం చేశారు.నాలుగు రోజులు పాటు నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమంలో భాగంగా డ్వాక్రా మహిళలకు ఆధునిక సాంకేతి కతను అందించి రుణాల నిర్వ హణ,ఆర్థిక అవగాహన కల్పించడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచే లక్ష్యంగా వివో ఏలు,వివో ఓబిలు, ఎంఎస్ఓబిలకు ఈశిక్షణా కార్యక్రమమును నిర్వహిం చడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో కుటుంబాలు మరియు గ్రామాలు అభివృద్ధి చెందే విధంగా భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించుకోవడం జరుగు తుందన్నారు.కుటుంబంలో ప్రతి ఒక్కరు లేదా కనీసం ఒకరైన వ్యాపారిగా ఎదిగేలా ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీలు చందాన తిరుపతిరావు, బొంగు రామినాయుడు, వడిశాపు లక్ష్మణరావు, తోయక చంద్రమోహన్, కోటిపల్లి మరియదాసు, కార్యాలయ సిబ్బంది ఉడమల శాంతికుమారి, కొప్పర రమేష్, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజ్ లో రూ.41 లక్షలు నిధులు విడుదల



**ఆమదాలవలస, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీలో ప్రభుత్వం నుంచి 41 లక్షల రూపాయల నిధులు విడుదల చేసినట్లు ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజ్ శ్రీకాకుళం జిల్లాలోని ఆముదాలవలస నియోజకవర్గంకు రూ.41 లక్షలు నిధులను విడుదల చేస్తూ పరిపాలనా అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు ప్లానింగ్ డిపార్ట్మెంట్ నుంచి ఉత్తర్వులు జారీ జరిగాయి అన్నారు. ఈ నిధులు 2014--19 కాలంలో మంజూరైన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లుల చెల్లింపుల కోసం విడుదల చేసినట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధుల సమ్మేళనంతో చేపట్టిన పనులకు సంబంధించి పెండింగ్ బిల్లుల చెల్లింపుల కోసం శ్రీకాకుళం జిల్లా (ఆమదాలవలస నియోజకవర్గం)లో ఎస్ డి పి కింద చేపట్టిన పనుల పెండింగ్ బిల్లుల క్లియరెన్స్ కోసం ఈ నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. ఈ మేరకు శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ పనుల వివరాలు, ప్రస్తుత స్థితిగతులతో కూడిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపగా, వాటిని పరిశీలించిన అనంతరం ప్రభుత్వం నిధుల విడుదలకు ఆమోదం తెలిపింది. ఈ నిధుల విడుదలతో పెండింగ్ బిల్లులు చెల్లింపులు పూర్తై, గతంలో చేపట్టిన అభివృద్ధి పనులకు ఆర్థిక ఊరట కలగనుంది అని ఎమ్మెల్యే చెప్పారు. ఈ నిధుల విడుదలకు సహకరించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ధన్యవాదములు తెలియజేశారు.

## కర్రసాములో ప్రతిభ చూపిన విద్యార్థి..



**నరసన్నపేట, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పిఎంశ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఏడవ తరగతి చదువుతున్న పి. సాయి, కర్రసాము పోటీలలో జిల్లా ద్వితీయ స్థానాన్ని సాధించారు. ఈ మేరకు గురువారం పాఠశాల ఆవరణలో హెచ్ఎం పైడి వెంకట్రావు విద్యార్థికి మెమొంటో నగదు బహుమతిని అందజేశారు. రథసప్తమి సందర్భంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలలో విద్యార్థి చూపిన ప్రతిభకు నిర్వాహకులు ఈ అవార్డు అందించారని హెచ్ఎం తెలియజేశారు. 3000 రూపాయల నగదు, మెమొంటో ప్రశంసా పత్రాన్ని విద్యార్థికి అందజేశారు. ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

## నేటి నుండి వై.పి.ఎల్ 9 క్రికెట్ సంబరాలు...

### – అన్ని ఏర్పాట్లు పూర్తి చేసాం – వై. ఎం. సి. ఎ: సెక్రటరీ గొద్దు చిట్టిబాబు



**నరసన్నపేట, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** నరసన్నపేట జూనియర్ కళాశాల మైదానంలో శుక్రవారం నుండి వై పి యల్ 9 క్రికెట్ సంబరాలు మొదలవుతున్నాయి. ఈ పోటీలలో మొత్తం 48 జట్లు పాల్గొంటున్నాయి. ప్రతి సంవత్సరం శివరాత్రి రోజు నిర్వహించే డే అండ్ నైట్ క్రికెట్ టోర్నమెంట్ పోటీలకు 6, 7,8 తేదీలలో నిర్వహించే లీగ్ మ్యాచ్ల నుండి 16 క్రికెట్ టీం లను ఎంపిక చేస్తారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు మొత్తం 48 టీం లు పేర్లు నమోదు చేసుకున్నారని, వీరి నుండి 16 జట్ల ని ఎంపిక చేసి ఈనెల 15వ తేదీన మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించే డే అండ్ నైట్ క్రికెట్ పోటీలకు నిర్వహిస్తామని వై ఎంసిఏ కార్యదర్శి గొద్దు చిట్టిబాబు తెలియజేశారు. క్రికెట్ పోటీలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చిట్టిబాబు తెలియజేశారు. ఐపీఎల్ ఆర్గనైజింగ్ కమిటీ మెంబర్లుగా ఏసీ ఏ కోచ్ శ్రీనివాసరావు, శివాజీ, కిరణ్, విజయ్ వ్యవహరిస్తున్నారు. వైఎంసిఏ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ప్రజల భాగస్వామ్యంతోనే ప్రభుత్వ బడుల బలోపేతం

### – "ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం -- ఊరి బడిని కాపాడుకుందాం" గోడపత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు



**రణస్థలం, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలు పెంచి, ఊరి బడులను కాపాడాల్సిన అవసరం ఉందని పిలుపునిస్తూ "ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం -- ఊరి బడిని కాపాడుకుందాం" అనే నినాదంతో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (ఏపియుటిఎఫ్) ఆధ్వర్యంలో రూపొందించిన గోడపత్రికను ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలంటే ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ నాయకులు పాల్గొన్నారు.

## నరసన్నపేటలో సిఐఎస్ఎఫ్ వందేమాతర యాత్ర

### – స్వాగతం పలికిన జ్ఞాన జ్యోతి విద్యార్థులు





**నరసన్నపేట, జనవరి 5, మేజర్‌న్యూస్:** కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం (సిఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వందేమాతరం కోస్టల్ సైక్లో థాన్ యాత్రకు నరసన్నపేట లో ఘన స్వాగతం లభించింది. గురువారం నరసన్నపేట పట్టణంలోకి ప్రవేశించిన ఈ యాత్రకు మారుతి నగర్ జంక్షన్ వద్ద శ్రీ జ్ఞాన జ్యోతి పాఠశాల విద్యార్థులు ఘనస్వాగతం పలికారు. వారికి సంఘీభావం తెలుపుతూ భారత మాతకి జై అంటూ నినాదాలు చేశారు. యాజమాన్య సభ్యులు భాస్కరరావు, రామారావు, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మాజీ సైనికు ఉద్యోగులు, ఎన్సీసీ విద్యార్థులు వివిధ కళాశాలల విద్యార్థులు కూడా స్వాగత కార్యక్రమంలో పాల్గొన్నారు. వందేమాతర గీతం 150 ఏళ్లు పూర్తి చేసిన సందర్భంగా ఈ యాత్రను చేపడుతున్నామని డీఐజీ రాఘవేంద్ర కుమార్ తెలిపారు. రాష్ట్రంలో 9 సముద్ర తీర ప్రాంతాల మీదుగా 6,500 కిలోమీటర్లు యాత్ర చేపడుతున్నామన్నారు. నరసన్నపేట ఎస్సై గణేష్ ఆధ్వర్యంలో పోలీసులు ట్రాఫిక్ భద్రత ఏర్పాట్లు చేశారు.

## మండలంలో పలువుర్ని పరామర్శించిన సిరిపురం



**కొత్తూరు, ఫిబ్రవరి 05, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజ కవర్గం కొత్తూరు మండలంలో గురువారం భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు సిరిపురం తెజేశ్వరరావు సుడిగాలి పర్యటన జరిపి పలువుర్ని పరామర్శించారు. మెట్టూరు గ్రామంలో కిల్లి అప్పన్న, పప్పు అన్నపూర్ణమ్మా, ఇటీవల మృతి చెందడం తో ఆయా కుటుంబస్తులను పరామర్శించారు. వారికి తన ప్రఘాడ సానుభూతి తెలియజేశారు. అదేవిధంగా జోగిపాడు లో కాగితపల్లి అమ్మాయమ్మ మదనాపురం లో కొంచాడ వరాలమ్మ మృతి చెందడం తో వారి కుటుంబస్తులను కలసిసానుభూతీ వ్యక్తం చేశారు ఆకుల తంపర లో కుంచాల నారాయణమూర్తి, కొత్తూరు లో పి చిన్నమ్మి , సోమరాజపురం లో వాన వరహాలమ్మా మృతి చెందారు. మృతుల ఆత్మకు శాంతి కలగాలని సిరిపురం ప్రార్ధించారు. కొత్తూరు మండల బీజేపి నాయకులతో కలసి బీజేపి జిల్లా అధ్యక్షులు సిరిపురం పరమర్శించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు బూరాడ భాస్కారరావు , జిల్లా కార్యదర్శి కాపల దమయంతి, పూర్వపు జిల్లా కార్యదర్శి వలు రౌతు ప్రసాదరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు సి హెచ్ నరసింహామూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# 12న కార్మికులు విధులు బహిష్కరణ

### – పర్యాటక కేంద్రాల మూసివేత




**అరకులోయ, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని,కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలన్న డిమాండ్లతో ఈనెల 12వ తేదీన సమ్మె చేపడుతున్న కార్మికులు విధులు బహిష్కరిస్తున్నట్టు ఐ టి డి ఏ వర్కర్స్ యూనియన్ అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి దాడి. రాజు, సిఐటియు అల్లూరి జిల్లా ఉపాధ్యక్షుడు జె.భగత్ రాం తెలిపారు. కార్మిక,రైతు సంఘాలూ సంయుక్తంగా దేశవ్యాప్తంగా తలపెట్టిన సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ కార్మికులు గురువారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ టి డి ఏ వర్కర్స్ యూనియన్, సిఐటియు నాయకులు దాడి. రాజు,జె.భగత్ రాం మాట్లాడుతూ కార్మికులందరూ సమ్మెలో పాల్గొంటున్న దృష్ట్యా పర్యాటక కేంద్రాలు మూతబడతాయన్నారు. సమ్మె కారణంగా విధులకు హాజరు కాబోమని, పర్యాటక సందర్శిత ప్రాంతాల తలుపులు తెరవబోమని వారు తెలిపారు. ఈ మేరకు అల్లూరి జిల్లా యూనిట్ మేనేజర్లకు సమ్మె నోటీసు ఇచ్చినట్టు వారు చెప్పారు. సమ్మె ప్రచార ప్రారంభ కార్యక్రమానికి ముందు సిఐటియు ఆధ్వర్యంలో పద్మాపురం ఉద్యానవన కేంద్రం,గిరిజన సంస్కృతి మ్యూజియం,కొత్తవలస హెచ్ ఎన్ టి సి,చాపరాయి జలపాతం కార్మికులతో సమావేశమై పలు అంశాలను యూనియన్ నాయకులు చర్చించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జగ్గారావు,శ్రీరామ్,వంతల. రాజు,బృంద,ప్రశాంత్, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# చోడమాశీబిక అమ్మవారి నూతన ఆలయ కమిటీ ఏర్పాటు



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 6, మేజర్ న్యూస్:** చోడమాంభిక అమ్మవారి ఆలయ నూతన కమిటీ ని నియమించడం జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్ గా కాకి నూకరాజు ని, కోశాధికారి గా గెద్దాడ నూకరాజు, వైస్ చైర్మన్‌గా అనసూరి శ్రీనివాసరావు,కో కోశాధికారి వాడిశెల నాగేశ్వర్రావు లను నియమించినట్టు పంచాయతీ పాలక వర్గం తీర్మాణించడం జరిగింది.సదరు కార్యక్రమం లో సర్పంచ్ గండిబోయిన వెంకట్, గ్రామ పెద్దలు వాడిసెల పెద్ద అప్పారావు, టి సి ఎస్ ప్రెసిడెంట్ గండిబోయిన అప్పారావు,ఇల్లా లోకనాధం, గెద్దాడ మాణిక్యం, వార్డు మెంబెర్ కాకి అప్పారావు, కాకి అవతారం, కాకి సోమునాయుడు, కాకి రమణలు పాల్గొన్నారు.

# పాల్తేరు గ్రామంలో పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ



**పాయకరావుపేట, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** మండలంలోని పాల్తేరు గ్రామంలో పాయకరావుపేట తాసిల్దార్ మహేశ్వరరావు ఆధ్వర్యంలో రైతులకు రాజముద్ర కలిగిన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు,రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పల్లా విలియం కేరి, టిడిపి మండల అధ్యక్షుడు చించలపు పద్దు, పాయకరావుపేట పిఎసిఎస్ చైర్మన్ దేవవరపు రాజబాబు,జనసేన నాయకులు తోట నగేష్, టిడిపి ప్రధాన కార్యదర్శి బొంది కాశీ విశ్వనాథ్, మజ్జురి నారాయణరావు,మండల తెలుగు యువత అధ్యక్షుడు గొల్లపల్లి నాగు,కూటమి నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ ప్రారంభోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



**మునగపాక, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** మండలంలో తోటాడ పంచాయతీ పరిధి త్రిమూర్తుల ఆలయం సమీపంలో పునర్నిర్మించిన శ్రీ మరిడిమాంబ ఆలయం ప్రారంభోత్సవానికి సిద్ధమైంది.ఈ మేరకు తోటాడ,గవర్ల అనకాపల్లి గ్రామాల కమిటీ ప్రతినిధులు ఆలయం వద్ద ప్రారంభోత్సవ వేడుక బ్రోచర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 22 న జరిగే ఈ వేడుకను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శాస్త్రోక్తంగా పూజల నిర్వహన, ఊరేగింపు, హోమాలు ఉంటాయని తెలిపారు. ఆలయ నిర్మాణానికి ఇతోధికంగా సాయం అందించిన వారందరికీ ఆహ్వాన పత్రికను పంపుతున్నామని తెలియజేసారు. రెండు గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనేలా వేడుకలు జరుగుతాయని చెప్పారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని అనంతరం అన్న సమారాధనలో పాల్గొని ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

# గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా

## : సిపిఎం

**అచ్చుతాపురం, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** ఉపాధి హామీ చట్టాన్ని మార్చొద్దని అచ్చుతాపురం తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి ఉప తహసిల్దార్ వారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులుకే రామ సదాశివరావు, అచ్చుతాపురం కన్వీనర్ ఆర్ రాము మాట్లాడుతూ వ్యవసాయ కూలీలకు ఉపాధి పనులు తగ్గేలా కేంద్ర బడ్జెట్ కేటాయింపులున్నాయని. కేంద్ర ప్రభుత్వం ఏడాదికి 125 పని దినాలు కల్పిస్తామని చెప్పి, వంద రోజులు పనికి సరిపడా నిధులు కేటాయించలేదని125 రోజులు పని కల్పించాలంటే లక్ష 30 వేల కోట్లకు పైగా కేటాయించాలి. కానీ 90 వేల కోట్లు కేటాయించింది. కొత్తగా తీసుకొచ్చిన విబిజి రామ్ జి పథకం ప్రకారం ఈ కేటాయింపుల్లో 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం తన వాటా కింద ఖర్చు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం తన వాటా ప్రకారం నిధులు ఖర్చు చేయకపోతే కేంద్ర ప్రభుత్వం తన వాటా కింద ఇవ్వాల్సిన 60 శాతం నిధులు విడుదల చేయదు. దీంతో కూలీలకు పని దినాలు తగ్గడంతో పాటు పనిచేసిన రోజులకు కూలి అందని పరిస్థితి ఏర్పడుతుంది. కేంద్రం కేటాయింపులు ప్రకారం రూ. 6,300 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించాలి. ఉపాధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం ఖర్చులు తగ్గిస్తే, కేంద్రం నుంచి రావాల్సిన నిధులు నిలిచిపోనున్నాయి. కూలీలకు తీవ్ర నష్టం కలిగించే విబిజి రామ్ జి పథకాన్ని రద్దుచేసి, కూలీలకు మేలుచేసే గతంలో ఉన్న మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి. కూలీల అవసరాలకు సరిపడా పనులు కల్పించేలా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు కర్రీ అప్పారావు మండల కమిటీ ఉపాధి కూలీలు మడగల కాసుబాబు, బత్తిన తాతయ్య ,కర్రి వీరు నాయుడు, కదారి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఆహారం పంపిణీ



**పాయకరావుపేట, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** సరస్వతీ విద్యా సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన కార్యక్రమం అందరి అభిమానం పొందుతుంది.తుని ఏరియా ఆసుపత్రిలో రోగులకు కంటి వైద్యులు దాసరి సాయి పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా గురువారం ఆహారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు గొర్రెల శివరామకృష్ణ మాట్లాడుతూ తాను చేస్తున్న నిత్యాన్నదాన కార్యక్రమానికి డెక్కన్ ఫైన్ కెమికల్స్ పరిశ్రమ యాజమాన్యం చేయూతనిచ్చిందని తెలిపారు.ప్రతినెలా 250 కేజీల బియ్యం, 20 కేజీల కందిపప్పు, 20 లీటర్ల ఆయిల్ సంస్థకు అందిస్తున్నట్లు తెలిపారు.

## తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ప్రజా దర్బార్‌లో పాల్గొనండి

– ఎలమంచిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ప్రగడ రాజు



అచ్చుతాపురం ఫిబ్రవరి 6 మేజర్ న్యూస్..శుక్రవారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు యలమంచిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు ,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లాలం భవాని భాస్కర్ పాల్గొని కార్యకర్తల సమస్యలపై మరియు ప్రజా సమస్యలు కోసం ప్రజా దర్బార్ నిర్వహించబడును. అని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అంతా పాల్గొని సమస్యలు తెలియపరచాలని ఎలమంచిలి నియోజకవర్గం యువ నాయకుడు ప్రగడ రాజు ఓ ప్రకటన ద్వారా తెలిపారు.

# మహిళల ఆరోగ్యమే ధ్యేయంగా ప్రభుత్వ పాలన

– ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి – దేవరాపల్లిలో ఉజ్వల ఉచిత గ్యాస్ కనెక్షన్ పంపిణీ





**దేవరాపల్లి, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** మహిళల ఆరోగ్యమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి అన్నారు. మండల కేంద్రంలోని రైవాడ అతిథి గృహం వద్ద గురువారం మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు అధ్యక్షతన ప్రధానమంత్రి ఉజ్వల యోజన మూడవ విడత ఉచిత గ్యాస్ కలెక్షన్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన అప్పులు తీర్చుతూ సంక్షేమ పథకాలను అమలు చేయడంలో వెనకాడ లేదన్నారు. మహిళల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం పథకం, ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్ల పంపిణీ తదితర పథకాలు కొనసాగుతున్నాయన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఉజ్వల గ్యాస్ కనెక్షన్ ఉచితంగా అందజేస్తామన్నారు. మండలంలో 632 మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోగా 566 గ్యాస్ కనెక్షన్ లు మంజూరయ్యాయని, త్వరలో మిగిలిన వారికి కూడా అందజేయనున్నట్లు ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారును తిరుపతి భాస్కరరావుతో సహా పలువురు సత్కరించారు. అనంతరం దేవరాపల్లికి చెందిన అనిమిరెడ్డి మల్లికకు వెలుగు ద్వారా ఎగ్ మార్ట్ సెంటర్ మంజూరు కావడంతో ఆ పథకాన్ని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కె వి ఎల్ ఎన్ మూర్తి, తహసిల్దార్ పి. లక్ష్మీదేవి, ఎంపీడీవో ఎం వి సువర్ణరాజు, ఏపీఎం ఎస్. ప్రభాకరరావు, సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, మండల టిడిపి అధ్యక్ష, కార్యదర్శులు పెద్దాడ వెంకటరమణ, దొగ్గ దేముడు నాయుడు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు గొర్రుపోటు రామ్మూర్తి నాయుడు, పిఎసిఎస్ అధ్యక్షులు పూడి సత్యరావు, మాజీ అధ్యక్ష, కార్యదర్శులు బండారు రామారావు, శరఖాన సూర్యనారాయణ, సోమిరెడ్డి గోవింద, కొరుప్రోలు రామలింగస్వామి, చల్లా తాతయ్యలు, గుల్లిపల్లి అర్జునరావు,గంధం జగన్, కడిమి నాగేశ్వరరావు, అల్లు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన యువతకు ఉచిత ఆన్ లైన్ శిక్షణ



**అరకులోయ, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** నిరుద్యోగ గిరిజన యువత పెడదారి పట్టకుండా ఉండేందుకు ఉపాధి మార్గం చూపుతున్నట్లు అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ అమిత్ బర్దర్ తెలిపారు.స్థానిక అక్షయ్ ఇన్ ప్రైవేటు అతిథి గృహంలో ఉచిత ఆన్ లైన్ శిక్షణ కార్యక్రమం పై గిరిజన యువతతో ఆయన ప్రత్యేకంగా గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అల్లూరి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ అమిత్ బర్దర్ మాట్లాడుతూ ఉన్నత విద్యాభ్యాసం చేసి ఖాళీగా ఇళ్లల్లో ఉండే యువకులకు జీవనోపాధి కల్పించేందుకు చర్యలు చేపట్టామన్నారు.అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కాకినాడ ప్రముఖ శ్యామ్ ఇన్‌స్టిట్యూట్ సహకారంతో గిరిజన యువతకు ఉచితంగా ఆన్‌లైన్ కోచింగ్ ఇవ్వనున్నట్లు ఆయన చెప్పారు.అరకులోయ మండల పరిధిలోని గిరిజన యువతకు వివిధరకాల పోటీ పరీక్షలకు ఉపయోగపడే విధంగా ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు.గిరిజన యువతలో విద్యా అవగాహన పెంపొందించి పోటీ పరీక్షల్లో విజయం సాధించే అవకాశాలను మెరుగు పరచడం, సమాజంలో మెరుగైన భవిష్యత్తును నిర్మించుకోవడానికి దోహదపడే లక్ష్యంతో ఈ ఆన్లైన్ శిక్షణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు. ఈ ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ ద్వారా గిరిజన ప్రాంతాల్లోని యువతకు నాణ్యమైన విద్యా సౌకర్యాలు,నిపుణులైన బోధన,పరీక్షా సన్నద్ధత వంటివి అందుబాటులోకి వస్తాయన్నారు.కాకినాడకు చెందిన ప్రముఖ శ్యామ్ ఇన్‌స్టిట్యూట్ గిరిజన యువత స్వయం జీవనోపాధి కల్పించుకునేందుకు,అన్ని రకాల పోటీ పరీక్షలకు ఉపయోగపడే ఆన్లైన్ శిక్షణ ఇచ్చేందుకు ముందుకు రావడం అభినందించదగ్గ విషయమని ఆయన పేర్కొన్నారు.గిరిజన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జీవితంలో సఫలీకృతులు కావాలని,పట్టుదలతో చదివితే సాధించలేనిది ఏమీ లేదని అల్లూరి జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ స్పష్టం చేశారు. పాడేరు డి.ఎస్.పి.అభిషేక్ మాట్లాడుతూ యువత చదువు పట్ల అనాసక్తి చూపకుండా నిత్యం చదువుతూ ఉంటే తప్పనిసరిగా విజయకేతనం వైపుకు దూసుకుపోతారన్నారు. కష్టపడి పట్టుదలతో అడుగులు ముందుకు వేస్తే ఏ లక్ష్యమైనా సుసాధ్యమేనని ఆయన పేర్కొన్నారు. కాకినాడ శ్యామ్ ఇన్‌స్టిట్యూట్ ముఖ్య కార్యనిర్వహణాధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ గిరిజన యువత పట్ల పోలీసు శాఖ చూపుతున్న వాత్సల్యానికి, అభిమానానికి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. ఇటువంటి అద్భుతమైన ప్లాట్‌ఫాంను గిరిజన యువతకు సృష్టిస్తున్న పోలీసుశాఖకు హృదయపూర్వక ధన్యవాదాలని, పోలీసులకు యువత రుణపడి ఉండాలని ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. పోలీసు ఉన్నతాధికారులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా గిరిజన యువతకు నాణ్యమైన గుణాత్మకమైన కోచింగ్‌ను అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో శ్యామ్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ సుబ్రమణ్యం,అరకులోయ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ జి. గోపాలరావు ప్రసంగిస్తూ తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్యామ్ ఇన్స్టిట్యూట్ నిర్వాహకులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈ – ఆటోలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**– పారిశుద్ధ్య కార్మికులు విధులను సక్రమంగా నిర్వర్తించాలి : జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా పంపిణీ జరిగిన ఎనిమిది ఎలక్ట్రానిక్ వాహనాలను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిశుభ్రతను పాటించాలని, ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రధానమైన పారిశుభ్రతపై అధికారులు మరియు సిబ్బంది బాధ్యత వహించి పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా పంచాయతీ అధికారి భారతి సౌజన్యను ఏ ఏ మండలాలకు వాహనాలను కేటాయించారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. కవిటి మండలం రాజపురం పంచాయతీ, కంచిలి మండలం ఎమ్ .యస్. పల్లి, ఇచ్ఛాపురం మండలం మసకాపురం, వజ్రపు కొత్తూరు మండలం పల్లిసూరు, మందస మండలం బుడారిసింగి, పలాస మండలం తర్లకోటకు ఒక్కొక్కటి చొప్పున మరియు కోటబొమ్మాళి మండలం నిమ్మాడకు రెండు వాహనాలను కలిపి మొత్తం ఎనిమిది వాహనాలను మంజూరు అయినట్లు కలెక్టరుకు ఆమె వివరించారు. తదుపరి వాహనాల పరిశుభ్రతను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, అనుభవం ఉన్న డ్రైవర్లుతో పని చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ భారతి సౌజన్య, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయొద్దు, పేదల పొట్ట కొట్టొద్దు

**- సీపీఎం నాయకుల డిమాండ్**



**దుంబ్రిగుడ, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్:** సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు, దుంబ్రిగుడ మండలం సాగర పంచాయతీ బలియాగూడ గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ను కాపాడుకోవాలని ప్రజలతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిపిఎం అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎస్. పోతురాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు లక్షల కోట్ల రుణ మాఫీ చేస్తూ పేదలపై భారాలు మోపుతోందని విమర్శించారు. ఎంజి ఎన్ఆర్ఇజిఎ చట్టం కింద కేంద్రం 90% నిధులు ఇవ్వాల్సి ఉండగా, కొత్త చట్టంలో రాష్ట్రాలపై 40% భారం మోపడం దుర్మార్గమని అన్నారు.పేదలకు ఎంతో ఉపయోగపడే ఈ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్ర పన్నుతున్నారని, భూస్వాములు, పెత్తందారుల ఒత్తిళ్లకు తలొగ్గి చట్టాన్ని కుంగదీస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే పునరాలోచించి ఉపాధి హామీ పథకాన్ని చట్టబద్ధంగా కాపాడాలని, వ్యవసాయ పనుల సమయంలో 60 రోజులు పని నిలిపివేయడం దుర్మార్గమని పేర్కొన్నారు. ప్రతి కుటుంబానికి 200 రోజుల ఉపాధి కల్పించి, రోజుకు 600 రూపాయలు వరకు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం దుంబ్రిగుడ మండల నాయకులు తామర్ల సూర్యనారాయణ, పాంగి సత్యనారాయణ, బలియాగూడ గ్రామస్తులు పాల్గొన్నారు.

# కార్యదర్శికి కమిషనర్ ప్రశంస..



**నరసన్నపేట, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం బోరిగివలస గ్రామపంచాయతీ కార్యదర్శి కె. ప్రవీణ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజ ప్రశంసించారు. గ్రామపంచాయతీలో ఐవీఆర్ఎస్ కాల్స్ నిర్వహణకు గాను, 100% చెత్త సేకరణ నిర్వహించినందుకు, పారిశుద్ధ్య నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ కనబరిచినందుకు ప్రత్యేక అభినందనలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రశంసా పత్రాన్ని బుధవారం శ్రీకాకుళంలో నిర్వహించిన కార్యక్రమంలో అందజేశారు. సర్పంచ్ జగదీశ్వరి, సర్పంచ్ ప్రతినిధి బగ్గు రమణయ్య, గ్రామస్థులు, సచివాలయ కార్యదర్శి ప్రవీణను అభినందించారు.

# పెద్ద మార్కెట్ అభివృద్ధికి చర్యలు



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం నగరం పొట్టి శ్రీరాములు పెద్ద మార్కెట్ను అభివృద్ధి చేసేందుకు పనులు ప్రారంభించారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ పెద్ద మార్కెట్ను సందర్శించి నిశితంగా పరిశీలించి, అభివృద్ధి ప్రణాళికలను మున్సిపల్ కమిషనర్ కమలాకర్, రెవెన్యూ అధికారులు, స్థానిక నాయకులు, మార్కెట్ వర్తకులు తో కలిసి సందర్శించారు. మార్కెట్ను మోడల్ మార్కెట్ గా అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టిన ఉన్నట్లు పేర్కొన్నారు. జరుగుతున్న పనులను పరిశీలించారు. వర్తకులు, స్థానికులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నివాసితులకు ఇబ్బంది లేకుండా రోడ్డు వైడెనింగ్

**– పాలకొండ రోడ్డు విస్తరణ పనులు వేగవంతం**

**: శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్**



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** రోడ్డు విస్తరణలో నివాసితులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే గొండు శంకర్ పేర్కొన్నారు. శ్రీకాకుళం నగరం ఆర్టిసి కాంప్లెక్స్ దరి రోడ్డు విస్తరణ పనులలో పలువురు నివాసితులు తమకున్యాయం చేయాలని ఎమ్మెల్యేకు కోరగా స్పందించి అవసరమైన మేరకు స్థానికులకు ఇబ్బంది లేకుండా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ కమలాకర్. ఆర్ అండ్ బి ఇంజనీర్లు, ఎస్ ఈ, ఈ ఈ, డిఈ ఏ ఈ, మున్సిపల్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మునగపాకలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ సర్వే పరిశీలన



**మునగపాక, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక మెయిన్ రోడ్ పై గురువారం రోడ్డు పక్కన ఉన్న ఇంటి నిర్వాసితులతో యునైటెడ్ ఫ్యామిలీ సర్వే (కుటుంబ సభ్యుల వివరాలు సేకరణ) ఎలా జరుగుతుంది అని పరిశీలించడానికి వచ్చారు, అలాగే రోడ్డు విస్తరణ పై కూడా అందరూ సహకరించాలని అన్నారు, ప్రతి ఇంటింటికి సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఈ సర్వే వేగవంతం చేయాలని అధికారులను కోరారు, ఈ కార్యక్రమంలో ఆర్డీవో షేక్ అయేషా, డిపిఓ మంజులవాని, మండల తహసిల్దార్ పి సత్యనారాయణ, ఎంపీడీవో ఎం ఉషారాణి, ఈ ఓఆర్‌డి ఎం సోమరాజు, ఏపీఎం బాలరాజు , ఏపీవో శివ, పంచాయతీ సెక్రటరీ ఎన్ రమేష్, వీఆర్వోలు సురేష్, జయ కృష్ణ, తదితర అధికార బృందం పాల్గొన్నారు

## సాగునీటి సంఘాల పాత్ర హాజరైన మునగపాక సాగునీరు సంఘం ప్రతినిధులు



**మునగపాక, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** నీటి సంరక్షణ భద్రత భవిష్యత్తు, సాగునీటి సంఘాల పాత్ర అనే అంశంపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో దశ దిశ నిర్దేశం లో జరిగే సాగు నీటి సంఘాల అధ్యక్షులు సమావేశానికై విజయవాడ అమరావతి హైకోర్టు దగ్గర,పేరెడ్ గ్రౌండ్స్ లో ఫిబ్రవరి 5 గురువారం మధ్యాహ్నం 12 గంటలకు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామునాయుడు అధ్యక్షతన జరిగే సమావేశానికి అనకాపల్లి ఆవకాల సంఘం చైర్మన్ ఆడారి ఆనంద సన్యాసినాయుడు, పెంటకోట శ్రీ రామమూర్తి, పల్లె రాజు, కూరపాటి వీర రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఒప్పో రెనో 15 సిరీస్లో రెనో15సీ ఆవిష్కరణ

**విశాఖపట్నం, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** ఒప్పో ఇండియా తన రెనో15 సిరీస్‌ను ఒప్పో రెనో15సీ లాంచ్‌తో విస్తరిస్తోంది. ఇది కోర్ రెనో అనుభవాన్ని ప్రయాణికులు, సృష్టికర్తలు, ఫోటోగ్రఫీ ఔత్సాహికులకు మరింత అందుబాటులో ఉండేలా రూపొందించింది. మెరుగైన డిజైన్ దీర్ఘకాలిక ఓర్పు, తెలివైన ఏఐ లక్షణాలను కలిపి, రెనో15సీ రెనో సిరీస్ బలాలను మరింత అందుబాటులో ఉండే ప్యాకేజీలో అందిస్తుంది. రెనో15సీ భారతదేశంలో ఫిబ్రవరి 5, 2026 నుంచి ఆఫ్టర్‌గ్లో పింక్, ట్విలైట్ బ్లూ రంగులలో కొనుగోలుకు అందుబాటులో ఉంటుంది. రెనో15సీ ప్రధాన లక్ష్యం 80డబ్ల్యు సూపర్వూక్ ఫాస్ట్ ఛార్జింగ్‌తో కూడిన శక్తివంతమైన 7000ఎంఏహెచ్ బ్యాటరీ.. ఇది లీనమయ్యే అమలోడ్ డిస్‌ప్లే, నమ్మకమైన పనితీరు, మన్నికతో పాటు కలర్ పగలస్ 16, ఇది నిరంతరం ప్రయాణంలో ఉన్న వినియోగదారులకు నమ్మదగిన రోజువారీ సహచరుడిగా మారుతుంది. రెనో15సీ లో ఒప్పో పరిశ్రమ – ప్రముఖ కోరల్ ఫ్లీస్ లాంటి స్కిన్–ఫ్రెండ్లీ వెల్వెట్ టెక్స్చర్ ప్యానెల్ ఉంది. ఇది వేలిముద్రలను తట్టుకుంటూ చేతిలో మృదువుగా అనిపించే మృదువైన మ్యాట్ ఫినిషింగ్‌ను అందిస్తుంది. దీనికి అనుబంధంగా ఒప్పో డైనమిక్ స్టెల్లార్ రింగ్ డిజైన్ ఉంది. ఇక్కడ చదరపు–రింగ్ కెమెరా లేఅవుట్ ఉపరితలంపై కాంతి కదులుతున్నప్పుడు సూక్ష్మమైన హాలో ప్రభావాన్ని సృష్టిస్తుంది, ఇది ఫోన్‌కు శుద్ధి చేయబడిన కానీ విలక్షణమైన రూపాన్ని ఇస్తుంది.

## మునగపాకలో డ్రైనేజీ కాలువకి శంకుస్థాపన



**మునగపాక, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక గ్రామ పంచాయతీ పరిధిలో 11వ వార్డు 12 వార్డు కలిపి గొల్లపేటలో 2 లక్షల రూపాయలతో సీసీ కాలువ సిసి రోడ్ల భూమి పూజ గురువారం సర్పంచ్ దిమ్మల అప్పారావు, ఎంపీటీసీ బి గణేష్ లు నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి విషయంలో ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారుఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దిమ్మల అప్పారావు ఎంపీటీసీ భి.గణేష్, కోపరేటివ్ బ్యాంక్ మాజీ చైర్పర్సన్ కోనపల్లి రామ్మోహన్ రావు మార్కెట్ చైర్మన్ మాజీ పిల్ల అప్పారావు పంచాయతీ పాలక సభ్యులు వైస్ ప్రెసిడెంట్ పెంటకోట సత్యనారాయణ విల్లూరి శేకరమనాయుడు గ్రామ పెద్దలు ఆడారి గోపి, దాడి నాయుడు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం అమలు చేయాలి సిఐటియు



**నర్సీపట్నం, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం కృష్ణా బజార్లో ముఠా కార్మికుల సమావేశం జరిగింది అనంతరం సిఐటియు నాయకులు ఈ రెల్లి చిరంజీవి మాట్లాడుతూ అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని అన్నారు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు మరియు పనిగంట్ల విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు ఆపాలని అన్నారు ప్రభుత్వ రంగ పరిశ్రమలో ప్రైవేటుపరం చేయడం ఆపాలని అన్నారు దేశవ్యాప్తంగా 12వ తేదీన జరిగే శ్రమలో కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ముఠా సంఘం నాయకులు గోవిందు నానాజీ అప్పారావు రమణ శివ పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రక్క ప్రణాళికతో రాష్ట్రానికి తరలివస్తున్న నిధులు

**– టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్**



నర్సీపట్నం ఫిబ్రవరి 5 మేజర్ న్యూస్; ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా కృషి చేస్తున్న ఫలితానికి నిధులు తరలి వస్తున్నాయని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ తెలిపారు .దేశంలో ఎక్కడ చూసినా ఆంధ్రప్రదేశ్ నాయకత్వం, కూటమి ప్రభుత్వంలో తరలి వస్తున్న పెట్టుబడులు గురించే మాట్లాడుకుంటున్నారు. ఏ సర్వేల ప్రకారం చూసినా ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులు సుమారు 25.3 శాతంతో దేశంలోనే నెం.1 గా నిలిచింది అన్నారు. ముంబాయి, మహారాష్ట్ర కంటే కూడా ఆంధ్రప్రదేశ్ మొదటి స్థానంలో ఉందని. మెగా డీఎస్సీ టీచర్ ఉద్యోగాలు భర్తీ చేశారని 15 నెలల్లోనే 4 లక్షల ఉద్యోగాలను తీసుకొచ్చిన ఘనత లోకేష్ దేనిని తెలిపారు. జగన్ ప్రభుత్వంలో తలసరి ఆదాయం కంటే కూటమి ప్రభుత్వంలో తలసరి ఆదాయం 12 శాతం ఎక్కువ. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే గాజువాకలో స్టీల్ ప్లాంట్ కి నిధులు విడుదల చేయించి అక్కడ కూడా తలసరి ఆదాయాన్ని పెంచారు అన్నారు గత ప్రభుత్వంలో మహిళలపై అఘాయిత్యాలు, అరాచకాలు, కుతంత్రాలతోనే గడిచిపోయింది. కూటమి ప్రభుత్వంలో మహిళలను కించపరచాలంటే భయపడే పరిస్థితి కనిపిస్తుంది. గతంలో క్రైమ్ రేటుతో పోల్చుకుంటే కూటమి ప్రభుత్వంలో క్రైమ్ రేట్ చాలా తగ్గింది. రాజధానిగా అమరావతి కావాలనే ఉద్యమాలు, పోరుబాటల నుంచి విడుదల కలిగించి సుందరమైన ప్రదేశంగా తీర్చి దిద్దిన ఘనత చంద్రబాబు నాయుడు కు దక్కుతుందని విజయ్ తెలిపారు.

## టిడిపి నాయకుడు బిల లక్ష్మణరావు మృతి



**మునగపాక, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక గ్రామానికి చెందిన శ్రీకాళహస్తి బోర్డు డైరెక్టర్ బీలా స్రవంతి భర్త బీలా లక్ష్మణరావు ( తెలుగుదేశం పార్టీ నాయకుడు)అనకాపల్లి నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద అనకాపల్లి నుంచి రావికమతం వెళ్లే బస్సు నాలుగు రోడ్ల జంక్షన్ దగ్గర నుంచి శారదా నది వైపు వెళుతున్న సందర్భంలో నడుచుకుంటూ వస్తున్న వ్యక్తిని ఢీకొట్టడం ద్వారా అతని నడుము మీద నుంచి బస్సు వెళ్లిపోవడంతో వెంటనే అనకాపల్లి ఎన్టీఆర్ హాస్పిటల్ తీసుకురాగా హాస్పిటల్ లో మృతి చెందాడు. ఎన్టీఆర్ హాస్పిటల్ కి ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్, జనసేన పార్టీ ఉత్తరాంధ్ర ముఖ్య ప్రతినిధి వ్యవహారాలు సుందరపు సతీష్ కుమార్, చేరుకుని కుటుంబాన్ని పరామర్శించి వారి పవిత్ర ఆత్మ శాంతి చేరుకోవాలని ప్రార్ధించడం జరిగింది,ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రామచంద్ర అమ్మవారి పండగ కు ఏర్పాట్లు

**– మాజీ ఎంపీపీ ఉత్సవ కమిటీ చైర్మన్ మాసవరపు**



**పరవాడ, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** వాడ చీపురుపల్లి ఆరాధ్య దేవత రామచంద్రమ్మ వారి ఉత్సవాలను ఈనెల 10వ తేదీన నిర్వహిస్తున్నట్లు మాజీ ఎంపీపీ ఉత్సవ కమిటీ చైర్మన్ మాసవరపు అప్పలనాయుడు తెలిపారు. ఈ మేరకు గ్రామ పెద్దలతో కలిసి అమ్మవారి ఉత్సవాలలో నిర్వహించే కార్యక్రమాల గోడపత్రికను ఆవిష్కరించారు. ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా అందరి సహకారంతో భారీ ఎత్తున అమ్మవారి పండుగను చేయటానికి గ్రామ పెద్దలు అందరూ నిర్ణయించామని మాసవరపు తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ శివలంక లక్ష్మి, ఉప సర్పంచ్ శ్రీను వాస్, గ్రామ పెద్దలు అమ్మవారి ఆలయ పూజారులు, పలు పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తీరప్రాంతల భద్రతపై ప్రజలకు ప్రత్యేక అవగాహన

**– సురక్షత తీరం.. సముద్ర భారత్ నినాదంతో సిఐఎస్ఎఫ్ సైనికుల సైకిల్ యాత్ర – గుజరాత్ నుండి కోచ్ వరకు సుమారు 5300 కిలోమీటర్ల ప్రయాణం – వందేమాతరం 150 ఏళ్ల జ్ఞాపకార్థం, మాదకద్రవ్యాలు, మానవ అక్రమ రవాణా, మరియు ఉద్యోగ అవకాశాల అంశాలపై యువతకు అవగాహన**



**టెక్కలి, ఫిబ్రవరి 5, మేజర్ న్యూస్:** తీర ప్రాంతాల భద్రతపై మరియు మాదకద్రవ్యాల నిర్మూలన పై ప్రజలకు పారిశ్రామిక భద్రత దళం ద్వారా ప్రత్యేక అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని డిఐజి, సిఐఎస్ఎఫ్ సౌత్ జోన్ ---2 డాక్టర్ రాఘవేంద్ర కుమార్ తెలిపారు. సిఐఎస్ఎఫ్ వందేమాతరం కోస్టల్ సైక్లోథోన్ 2026లో భాగంగా వెస్ట్ బెంగాల్ గుజరాత్ నుండి కోచ్ వరకు సుమారు 5300 కిలోమీటర్లు రహదారి మార్గంలో కేంద్ర పారిశ్రామిక భద్రత దళం (సిఐఎస్ఎఫ్) చెయ్యిపడుతున్న సైకిల్ యాత్ర గురువారం శ్రీకాకుళం జిల్లా టెక్కలికి చేరుకుంది. ఈ సందర్భంగా డీఐజీ రాఘవేంద్ర కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఈ కోస్టల్ సైక్లోన్ గుజరాత్ లో జనవరి 28వ తేదీన ప్రారంభించినట్లు తెలిపారు. సుమారు 65 మంది సిఐఎస్ఎఫ్ సైనికులతో రహదారి మార్గంలో వివిధ తీర ప్రాంతాలు, గ్రామాలను దాటి భద్రతపై ప్రత్యేక అవగాహన కల్పిస్తూ యువతలో చైతన్యం తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ సైకిల్ యాత్ర శ్రీకారం చుడుతుందని అన్నారు. దేశ తీర ప్రాంతాల భద్రతపై ప్రజలకు ఎలా రక్షించుకోవాలో అవగాహన కల్పించడం, మాదకద్రవ్యాలు వినియోగం వలన కలిగే నష్టాలు పై యువతకు అవగాహన కల్పించడం, వందేమాతరం సంగీతం 150 ఏళ్ల జ్ఞాపకార్థం, మానవ అక్రమ రవాణా పై అవగాహన కల్పించడం మరియు సైనిక దళాలలో చేరాడానికి ఎలాంటి అవకాశాలు ఉన్నాయో యువతకు అవగాహన కల్పించడం జరుగుతుందని వివరించారు. ఈ సైకిల్ యాత్ర జనవరి 28 నుండి ఫిబ్రవరి 22 వరకు జరుగుతుందని, కొచ్చిలో ఈ కార్యక్రమం ముగింపు దశ జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ఈ సైనికుల దళంలో ఎక్కువ శాతం శ్రీకాకుళం జిల్లా మరియు ఉత్తర కోస్తా ఆంధ్ర వారే ఎక్కువగా ఉన్నట్లు తెలిపారు. అనంతరం ఈ విషయం తెలుసుకున్న స్థానిక యువత బిజెపి యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బూరె నరేంద్ర చక్రవర్తి,మండల అధ్యక్షులు జర్జాన రాంజీ మరియు విష్ణు తదితరులు సైకిల్ యాత్ర సైనికులకు టెక్కలి నియోజకవర్గం తరపున ఘన స్వాగతం పలుకుతూ దుస్సాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా సైనికులతో వారి ఉన్నత అధికారులతో మాట్లాడి ఈ సైకిల్ యాత్రపై మరిన్ని విషయాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం సైనిక దళం ఉన్నత అధికారి డాక్టర్ జితేంద్ర బాబు, సైనిక దళం మరియు స్థానిక యువత సమీర్, లోకేష్, నరేంద్ర, శ్యామ్, సిఐఎస్ఎఫ్ ఉద్యోగం చేస్తున్న శ్రీధర్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హస్తకళలపై అవగాహన పెంపొందించుకోవాలి




**అరకులోయ, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో క్రాఫ్ట్ డెమోన్స్ట్రేషన్, అవేర్నెస్ కార్యక్రమాన్ని కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ హస్త కళలు విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ అపర్ణలక్ష్మీ,స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పట్టాసి. చలపతిరావు గురువారం ప్రారంభించారు.డెవలప్మెంటు కమిషనరు హస్తకళలు,కేంద్ర జౌళి మంత్రిత్వశాఖ,భారత ప్రభుత్వం సహకారంతో, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర క్రిస్తవ మైనారిటీ కార్పొరేషన్ వారిచే ఈ కార్యక్రమం ప్రారంభమైంది.ఈ సందర్భంగా కేంద్ర జౌళి మంత్రిత్వశాఖ హస్త కళలు విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ అపర్ణలక్ష్మి మాట్లాడుతూ యువత భారతీయ హస్త కళల పై అవగాహన పెంపొందించుకోవాలన్నారు. స్థానిక ప్రభుత్వం మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పట్నాసి.చలపతిరావు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలను విద్యార్థులు సద్వినియోగపరుచుకోవాలన్నారు.అనంతరం ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల నుంచి వచ్చిన కళాకారులు కళలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో 100 మంది విద్యార్థులు,25 మంది హస్త కళాకారులు పాల్గొన్నారు.

## చెత్త సేకరణ కు ట్రై సైకిళ్ళు పంపిణీ



**కొత్తూరు ఫిబ్రవరి 05, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం లో గల 43 పంచాయితీ లో పారిశుధ్యం మెరుగు పరచాలనే ఉద్దేశ్యం తో కూటమి ప్రభుత్వం మంజూరు చేసిన ట్రై సైకిళ్ళు ను మండల పరిషత్ నాయకులు దేశం నేత, లోతుగెడ్డ తులసీ వర ప్రసాద రావు, ఎంపిడిఓ బివి యస్ ప్రసాదరావు పారిశుధ్య కార్మికులకు పంపిణీ చేశారు. తడి చెత్త, పొడి చెత్త వేరు చేసేందుకు బకెట్లు కూడ అంద జేశారు. సామాజిక కార్యక్రమం గా పారిశుధ్య కార్మికులు పనిచేస్తున్నారని వారి సేవలు మరువలేనివని అన్నారు ఈ కార్యక్రమం లో డెప్యూటీ ఎంపిడిఓ , కూటమి నేతలు అరుబోలు దశరథ రావు, సమ్మాన ఉదయ్, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## హౌసింగ్ పథకాలపై సమీక్షించిన పలాస ఎమ్మెల్యే శిరీష



**పలాస, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** పలాసలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం ప్రభుత్వ హౌసింగ్ విభాగం కార్యక్రమాలపై నియోజకవర్గ ఎమ్మెల్యే గౌతు శిరీష ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ప్రభుత్వ హయాంలో చేపట్టిన హౌసింగ్ పథకాల పురోగతిని మరియు అవి ప్రజలకు ఏ మేరకు ప్రయోజనం చేకూరుస్తున్నాయనే విషయాలను ప్రధానంగా చర్చించారు. ప్రస్తుతం అమలులో ఉన్న హౌసింగ్ పథకాల పనితీరును,వాటి అమలు విధానాలను క్షుణ్ణంగా సమీక్షించారు. ప్రజలకు గరిష్ట ప్రయోజనం చేకూరేలా ఈ పథకాలను ఎలా మరింత మెరుగ్గా ముందుకు తీసుకెళ్లాలనే విషయంపై అధికారులతో చర్చించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పి.డి. డి. రమాకాంత్ రావు,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంపడాపు నర్సింగరావు,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వర్రి వెంకట సత్యజీ, మరియు సబ్ డివిజన్ డీఈవో యడం శ్రీనివాసరావు వంటి ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

## మందులు కొరత లేకుండా చూడాలి



**జలుమూరు, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** వైద్య సేవలు రోగులకు సంతృప్తినివ్వాలి స్థానిక జలుమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జలుమూరు, అచ్చుతాపురం, సైరిగాం ఆసుపత్రి సిబ్బందితో గురువారం ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి సమావేశమునకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సేవలు రోగులకు సంతృప్తినిచ్చే విధముగా వైద్య సిబ్బంది కృషి చేయాలన్నారు. ప్రధానంగా మందులు కొరత లేకుండా చూడాలని వైద్యాధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాన గోపి,నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మునుకోటి దామోదరరావు, ఎంపీడీవో బంట్రోతి చిన్నమ్మడు, జలుమూరు నీటి సంఘం ఉపాధ్యక్షులు అక్క జోషుల దత్తుబాబు,యూనిట్ ఇంచార్జ్ షణ్ముఖరావు, వైద్యాధికారులు గొలివి సుజాత, పొన్నాన గురునాథరావు, పూజారి సుజాత, ప్రసన్నలక్ష్మి, సంధ్య, హెచ్ ఎస్ చిన్న రాజులు, ఎంసిహెచ్ఈ ఓ శిమ్మ సోమేశ్వరరావు, తదితరు సిబ్బంది పాల్గొన్నారు.

# స్థలాల పరిశీలన



**సంతబొమ్మాళి, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** మూలపేట పోర్టు పరిసర ప్రాంతాల్లోని మర్రిపాడు, కాకరపల్లిలో స్థలాలను జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ గురువారం పరిశీలించారు. మర్రిపాడులో 400 ఎకరాలను కాకరపల్లిలో ఏపీఐఐసీ చెందిన స్థలాన్ని పరిశీలించారు. ఈ స్థలాల్లో పోర్టు అనుబంధ పరిశ్రమలు, టౌన్షిప్ కోసం సేకరణ చేస్తున్నట్లు తెలుస్తుంది. అనంతరం మూలపేట పోర్టును నౌపడలో ఆర్ అండ్ ఆర్ కాలనీని పరిశీలించారు. టెక్కలి ఆర్డీఓ కృష్ణమూర్తి, తాసిల్దార్ హేమ సుందర్రావు, ఆర్ఐ చంద్రమౌళి ఉన్నారు.

## నాగులపల్లి లో వివాహిత ఆత్మహత్య

**మునగపాక, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** మండలంలో నాగులాపల్లి గ్రామంలో జగనన్న కాలనీలో నివాసం ఉంటున్న ఆళ్ల సంతోష్ కుమారి (34) గురువారం ఉదయం ఇంట్లో ఫ్యాన్ కి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది, భర్త ఆళ్ల ఆదినారాయణ ఉదయం స్కూల్ పిల్లలను తీసుకువెళ్లిన సమయంలో ఇంట్లో తలుపులు వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది, మృతురాలకు పాప, బాబు, సంతానం కలరు, స్థానిక ఎస్సై పి ప్రసాద్ రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు, మృతదేహాన్ని అనకాపల్లి 100 పడకల ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతి..


జనపరెడ్డి వెంకట తాతాజీ జనపరెడ్డి వెంకటేశ్వరరావు

**కశింకోట(అనకాపల్లి), ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** మండలంలోని జాతీయ రహదారిపై తాళ్లపాలెం స్టేట్ బ్యాంక్ సమీపంలో గురువారం సాయంత్రం ద్విచక్ర వాహనాన్ని కంటైనర్ లారీ బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ఇద్దరికి గాయాలు కావడంతో అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రికి 108 లో తరలించగా అక్కడ వైద్యం చేస్తుండగానే మృతి చెందారు. పోలీసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. యలమంచిలి నుండి అనకాపల్లి వైపు ద్విచక్ర వాహనం పై వెళ్తూ ఉండగా తాళ్లపాలెం స్టేట్ బ్యాంక్ ఎదురుగా ఆగి ఉన్న ద్విచక్ర వాహనాన్ని తప్పించి ముందుకు వెళుతుండగా వెనుక నుంచి వస్తున్న కంటైనర్ లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో జనపరెడ్డి వెంకట తాతాజీ ( 51 ),జనపరెడ్డి వెంకటేశ్వరరావు( 47 ) మృతి చెందారు. వీరు ఇరువురు కూడా దిమిలి గ్రామం, రాంబిల్లి మండలానికి చెందిన వారు అని, మృతుల కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ అల్లు స్వామినాయుడు తెలిపారు. ఎస్ఐ లక్ష్మణరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కేన్సర్ ను ప్రాథమిక దశలో పూర్తిగా తగ్గించవచ్చు

**: డాక్టర్ హారిక**



**పరవాడ, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మరియు ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో ప్రపంచ క్యాన్సర్ అవగాహన దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డా.హారిక మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రజలు అవగహన కలిగి ఉండాలి. చర్మంలో చిన్న చిన్న మార్పులు,మల మూత్ర విసర్జనలో మార్పులు, పొత్తి కడుపులో నొప్పి, మానని పుండ్లు,రుతు క్రమంలో మార్పు, అధిక రక్తస్రావం, రొమ్ములో గడ్డలు జీర్ణ సంబంధమైన సమస్యలు మింగడంలో ఇబ్బందులు , పుట్టుమచ్చలలో మార్పు, నిరంతరము దగ్గు, గొంతు బొంగురు పోవడం,అగస్మాతుగా బరువు తగ్గడం, మొదలగు లక్షణాలు కనిపిస్తాయి. ప్రాథమిక దశలోనే గుర్తించినట్లయితే కేన్సర్ ను సులువుగా అరికట్టవచ్చునని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎం.ఎస్.ఎస్. సాయిరాం, హెల్త్ సూపర్వైజర్ ఎం.ఎస్. ప్రసాద్ స్టాఫ్ నర్స్ చైతన్య, హెల్త్ అసిస్టెంట్ ఎమ్. శ్రీనివాస్, తదితరులు పాల్గున్నారు.

## కలపాక దుర్గమాంబ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే బండారు



**పరవాడ, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** మండలంలో గల కలపాక గ్రామ దేవత దుర్గమాంబ అమ్మవారి పండగ మహోత్సవం గురువారం ఘనంగా జరిగింది. స్థానిక టిడిపి సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ ఇందల కొండలరావు ఆహ్వానం మేరకు టిడిపి సీనియర్ నేత,మాజీ మంత్రి,మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి,టిడిపి రాష్ట్ర కార్యదర్శి,యువనేత బండారు అప్పలనాయుడు ముఖ్య అతిథులుగా దుర్గమాంబ పండగ మహోత్సవానికి విచ్చేసి టిడిపి నాయకులతో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అలాగే రావాడ పంచాయతీ బొట్టవానిపాలెం గ్రామ దేవత మరిడిమాంబ అమ్మవారిని కూడా టిడిపి నాయకులతో ఎమ్మెల్యే బండారు,యువనేత అప్పలనాయుడు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అట్టా సన్యాసి అప్పారావు,మాజీ సర్పంచ్ ఇందల వరహాలమ్మ, గొర్లి శ్రీనివాస్,ఇందల అశోక్, పైల చినక్కునాయుడు, లోకిరెడ్డి అభి నాయుడు,భోజంకి అప్పలనాయుడు,పైల వరలక్ష్మి,గొంప మారునాయుడు,బండారు వీరునాయుడు,పైల ప్రసాద్, బండారు నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి పట్టణంలో ఘనంగా ఎంవిఆర్ జన్మదిన వేడుకలు



**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** సేవాపరుడు వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం.వి.ఆర్) జన్మదిన వేడుకలు బుధవారం అనకాపల్లి పట్టణంతోపాటు జిల్లాలో చాలా ప్రాంతాల్లో ఆయన అభిమానులు, శ్రేయోభిలాషులు, యువసేన సభ్యులు నడుమ ఘనంగా నిర్వహించారు. అంతే గాక, తిరుపతి పట్టణానికి చెందిన ఎం వి ఆర్ స్నేహితులు, యువసేన సభ్యులు కలిసి ఆయన జన్మదినాన్ని తిరుపతి పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు భారీ కటౌట్ ఏర్పాటు చేసి పలు సేవా కార్యక్రమాలను నిర్వహించి ఎం వి ఆర్ మీద ఉన్న ప్రేమను తిరుపతి పట్టణంలో చాటి చెప్పారు. దీనిలో భాగంగా ఎం వి ఆర్ పేరు మీద కేక్ కట్ చేసి పలువురికి పంచిపెట్టి,సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం వి ఆర్ స్నేహితులు, శ్రేయోభిలాషులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ గంజాయి రవాణాకు కోటపాడు పోలీసుల బ్రేక్

**– 100 కిలోల గంజాయి స్వాధీనం. అదుపులోకి ఇద్దరు వ్యక్తులు: డీఎస్పీ శ్రావణి**



**అనకాపల్లి, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** జిల్లాలోని కె. కోటపాడు మండలంలో అక్రమ గంజాయి రవాణాను అడ్డుకుని, 100 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని, ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారని అనకాపల్లి డీఎస్పీ ఎం.శ్రావణి తెలిపారు. అనకాపల్లి డీఎస్పీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను ఆమె వివరించారు. నిందితులు అబ్దుల్ హకీమ్ (30 సంవత్సరాలు) – డ్రైవర్, కర్ణాటక రాష్ట్రం నివాసి, సయ్యద్ సమీర్ అలీ (35 సంవత్సరాలు) – డ్రైవర్, తెలంగాణ రాష్ట్రం నివాసి అని, 100 కిలోల గంజాయి, 03 సెల్ ఫోన్లు, స్కార్పియో వాహనం, రికార్డులు స్వాధీనం చేసుకున్నామన్నారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల నివారణకు గట్టి చర్యలు చేపడుతున్నామని, డ్రగ్స్ వాడకం వ్యక్తి ఆరోగ్యాన్ని మాత్రమే కాదు, కుటుంబాలు, సమాజ భవిష్యత్తును కూడా నాశనం చేస్తుందన్నారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా, నిల్వ, విక్రయం లేదా వినియోగం చట్టపరంగా తీవ్రమైన నేరమని తెలియజేస్తూ, ఇలాంటి కార్యకలాపాల్లో పాల్గొనేవారిపై ఎన్డీపీఎస్ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నామన్నారు. డ్రగ్స్ సంబంధిత సమాచారం ఉంటే వెంటనే సమీప పోలీస్ స్టేషన్కు లేదా జిల్లా కంట్రోల్ రూమ్కు తెలియజేయాలని కోరుతున్నామన్నారు. డ్రగ్స్ కు నో చెప్పండి – జీవితానికి యస్ చెప్పండి అని, మన సమాజాన్ని? తంతు పదార్థాల నుంచి విముక్తం చేయడానికి ముందుకు సాగుదామని ఈ సందర్భంగా పోలీసులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కోటపాడు స్టేషన్ పోలీసులు పాల్గొన్నారు.

## కిడ్నీ రోగులకు ట్రీట్మెంట్ చేయిస్తున్న ఎమ్మెల్యే కొణతాల



**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** తనను గెలిపించిన ప్రజల కోసం ఏదో చేయాలని తపన ప్రజాసేవ తన ధర్మం అనే రీతిన వ్యవహరిస్తున్న అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ తన నియోజకవర్గంలో ఎక్కువగా కిడ్నీ బాధితులు ఉన్నారని తెలుసుకున్న వెంటనే వారికి సకల సౌకర్యాలతో కిడ్నీ చికిత్సలు, మందుల పంపిణీకి ప్రత్యేక ఏర్పాట్లు చేయడంలో ముందంజలో ఉన్నారు. ఓట్ల నాడో... సీట్ల నాడో కాదు కష్టాల్లో ఉన్ననాడు మనకోసం నిలబడేవాడే నాయకుడు అని మళ్ళీ మళ్ళీ నిరూపిస్తూనే ఉన్నారు అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ . కిడ్నీ మహమ్మారి ఏవిధంగా కబళిస్తుందో తెలియని అగమ్యగోచరమైన పరిస్థితితుల్లో అనకాపల్లి మండలంలోని 11గ్రామాల ప్రజలు ఉండేవారు. ఆ మహమ్మారి పూర్తిగా మనిషిని కుదేలు చేయకముందే పసిగడితే మందులతో జీవిత కాలాన్ని పెంచుకోవచ్చు అని తెలుకున్న ఎమ్మెల్యే కొణతాల ఆయా గ్రామాల్లో ఉచిత స్క్రీనింగ్ రక్త పరీక్షలు నిర్వహించి... కిడ్నీ వైద్య నిపుణుల పర్యవేక్షణలో మందులు రాయించి ... ప్రతీ నెలా ఉచితంగా ప్రతీ ఇంటికీ అందిస్తున్నారు. దీనిలో భాగంగా బుధవారం గురువారం మార్టూరు గ్రామంలో తుమ్మపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్తో పలువురు వ్యాధిగ్రస్తులకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన నాయకులు, తుమ్మపాల ఎంపిటిసి సభ్యులు చదరం నాగేశ్వరరావు, గంగుపాం జగదీష్ , మార్టూరు జనసేన పార్టీ అధ్యక్షులు శానాపతి రవి, మాజీ వైస్ ఎంపీపీ చంద్రావతి మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ కోటిని రాము, కర్ణం నాగేశ్వరరావు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# నేడు జిల్లాస్థాయి ఆర్ట్, కల్చరల్ కాంపిటీషన్స్ 2025-26

**– సమగ్ర శిక్ష సహిత విద్య విభాగం ఆధ్వర్యంలో దివ్యాంగ బాలబాలికల కోసం నిర్వహణ – డీఈఓ గిడ్డి అప్పారావు నాయుడు**






**అనకాపల్లి, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** జిల్లా పాఠశాల విద్యాశాఖ, సమగ్ర శిక్ష సహిత విద్య విభాగం ఆధ్వర్యంలో దివ్యాంగ బాలబాలికల కోసం జిల్లాస్థాయి ఆర్ట్, కల్చరల్ కాంపిటీషన్స్ 2025--26 కార్యక్రమం నిర్వహించబడనుందని జిల్లా విద్యాశాఖ అధికారి, అదనపు పథక సమన్వయకర్త గిడ్డి అప్పారావు నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలు అనకాపల్లి గుండాల జంక్షన్‌లోని ఎస్.ఆర్. శంకరన్ మీటింగ్ కాంప్లెక్స్‌లో 6వ తేదీ అనగా శుక్రవారం ఉదయం 9.00 గంటల నుండి ప్రారంభమవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డ్రాయింగ్, డాన్స్, క్రాఫ్ట్, సింగింగ్, డ్రామా తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించబడతాయని జిల్లా సహిత విద్య సమన్వయకర్త శ్రీ బి. రామకృష్ణ వివరించారు. ప్రతి విభాగంలో వయోపరిమితి ఆధారంగా సీనియర్, జూనియర్ కేటగిరిలలో పోటీలు నిర్వహించబడతాయన్నార జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, భవిత కేంద్రాలలో చదువుతున్న దివ్యాంగ విద్యార్థులు పాల్గొనడానికి అర్హులన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేయబడతాయని, జిల్లాలోని దివ్యాంగ విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ సృజనాత్మక ప్రతిభను ప్రదర్శించాలని జిల్లా విద్యాశాఖ అధికారి తెలియజేశారు.

# మహాత్మా గాంధి ఉపాధి హామీ చట్టం పునరుద్ధరించండి

**- ఎంపిడిఓ కార్యాలయం ఎదుట ఉపాధి కూలీలు ఆందోళన**



**కొత్తూరు, ఫిబ్రవరి 05, మేజర్‌న్యూస్:** మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం 2005 ను కేంద్ర ప్రభుత్వం కేంద్రప్రభుత్వం పునరుద్దరించాలని సిపియం కమిటీ జిల్లా సభ్యులు సిర్ల ప్రసాద్ డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సిర్ల ప్రసాద్ ఆధ్వర్యంలో ఎంపిడిఓ కార్యాలయం ఎదుట ఉపాధి కూలీలు ఆందోళన చేశారు. అనంతరం ఎంపిడిఓ కు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సిర్ల ప్రసాద్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ స్ఫూర్తితో గ్రామీణ పేదలకు రైతులకు, కూలీలకు అండగా ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కాపాడాలని కోరుతూ సిపిఎం వామ పక్షపార్టీల మద్దత్తు తో ఆధార పడిన యుపిఎ 1ప్రభుత్వం వామ పక్ష పార్టీల ఒత్తిడి తో వచ్చిన ఉపాధి హామీ చట్టం 2005 మోడీ ప్రభుత్వం రద్దు చెయడం వలన గ్రామీణ ప్రాంతల్లో వ్యవసాయ కూలీలు రైతులకు నష్టం జరుగుతుందని పని హక్కు పోతుందని అన్నారు.అప్పట్లో తీసుకువచ్చిన ఈ పథకం వలన వ్యవసాయ కార్మికులకు పని గ్యారెంటీ కలిగిందన్నారు. కార్పొరేట్ల ఒత్తిడి తోనే కొత్త చట్టం కేంద్ర ప్రభుత్వం తీసుకువవచ్చిందని అన్నారు. 2021 లో ఈ పథకం కు లక్షా 11వేల కోట్లు కేటాయించగా 2024 -25లో ఈ పథకానికి 86 వేల కోట్లు మాత్రమే కేటాయించారని అన్నారు. ఈ పథకాన్ని క్రమేపి ఎత్తివేసే దురుద్దేశం తో కేంద్రప్రభుత్వం ఈ కొత్త పథకం తెచ్చిందన్నారు. ఇటువంటి పథకానికి కూటమి ప్రభుత్వం మద్దత్తు పలకడం సిగ్గు చేటని అన్నారు.బీజేపి తెచ్చిన ఈ చట్టానికి టిడిపి, జనసేన మద్దత్తు పలకడం సిగ్గు చేటని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన దుష్ట చట్టాలను రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు.ఈరోజు కార్యక్రమం లో బసవల వసంతరావు పనస రమేష్ నిమ్మక అప్పన్న సుంకన్న జయరాజు, లత తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి సమావేశంలో సంఘాల అధ్యక్షులు



**ఆమదాలవలస, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని నారాయణపురం ప్రాజెక్టు చైర్మన్ సనపల డిల్లేశ్వరరావు అన్నారు. సాగునీటి సంఘాల అధ్యక్షుడు తో గురువారం అమరావతిలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి సాగునీటి సంఘాల అధ్యక్షులు, ప్రాజెక్టు కమిటీ చైర్మన్ తో అమరావతిలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సాగునీటి శాఖ సమావేశం ఏర్పాటు చేసిందన్నారు. ఈ సమావేశానికి నారాయణపురం ప్రాజెక్టు పరిధిలో ఉన్న చైర్మన్ ల తో పాటు సాగునీటి సంఘాల అధ్యక్షులు హాజరైనట్టు ఆయన చెప్పారు. సాగునీటి కాలువ వ్యవస్థను పటిష్ట పరచ నున్నట్టు చెప్పారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభం నాటికి పంట కాలువలు ఆధునికరించి సాగునీరందిస్తామన్నారు. వైసిపి ప్రభుత్వం సాగునీటి రంగాన్ని పూర్తిగా విస్మరించడంతో రాష్ట్రవ్యాప్తంగా సాగునీటి రంగం వెనుకబడి పోయిందని పంట కాలుల ద్వారా చుక్క నీరు రానటువంటి పరిస్థితి ఏర్పడిందని ఈ సందర్భంగా ఢిల్లీశ్వరరావు చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్ ఆధ్వర్యంలో నారాయణపురం ప్రాజెక్టు పరిధిలో సాగునీటి కాలువల ఆధునీకరణ జరుగుతుందని సకాలంలో పంటలకు సాగును అందించేందుకు కృషి జరుగుతుందన్నారు. గురువారం అమరావతిలో జరిగిన సమావేశానికి వద్ద స్థానిక సాగునీటి సంఘ అధ్యక్షులతో కలిసి పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘాల అధ్యక్షుడు దేశలంక వెంకటరమణ గురుగుబెల్లి అప్పలనాయుడు పొట్నూరు కొండయ్య హనుమంతు బాలకృష్ణ బూర్జ సరుబుజ్జిలి పొందూరు మండలాలకు చెందిన నీటి సంఘాల అధ్యక్షులు అధికారులు ఉన్నారు.

# ధరలు తగ్గినా బాదుడేనా?

**- డిస్కంల తీరుపై నిప్పులు - ఈఆర్సీ రాష్ట్ర సలహా కమిటీ సభ్యులు కాంద్రేగుల వెంకటరమణ**




**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ఎలక్ట్రిసిటీ రెగ్యులారిటీ కమిషన్ (ఈఆర్సీ) 2025లో సవరించిన విద్యుత్ పరికరాలు ధరలను అమలు చేయని డిస్కం (ఈపీడీసీఎల్, ఎస్పీడీసీఎల్, సీపీడీసీఎల్)లపై చర్యలు తీసుకోవాలని ఈఆర్సీ రాష్ట్ర సలహా కమిటీ సభ్యులు కాంద్రేగుల వెంకటరమణ డిమాండ్ చేశారు. కర్నూలు ఈఆర్సీ ప్రధాన కార్యాలయంలో జరిగిన ఈఆర్సీ 21వ రాష్ట్ర సలహా కమిటీ సమావేశంలో పాల్గొన్న ఆయన ఈఆర్సీ చైర్మన్ పి.వి.ఆర్.రెడ్డికు 14 అంశాలతో వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం గురువారం కాంద్రేగుల వెంకటరమణ విలేఖర్లతో మాట్లాడుతూ ఎక్కువగా వినియోగించే విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు మొదలగు పరికరాలను పూర్వపు ధరలతో పోల్చితే 2025-26 సంవత్సరంలో చాలా తగ్గాయన్నారు. అయితే ఈఆర్సీ ఆదేశాల మేరకు 2025 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రావాల్సిన తగ్గిన ధరల ప్రయోజనం నేటికీ వినియోగదారులకు దక్కలేదన్నారు. అధికంగా ఉన్న పూర్వపు ధరలనే వినియోగదారుల నుంచి డిస్కంలు వసూలు చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. దీనివల్ల కోట్లాది రూపాయలు డిస్కంలు అదనంగా వినియోగదారులు నుంచి వసూలు చేశాయన్నారు. తక్షణం సవరించిన ధరలను అమలు చేస్తూ అదనంగా వసూలు చేసిన మొత్తాలు, నష్టపరిహారం డిస్కంలు వినియోగదారులకు తిరిగి అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# విద్యార్థులు దేశభక్తి పెంపొందించుకోవాలి

**- పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష**



**పలాస, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** విద్యార్థులు దేశభక్తి పెంపొందించుకోవాలని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కోరారు.జాతీయ గీతం వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా సి.ఐ.ఎస్.ఎఫ్ ఆధ్వర్యంలో 9 రాష్ట్రాల్లో కలకత్తా నుండి కేరళ వరకు 6500 కిమీ సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్న కోస్టల్ సైక్లోతన్ కార్యక్రమానికి స్థానిక ప్రభుత్వ పాఠశాలలో వారికి పలాస శాసనసభ్యులు గౌతు శిరీష స్వాగతం పలికి అభినందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు దేశభక్తి అలవర్చుకోవాలని,వందేమాతరం గీతం ప్రాముఖ్యత,ఆవశ్యకత అందరికి తెలియజేయాలని సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తాను పాల్గొనడం ఆనందంగా ఉందని, చదువుతో పాటు దేశభక్తి కూడా విద్యార్థులు పెంపొందించుకోవాలని విజ్ఞప్తి చేశారు, ఈ సందర్భంగా ర్యాలీ చేస్తున్న సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు ఈకార్యక్రమంలో సి.ఐ.ఎస్.ఎఫ్ కమేండెంట్ మరియు సిబ్బంది,కూటమి నాయకులు,పాఠశాల విద్యార్థులు , పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# 8న తిరుపతిలో గాండ్ల తెలికుల రాష్ట్ర కార్యనిర్వాహక వర్గ సమావేశం



**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** అఖిల గాండ్ల, తెలికుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక వర్గ సమావేశం ఈనెల 8వ తేదీ తిరుపతి జిల్లా తిరుచానూరు లో గల పద్మావతి కన్వెన్షన్ హాల్ నందు నిర్వహించనున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు కొమనాపల్లి లక్ష్మణ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర జనాభాలో గణనీయంగా ఉన్న గాండ్ల తెలుకలి సామాజిక సంక్షేమానికి ఒక రాష్ట్ర కార్పొరేషన్ ఏర్పాటు అంశంతో పాటు కుల సంక్షేమ అభివృద్ధిపై కూడా కీలక నిర్ణయాలు తీసుకోవడమే కాక రాజ్యాధికారంలో భాగస్వామ్యం అయ్యేందుకు తగ్గట్లుగా కార్యాచరణ రూపొందించే డిక్లరేషన్ పై చర్చించడం జరుగుతుందని కొమనాపల్లి లక్ష్మణ్ ప్రసాద్ స్పష్టం చేశారు. అదేవిధంగా గాండ్ల తెలికుల ఆత్మీయ సంగమం పేరిట ఒక వినూత్న మైన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. “ ఆదర్శ ఉమ్మడి గాండ్ల తెలికుల కుటుంబం” అనే కార్యక్రమం నిర్వహణలో భాగంగా కొన్ని ఉమ్మడి కుటుంబాలను సత్కరించడంతోపాటు, ఈ ఏడాది ఐఐటి, ఎంబిబిఎస్, ఉద్యోగ రంగాలలో అత్యున్నత స్థానాలు పొందిన వారికి సన్మాన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సదస్సుకు అఖిల గాండ్ల, తెలికుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గ్రోసు సుబ్బారావు, కార్యనిర్వాహక అధ్యక్షులు నరవ అనంతం, ప్రధాన కార్యదర్శి బుర్ర మధుసూదన్, కోశాధికారి గార్లదిన్నె నాగరాజు, గౌరవ ముఖ్య సలహాదారు గిద్దలూరు ప్రభాకర్ రావు, తిరుపతి జిల్లా అధ్యక్షులు వంజవాకం గురు దశరథన్ ( కాళహస్తి ), కార్యదర్శి బండారు శ్రీనివాసరావు నేతృత్వంలో జరగనుంది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాస్, విశిష్ట అతిథులుగా తమిళనాడుకు చెందిన వాణియర్ పిరవై రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆర్. పన్నీర్ సెల్వం, తిరుపతి శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు, తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి( డాలర్) టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాష్, బిజెపి తిరుపతి జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాసులు హాజరు కానున్నారని కె.ఎల్. ప్రసాద్ తెలిపారు.




**మాకవరపాలెం, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** మండలంలో మాకవరపాలెం గ్రామానికి చెందిన బంతల లోవ కుమారి కి రెండు లక్షల ఇన్సూరెన్స్ చెక్ అందజేశారు. ఈ మేరకు గురువారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ వెంకటేష్ ఆధ్వర్యంలో బంతల అప్పారావు అనారోగ్యంతో మృతి చెందాడన్నారు. అదేవిధంగా ఎస్ ఎస్ ఈ అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్ ఆడపురెడ్డి వరలక్ష్మి మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు పి.యం జెజెబివై ఇన్సూరెన్స్ చేయించుకోవడంతో ఎంతో మేలు ఉంటుందని అన్నారు. మండలంలో ఎస్ఎస్సి సంస్థ ద్వారా ప్రజలకు బ్యాంకింగ్ సేవలుపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా ఆన్ లైన్ బ్యాంకింగ్ మోసాలపై, సుకన్య సమృద్ధి యోజన, అటల్ పెన్షన్ యోజన వాటిపై అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో ఎస్ ఎస్ ఈ అక్షరాస్యత కేంద్రం సిబ్బంది లగుడు నారాయణమూర్తి, లాలం అప్పలనాయుడు పాల్గొన్నారు.

## కంపెనీలు మాకొద్దు... మా భూములు లాక్కోవద్దు...

**- భూసేకరణ ప్రతిపాదనను తక్షణమే వెనక్కి తీసుకోవాలి**



**బుచ్చయ్యపేట, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** మండలంలో ఆర్.భీమవరం, ఆర్.శివరాంపురం, మల్లం పంచాయతీలలో భూసేకరణ చేసి పరిశ్రమలు ఏర్పాటు కోసం చేస్తున్న ప్రయత్నాలను తక్షణమే విరమించుకోవాలి. ఈ నెల నాలుగో తేదీ నాడు మల్లం గ్రామంలో సర్వే చేయడానికి వచ్చిన సర్వేలను, వీఆర్వోలను ప్రజలు అడ్డుకొని సర్వే ఆపాలని చెప్పడం జరిగింది. ప్రజలు కచ్చితంగా తమ అభిప్రాయాన్ని చెబుతూ భూసేకరణ వద్దు, మా భూములు లాక్కోవద్దు, మా బ్రతుకులు బుగ్గిపాలు చేయొద్దు అని గతంలో కూడా ఎమ్మార్వో కి, అలాగే కలెక్టర్ కి ప్రజలంతా వెళ్లి విన్నవించుకోవడం జరిగింది. అయినా సరే మళ్లీ ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా దుందుడుకుగా ఎమ్మార్వో భూముల మీదకు రావడం జరుగుతుంది. కాబట్టి తక్షణమే ఈ ఎంజాయ్మెంట్ సర్వేలను ఆపాలని గురువారం ఆర్.శివరాంపురం, అప్పంపాలెం గ్రామాల్లో ప్రజలంతా నిరసనలు తెలియజేశారు. పట్టాదారు పాసుపుస్తకాలు రీ - సర్వే వెరిఫికేషన్, కరెక్షన్స్ చేయాలంటే సంబంధిత రైతుల కంప్లైంట్లు స్వీకరించి వాటి ఆధారంగా మాత్రమే భూ యజమానుల సమక్షంలో ఆ రైతుల సంబంధించిన భూమిలో మాత్రమే సర్వే చేయాలి కానీ మొత్తం సర్వేని చేయడానికి వీల్లేదు. అని ఎమ్మార్వో కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం ఎమ్మార్వో లక్ష్మి మరియు ఎస్సై శ్రీనివాస్ మూడు పంచాయతీల ప్రజా ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఈ కార్యక్రమంలో ఆర్.శివరాంపురం, సర్పంచ్ నమ్మి అప్పలరాజు, ఆర్.భీమవరం సర్పంచ అమ్మి నాయుడు, మల్లం సర్పంచ్ బర్ల శివ, పెద్దలు, రైతు కూలీ సంఘం ఆంధ్రప్రదేశ్ జిల్లా కార్యదర్శి కోన మోహన్ రావు, గ్రామాల నాయకులు చెల్లపు రమణ, బీర గోవిందా, గొలగాని లోవరాజు, చందక శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# నేరాలకు అడ్డాగా పెందుర్తి..!!

- వరుస నేరాలతో జనం బెంబేలు - కత్తులతో బెదిరించి దోపిడీలు..? - పోలీసులకు సవాల్ విసురుతున్న నేరగాళ్లు - తాజాగా పెందుర్తిలో - దోపిడీ ఘటన..! - బాధితులు పోలీసులకు ఫిర్యాదు

**పెందుర్తి, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** పెందుర్తి నేరాలకు అడ్డాగా మారింది. పగలు, రాత్రి అనే తేడా లేకుండా నేరస్తులు విజృంభిస్తున్నారు. పోలీసుల అంటే లేకుండా దర్జాగా తిరుగుతున్నారు. వరుస నేరాలకు పాల్పడుతూ పోలీసులకు సవాల్ విసురుతున్నారు. తాజాగా పెందుర్తి ప్రాంతంలో జరిగిన దోపిడీ స్థానికంగా కలకలం రేపింది. ఇద్దరు నిందితులు కత్తులతో బెదిరించి ఈ దోపిడీకి పాల్పడ్డారు. బాధితులు పోలీసుల ఫిర్యాదుతో ఈ విషయం వెలుగు చూసింది. పెందుర్తి సుజాతనగర్ వినాయకుడు గుడి వద్ద కుటుంబంతో నివాసం ఉంటున్న కోరుకొండ స్వామి తన స్నేహితుడుతో కలిసి రామపురం వైన్ షాప్ కు వెళ్లడం జరిగింది. అక్కడ ఒక మద్యం బాటిల్ కొనుగోలు చేసి ఇద్దరు కలిపి కొంత మద్యాన్ని సేవించారు. తర్వాత అక్కడికి వచ్చి మద్యం కొనుగోలు చేసిన ఇద్దరు యువకులు రూ.2090 లు వారికి ఫోన్ పే చేసి నగదు నగదు ఇవ్వమని అడిగారు. వారికి నగదు ఇచ్చే సమయంలో అందులో వెంకన్నపాలెం ప్రాంతానికి చెందిన లిఖిత్ అనే యువకుడు తన స్నేహితుడితో గొడవకు దిగాడని కోరుకొండ స్వామి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఆ తర్వాత నిందితుడు కత్తితో కూడా బెదిరించడం జరిగింది. తర్వాత ఆ యువకుడు తనను కూడా బెదిరించడమే కాకుండా తన వద్దన్నా మొబైల్ ఫోను అలాగే కారు తాళం, బంగారు చైన్ బలవంతంగా తీసుకోవడం జరిగిందని బాధితుడు పోలీసులకు తెలియజేయడం జరిగింది. మళ్లీ లిఖిత్ అనే యువకుడు కత్తితో బెదిరిస్తూ తన వద్దన పర్స్ కూడా తీసుకోవడం జరిగిందన్నారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పెందుర్తి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# నగర భద్రతకు కట్టుదిట్టు చర్యలు

**- విశాఖలో విస్తృత వాహన తనిఖీలు - మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు చెక్ పెట్టే దిశగా పోలీసుల కసరత్తు**





**విశాఖ క్రైం, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** నగర భద్రతను మరింత పటిష్టం చేయడంతో పాటు, నగరం గుండా మాదకద్రవ్యాల అక్రమ రవాణా జరగకుండా అడ్డుకునే లక్ష్యంతో విశాఖపట్నం నగర పోలీసులు విస్తృత స్థాయిలో వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. నగర ప్రజలకు భద్రతా భావన కల్పించేలా అన్ని ప్రధాన రహదారులు, కీలక కూడళ్లలో పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా తనిఖీలు చేపట్టారు.పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు ఈ తనిఖీలు నిర్వహిస్తున్నారు. నగరంలోకి ప్రవేశించే వాహనాలు, నగరం గుండా వెళ్లే అనుమానాస్పద వాహనాలను సైతం క్షుణ్ణంగా పరిశీలిస్తూ, ఎటువంటి అక్రమ కార్యకలాపాలకు అవకాశం లేకుండా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. ప్రధాన రహదారులతో పాటు బస్ స్టాండ్‌లు, రైల్వే స్టేషన్ పరిసరాలు, రాత్రి వేళల్లో జనసంచారం తక్కువగా ఉండే ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి సారించి వాహన తనిఖీలు నిర్వహిస్తున్నారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై గట్టి నిఘా పెట్టి, అవసరమైన చోట తక్షణ చర్యలు తీసుకుంటున్నారు. నగరంలో శాంతి భద్రతలు కాపాడటమే లక్ష్యంగా పోలీసులు ఈ తనిఖీలను మరింత విస్తృతం చేస్తున్నారని అధికారులు తెలిపారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని, ఎటువంటి అనుమానాస్పద అంశాలు గమనించిన వెంటనే సమాచారం అందించాలని నగర పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# జగన్ పరామర్శలు పేరుతో ప్రదర్శనలు చేస్తున్నారు



**నక్కపల్లి, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** జగన్ పరామర్శలు పేరుతో ప్రదర్శనలు చేస్తున్నారనిహోశీ మంత్రి అనిత అన్నారు.ప్రజాస్వామ్యంలో అధికార, ప్రతిపక్షంలో ఉన్నవారు ప్రజల్లోకి రావచ్చు.క్రిమినల్ ఆలోచన ఉన్న జగన్ పరామర్శలు పేరుతో ప్రదర్శనలు చేస్తున్నారు.మూర్ఖపు, క్రిమినల్ ఆలోచనతో ఉన్న జగన్, పరామర్శలు చేస్తున్నారా, ప్రదర్శనలు చేస్తున్నారో తెలియడం లేదన్నారు. మిర్చి యార్డులో వైసీపీ నాయకులు రప్పా, రప్పా అని రెచ్చగొడతారు. జగన్ రెడ్డి గంజాయి నిందితులు, రౌడీ షీటర్ లను పరామర్శల పేరుతో ప్రదర్శనలు చేస్తున్నారు.పల్నాడు జిల్లాలో బెట్టింగ్ లో ప్రాణాలు కోల్పోయిన వారిని పరామర్శిస్తారు.ఆ పరామర్శ పేరుతో ఇద్దరు ప్రజలు కోల్పోయేలా చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. మామిడి రైతులు వద్దకు వెళ్లి మామిడి కాయలను తొక్కించి వెళతాడు.మరల పోలీసులుపై నిందలు వేస్తారు. మాజీ సీఎం జగన్ కు భద్రత ఇస్తాం. వైసీపీ నాయకులు పర్మిషన్ కోసం ఎప్పుడు అడగరు.సామాన్య ప్రజలకు ఇబ్బందులు లేకుండా మేము అన్ని విధాలుగా ప్రయత్నం చేస్తున్నాం.అలా చేస్తే పోలీసులపై తిరగబడతారు.వారానికోసారి బెంగళూరు నుంచి వచ్చి విధ్వంసం చేస్తారు.అంబటి రాంబాబు స్వతంత్ర సమరయోధుడా ఇంటికి వెళ్లి పరామర్శించడానికి,అనునిత్యం బూతులు మాట్లాడి నాయకుడుఅంబటి,జగన్ పెంచి పోషించిన బూతులు నేత అంబటి అన్నారు.అసెంబ్లీ సాక్షిగా ఆడవారి పట్ల తప్పుగా మాట్లాడారు.సీఎం చంద్రబాబును కన్నీరు పెడితే, ప్రజలే 11 సీట్లు ఇచ్చారు.అంబటిని పరామర్శించడానికి10:40 నిమిషాలకు మొదలై,సాయంత్రం నాలుగు గంటల 40 నిమిషాలకు వెళ్లారు.జగన్ రెడ్డి ఉద్దేశపూర్వకంగానే ఆరు నుండి ఏడు గంటలు రోడ్డుపై ప్రదర్శన చేశారు. జోగి రమేష్ వద్దకు వెళతా అంటాడు.కావాలనే చేస్తున్నాడు. చావుకు వెళ్లిన, పరామర్శలు వెళ్లిన సీఎం అని కేకలు వేస్తారు. జగన్ రెడ్డి మూర్ఖుడు. విధ్వంసం సృష్టించడానికి బయటికి వస్తున్నాడు. ఏడాదిన్నర కాలంలో వైసీపీ నాయకులను హౌస్ అరెస్ట్ చేశామా అన్నారు.సొంత మీడియాలో పోలీసులపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు.ప్రజల ఎంతో ఇబ్బంది పడుతున్నారు.అనుమతి అడగరు. ప్రజలే ఆలోచించాలి. తిరుమల కొండపై జగన్ చేసినది మహా పాపం.తిరుమల తిరుపతి ప్రసాదంలో నెయ్యి లేదు. అయోధ్య కూడా అదే లడ్డు పంపించాము.సిట్ రిపోర్టులో కల్తీ జరిగిందని తేలింది.మా నాయకుడు నాయకత్వంలో నైతిక విలువలతో మేము రాజకీయం చేస్తున్నాం.కక్ష సాధింపు అనేది మాకు తెలియదు. వైసీపీ వాళ్లు పదే పదే రప్పా, రప్పా అంటున్నారు.భారతి గారిపై తప్పుగా మాట్లాడితే మేము జైల్లో పెట్టాం.ఫ్యాక్షనిజం, నక్సలిజాన్ని అంతం చేసింది చంద్రబాబుని, మత కలహాలను కూడా చంద్రబాబు కంట్రోల్ చేశారని తెలిపారు.

# గంటల్లోనే భారీ చోరీ కేసు ఛేదించిన క్రైం పోలీసులు

**● ఇద్దరు మహిళల అరెస్ట్ ● ఆరు లక్షల విలువైన బంగారం స్వాధీనం ● క్రైం డీసీపీ లత మాధురి మీడియా సమావేశంలో వివరాలు వెల్లడి**




(విశాఖ క్రైం, మేజర్ న్యూస్)

విశాఖ నగరంలో జరిగిన నగదు, బంగారు ఆభరణాల భారీ చోరీ కేసును నాల్గవ పట్టణ క్రైమ్ పోలీసులు కేవలం గంటల వ్యవధిలోనే ఛేదించారు. ఈ కేసులో ఇద్దరు మహిళా నేరస్తులను అరెస్ట్ చేసి, బాధితురాలికి చెందిన బంగారు ఆభరణాలను పూర్తిస్థాయిలో స్వాధీనం చేసుకున్నారు. గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో క్రైం డీసీపీ కె. లతా మాధురి వివరాలు వెల్లడించారు.



బి.ఆర్. అంబేడ్కర్ కోనసీమ జిల్లా రామచంద్రాపురం గ్రామానికి చెందిన వోల్లా జ్యోతి తన తల్లితో కలిసి ఫిబ్రవరి 3న శ్రీకాకుళం వెళ్లేందుకు విశాఖపట్నం చేరుకున్నారు. అనంతరం రైల్వే స్టేషన్ నుంచి ఆర్టీసీ సముదాయం వెళ్లేందుకు ఆటోలో ప్రయాణిస్తున్న సమయంలో ఆమె బ్యాగులో భద్రపరిచిన బంగారు ఆభరణాలు దొంగతనానికి గురయ్యాయి. తర్వాత రోజు నగలు లేవని గుర్తించిన బాధితురాలు తన భర్త ద్వారా పోలీసులకు సమాచారం అందించారు. ఆటోలో తమతో పాటు ప్రయాణించి సంగం శరత్ థియేటర్ వద్ద దిగిన ఇద్దరు మహిళలపై అనుమానం వ్యక్తం చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాలతో క్రైం డిసిపి కె. లతా మాధురి,ఏసీపీ నరసింహమూర్తి పర్యవేక్షణలో నగరవ్యాప్తంగా తనిఖీలు నిర్వహించారు. గురువారం రైల్వే న్యూ కాలనీ జంక్షన్ వద్ద పోలీసులను చూసి తప్పించుకునేందుకు ప్రయత్నించిన ఇద్దరు మహిళలను వెంబడించి పట్టుకున్నారు. విచారణలో నిందితులు నేరాన్ని అంగీకరించడంతో లాకెట్‌తో కూడిన రెండు బంగారు హారాలు, ఆరు బంగారు గాజులు, మొత్తం రెండు వందల ఎనభై గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు ఆరు లక్షల రూపాయలుగా పోలీసులు అంచనా వేశారు. కేసును వేగంగా ఛేదించిన నాల్గవ పట్టణ క్రైమ్ పోలీస్ బృందాన్ని సీపీ అభినందించారు. ప్రజా రవాణాలో ప్రయాణించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని నగర పోలీసులు ప్రజలను కోరారు.

# మద్యానికి బానిసైన వ్యక్తిని డీ-అడిక్షన్ కేంద్రానికి తరలింపు

**● బాధిత కుటుంబానికి అండగా నిలిచిన సీఐ సతీష్ కుమార్**

(పెందుర్తి : మేజర్ న్యూస్)



మద్యానికి బానిసై కుటుంబ జీవితాన్ని అస్తవ్యస్తం చేస్తున్న వ్యక్తిని మార్గదర్శనం చేసి సమాజానికి ఉపయోగపడే వ్యక్తిగా తీర్చిదిద్దే దిశగా పెందుర్తి పోలీసులు మానవీయ చర్యలు చేపట్టారు. శిక్షకన్నా సంస్కరణే ముఖ్యమన్న భావనతో వ్యవహరించిన పోలీసుల ఈ చర్యకు స్థానికుల నుంచి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. పెందుర్తి మండలం పెనుగాడి గ్రామానికి చెందిన అంగటి సంతోషి పెందుర్తి పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించి, తన భర్త అంగటి సూరిబాబు మద్యానికి బానిసై కుటుంబాన్ని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాడని విన్నవించారు. అతనిని మార్గదర్శనం చేసి మంచి మార్గంలో నడిపేందుకు డీ-అడిక్షన్ కేంద్రానికి పంపించాలని పోలీసులను కోరారు. ఈ ఫిర్యాదుపై పెందుర్తి సీఐ కె.వి. సతీష్ కుమార్ వెంటనే స్పందించారు. మానవీయ దృక్పథంతో వ్యవహరిస్తూ, తన సిబ్బంది సహకారంతో పెందుర్తి చినముషిడివాడలోని న్యూ లైఫ్ డ్రగ్ రిహ్యాబిలిటేషన్ సెంటర్‌లో సదరు వ్యక్తిని చేర్పించేందుకు అవసరమైన చర్యలు చేపట్టారు. పోలీసుల తక్షణ స్పందన, కుటుంబానికి అండగా నిలిచిన తీరును చూసి గ్రామస్తులు, కుటుంబ సభ్యులు పెందుర్తి పోలీసులను హృదయపూర్వకంగా అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సందర్భాల్లో శిక్షకంటే మార్గదర్శనమే ముఖ్యమని, బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తూ సమాజంలో మంచి మార్పు తీసుకురావడమే లక్ష్యంగా పెందుర్తి పోలీసులు పనిచేస్తున్నారని ఈ సందర్భంగా సీఐ సతీష్ కుమార్ తెలిపారు

# సైన్స్ కోర్సులు చదివే విద్యార్థులకు గీతం స్కాలర్‌షిప్‌లు

**గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ డా.అనిమా**



**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ ద్వారా ఎమ్మెస్సీ, బిఎస్సీ, ఎమ్‌సిఎ, బిసిఎ వంటి కోర్సులలో ప్రవేశం పొందిన విద్యార్థులకు ఏటా 2 కోట్ల రూపాయలకు పైగా స్కాలర్‌షిప్‌లను అందిస్తున్నట్లు గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ అనిమాదధీచీ వెల్లడించారు. స్కూల్ ఆఫ్ సైన్స్ ఆధ్వర్యంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆమె విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. స్కూల్ ఆఫ్ సైన్స్ ద్వారా 28 సైన్స్ కోర్సులను నిర్వహిస్తున్నామని ప్రస్తుతం 180 మంది అధ్యాపకులు, 100 మంది పరిశోధక విద్యార్థులు, 1636 మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. శాస్త్ర పరిశోధనలకు రూ. 1.5 కోట్ల రూపాయలతో ప్రయోగశాలలను అభివృద్ధి చేశామన్నారు. యు.జి.సి తో పాటు కేంద్రప్రభుత్వ సంస్థలైన బయోటెక్నాలజి విభాగం, ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రీసెర్చి, డిఆర్‌డిఓ వంటి రక్షణ రంగ పరిశోధన సంస్థల సహకారంతో స్కూల్ ఆఫ్ సైన్స్ ద్వారా వివిధ పరిశోధన ప్రాజెక్టులు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. గీతం పరిశోధకుల అధ్యయనాలపై 225 పరిశోధన పత్రాలు వివిధ జర్నల్స్‌లో ప్రచురితం అయ్యాయని తెలిపారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్‌లోని బిఎస్సీ కోర్సులలో ప్రవేశం పొందే విద్యార్థులలో పరిశోధనల పట్ల ఆసక్తి పెంచడానికి వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. ఈ నెల 10న మహిళా పరిశోధకుల సమావేశం: ఇంటర్నేషనల్ యూనియన్ ఆఫ్ ప్యూర్ అండ్ అప్లైడ్ కెమిస్ట్రీ (ఐయుపిఎసి) మార్గదర్శకంలో గ్లోబల్ ఉమెన్ బ్రేక్‌ఫాస్ట్ పేరుతో అంతర్జాతీయ సమావేశాన్ని ఫిబ్రవరి 10వ తేదీన నిర్వహిస్తున్నట్లు గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ అనిమాదధీచీ వెల్లడించారు. దీనికి ప్రముఖ ఔషధ పరిశ్రమల నుంచి మహిళా పరిశోధకులతో పాటు వివిధ కళాశాలలకు చెందిన రసాయన శాస్త్ర అధ్యాపకులు హాజరవుతారని తెలిపారు. భవిష్య నైపుణ్యాలపై, పరిశ్రమలతో సంబంధాలతో మహిళా పరిశోధకులు ఈ సమావేశాలలో చర్చిస్తారని తెలిపారు.

# డైకిన్ లో కొలువులు




**గోపాలపట్నం, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** నరవ.... బెహరా పాలిటెక్నిక్ కళాశాలలో మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ తృతీయ సంవత్సరం చదువుతున్న 81 మంది విద్యార్థిని విద్యార్థులు చిత్తూరు శ్రీ సిటీ సెజ్ లో ఉన్న డైకిన్ ఏసీ కంపెనీలో ఉద్యోగాలు సాధించారని కళాశాల అకడమిక్ డైరెక్టర్ సుకన్య తెలిపారు. డైకిన్ సంస్థ కళాశాలలో నిర్వహించిన ఇంటర్వ్యూ ద్వారా విద్యార్థులు ఎపికైనట్టు ఆమె అన్నారు. మూడు లక్షలకు పైగా వార్షిక వేతనంతో ఉచిత రవాణా సదుపాయం, ఉచిత వసతి కల్పించనున్నారని అన్నారు. డైకిన్ కంపెనీలో ఉద్యోగాలు సాధించిన విద్యారులను బెహరా విద్యాసంస్థల సెక్రటరీ డా చైతన్య అభినందించారు. భవిష్యత్ లో ఉన్నతస్థాయిలో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో డైకిన్ సంస్థ ప్రతినిధులు అరుణ్ ప్రసాద్, మదన్ రాజ్, కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ అధికారి ప్రవీణ్ కుమార్ లు పాల్గొన్నారు.

## గీతం విద్యార్థులకు అక్కినేని ప్రతిభా పురస్కారం





**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ ద్వారా వివిధ కోర్సులు అభ్యసిస్తున్న ఇద్దరు గ్రామీణ ప్రాంత విద్యార్థినులు అక్కినేని అన్నపూర్ణ, అక్కినేని నాగేశ్వర రావు పేరిట ప్రతిభా పురస్కారాలను అందుకున్నారు. గీతం స్కూల్ ఆఫ్ సైన్స్‌లో ఎమ్మెస్సీ స్టాటిస్టిక్స్ కోర్సును అభ్యసిస్తున్న వల్లభశెట్టి లక్ష్మీవరసాహితి అత్యుత్తమ మార్కులు (8.64 సిజిపిఎ) సాధించగా, ఎమ్మెస్సీ ఎలక్ట్రానిక్స్ కోర్సు అభ్యసిస్తున్న బలుసు స్వాత్విక రఖిల అత్యుత్తమ మార్కులు (8.59 సిజిపిఎ) సాధించారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన వీరి ప్రతిభను గుర్తిస్తూ రూ.32 వేల రూపాయలు చొప్పున ప్రముఖ చలన చిత్ర నటుడు, స్వర్గీయ అక్కినేని నాగేశ్వరరావు పేరిట ప్రతిభా పురస్కాలను నగదు రూపంలో గురువారం గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎరోల్‌డిసౌజా అందజేశారు. విద్యార్థుల ప్రతిభను గీతం స్కూల్ ఆఫ్ సైన్సెస్ ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అనిమా ఎస్.దధీచి అభినందించారు.

## ఆర్టీసి బస్సుల సంఖ్య పెంచాలని సిపిఎం నిరసన




**విశాఖపట్నం, ఫిబ్రవరి 05, మేజర్‌న్యూస్:** ప్రయాణీకుల అవసరాలకు తగ్గ బస్సులు సంఖ్య పెంచాలని రాష్ట్ర ప్రభుత్వానికి సిపిఎం డిమాండ్ చేస్తూ మద్దిలపాలెం: బస్ కాంప్లెక్స్ వద్ద నిరసన తెలిపింది. ఈ సందర్భంగా సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.కె.ఎస్.వి.కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర కూటమి ప్రభుత్వం స్త్రీశక్తి పథకం పేరుతో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించింది. తాంబూళం ఇచ్చాం తన్నుకుచావండన్న చందంగా ఉచిత బస్ ప్రయాణం వలన బస్సులను పెంచకుండా ప్రయాణీకులను ఇబ్బందులను పెట్టడం సరైంది కాదు. విశాఖ నగరంలో 1760 బస్సులు అవసరమున్నా వాటిని సమకూర్చకుండా కాలంచెల్లిన బస్సులను రోడ్లు ఎక్కించి ప్రయాణీకులతో చెలగాటమాడటాన్ని తప్పుపట్టారు. జిల్లాలో అనేక రూట్లలో తిరిగిన సిటీ బస్సులను సైతం రద్దుచేయడం వలన ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. బస్సు కెపెసిటీ కంటే అదనంగా ప్రయాణీకులు ఎక్కడం వలన అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. తక్షణమే ప్రయాణీకుల అవసరాలకు తగ్గ బస్సులను కొనుగోలు చేయాలని డిమాండ్ చేసారు. అన్ని డిపోల వద్ద జరిగే నిరసనలలో ప్రజలు పాల్గొనాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వి.కృష్ణారావు, పి.వెంకటరావు, కె.కుమారి, జి.వి.ఎన్.చలపతి, ఎం.వి.త్రినాథం, నాయుడు, హర్ష తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రిఫైయింగ్ స్టాండర్డ్స్ అంశంపై పోటీలు



**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల ఆటానమస్ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగంలోని బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ బి ఐ ఎస్ స్టూడెంట్ చాప్టర్ ఆధ్వర్యంలో ఆంధ్ర విశ్వవిద్యాలయ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా 7 ఫిబ్రవరి "ఎలక్ట్రిఫైయింగ్ స్టాండర్డ్స్" పేరుతో విద్యార్థులకు పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జి. పి. రాజశేఖర్ కార్యాలయంలో గోడపత్రిక విడుదల చేశారు. ఎలక్ట్రికల్ సంబంధిత ఇంజనీరింగ్ రంగాలలో ప్రమాణాలు స్టాండర్డ్స్ నాణ్యత భద్రత యొక్క ప్రాముఖ్యతపై విద్యార్థుల్లో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. అదేవిధంగా విద్యార్థులలో నూతన ఆవిష్కరణలు, సృజనాత్మకత సాంకేతిక నైపుణ్యాన్ని ప్రోత్సహించడం దీని లక్ష్యం. దేశ నిర్మాణంలో బి ఐ ఎస్ ప్రమాణాల పాత్రపై విద్యార్థులకు అవగాహన కల్పించడానికి, భవిష్యత్ తరం ఇంజనీర్లలో నాణ్యత పట్ల స్పృహ, ప్రామాణీకరణ పద్ధతులను పెంపొందించడానికి ఈ పోటీలు రూపొందించబడ్డాయి. కార్యక్రమంలో విభాగాధిపతి ఆచార్య టి. ఆర్ జ్యోత్స్న, జి.వి శివ కృష్ణ రావు, డాక్టర్ కె.పద్మ తదితరులు పాల్గొన్నారు.

# రాజముద్రతో పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ

## ల్యాండ్ టైటలింగ్ యాక్టుతో ప్రజలను భయపెట్టిన జగన్: ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

**పద్మనాభం, ఫిబ్రవరి 05, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం పెంట రెవెన్యూ గ్రామంలో మీ భూమి-మీ హక్కు కార్యక్రమంలో ప్రభుత్వ రాజముద్రతో ముద్రించిన పట్టాదారు పుస్తకాలను రైతులకు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం పంపిణీ చేశారు. 660 పాస్ పుస్తకాలకు 458 పుస్తకాలను ఆర్డీవో సంగీత్ మాధూర్, తహసీల్దార్ కె.ఆనందరావు ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు రైతులకు అందజేశారు. రీ సర్వేలో రాజముద్ర కలిగిన పాసు పుస్తకాలలో 12 రకాల తప్పిదాలను సరిదిద్దుకునే వెసులుబాటు కల్పించామన్నారు. నిరంతరాయంగా ఈ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ఎలాంటి తప్పుల్లేని పట్టాదార్ పాస్ పుస్తకాలను రాజముద్రతో అందజేస్తున్నామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలియజేశారు. ప్రచారం పిచ్చితో జగన్మోహన్ రెడ్డి ప్రజల పాస్ పుస్తకాల పైనా.. సర్వే రాళ్ల పైనా.. ఫోటో ముద్రించుకున్నారని విమర్శించారు. ల్యాండ్ టైటలింగ్ యాక్టు పేరుతో భయపెట్టిన జగన్మోహన్ రెడ్డికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని పేర్కొన్నారు. ఒకపక్క సంక్షేమం.. మరో వైపు అభివృద్ధితో కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తుందన్నారు. భీమిలి నియోజకవర్గంలోని ఇనాం భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని తెలిపారు. దశాబ్దాలుగా ఈ భూముల్లో సాగు చేసుకుంటున్న రైతుల నుంచి భూములు స్వాధీనం చేసుకునే పరిస్థితి లేదని, మధ్యే మార్గంగా రెండు వర్గాలకు



ఆమోదయోగ్యమైన పరిష్కారం కనుగొంటామని వెల్లడించారు. కార్యక్రమంలో ఆర్డీఓ సంగీత్ మాధుర్, మార్కెట్ కమిటీ చైర్మన్ కురుమిన రామస్వామి నాయుడు, ఎమ్మార్వో ఆనంద్ రావు, జెడ్పీటీసీ గాడు వెంకటప్పుడు, సర్పంచ్ పావని, కూటమి నేతలు చిక్కాల విజయ్ బాబు, టిడిపి మండల అధ్యక్షుడు కోరాడ రమణ, కాళ్ల నగేష్ కుమార్, కసిరెడ్డి దామోదరావు, తాత్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ కురుమిన లీలావతి, కూటమి నేతలు, ఇతర ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సిఐఎస్ఎఫ్ సైకిల్ యాత్రను విజయవంతం చేయండి

## ● భీమిలి మత్స్యకారుల నాయకులు

**భీమిలి, ఫిబ్రవరి 05, మేజర్‌న్యూస్:** తీరప్రాంతంలో ఉండే మత్స్యకారులను ఏకంచేసి తీరప్రాంత రక్షణలో భాగస్వాములను చేయాలనే సంకల్పంతో సిఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన సైకిల్ ర్యాలీని విజయవంతం చేయాలని భీమిలి మత్స్యకారుల నాయకులు గంటా నూకరాజు, చురకల రమణ, మైలపల్లి షణ్ముఖరావు, సొసైటీ అధ్యక్షులు వాడమొదలు సత్యారావు, నొల్లి రమణ, కారి చిన్నారావు, గ్రామ పెద్దలు కాసరపు దుర్గారావు, కొక్కిరి కాశీడు ఒక ప్రకటనలో కోరారు. పశ్చిమబెంగాల్ బఖాళీ నుండి కేరళ కొచ్చి వరకు 3000 కిలోమీటర్లు సైకిల్ యాత్రలో భాగంగా భీమిలి విచ్చేస్తున్న యాత్రికులకు ఆహ్వానం పలికి వారికి ఘనంగా స్వాగతం పలుకుదామని అన్నారు. జనవరి 28న ప్రారంభం అయిన ఈ యాత్ర ఫిబ్రవరి 22న ముగుస్తుందని అన్నారు. అందులో భాగంగా ఈనెల 6వ తారీకు శుక్రవారం మధ్యాహ్నం 3గం.లకు భీమిలి చేరుకుంటుందని మనందరం వారికి స్వాగతం పలికి ఘనంగా ఆహ్వానం పలుకుదామని విజ్ఞప్తి చేసారు. సిఐఎస్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్, అసిస్టెంట్ కమాండెంట్ తదితరులు



పాల్గొనే ఈ కార్యక్రమంలో భీమిలిలో ఉన్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు ఆహ్వానం పలికామని అన్నారు. స్థానిక మత్స్యకారుల సోదర సోదరీమణులకు, లయన్స్ క్లబ్, భీమిలి గ్రేటర్, ఫ్యాబ్, సన్ స్కూల్, సాగర్ అసోసియేషన్ ఆఫ్ వాకర్స్, స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్, మణికంఠ స్వీట్స్, హిందూధర్మ పరిరక్షణ సమితి వంటి అనేక సంస్థలకు, స్వచ్ఛంద సంస్థలకుఆహ్వానం పలికామని అన్నారు. తప్పకుండా ప్రతీ ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# లబ్ధిదారులకు ఇంటి స్వాధీన పత్రాలు అందజేత

## - కార్పొరేటర్ కెల్ల - వార్డు అధ్యక్షులు ఏడువాక

**ఆరిలోవ, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 13వ వార్డులో గల పైనాపిల్ కాలనీ సచివాలయం12 పరిధిలో అర్హులైన లబ్ధిదారులకు గతంలో సెంటు స్థలంలో ఇల్లు మంజూరు చేసి ఇంటి నిర్మాణం పూర్తిచేసినందున ఇల్లు స్వాధీన పత్రాలను లబ్ధిదారులకు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాల మేరకు వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ , వార్డు టిడిపి అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కొండపల్లి సతీష్, వార్డ్ కార్యదర్శి తురకపూడి బాలస్వామి, వార్డు ఉపాధ్యక్షులు మారిక జక్కన్న, కిల్లంశెట్టి శ్రీనివాస్,తెలుగుయువత అధ్యక్షులు వడిశెల శ్రీనివాస్, టీడీపీ మహిళా



నాయకులు పుష్పలత, ఎస్.కె నూర్జహాన్, కర్రి మణి, మజ్జి శ్రీదేవి, ఎస్.కె లాలు, సచివాలయం సిబ్బంది, లబ్ధిదారులు, తదితరులు పాల్గున్నారు.

### ఎమ్‌జీఎస్ పాఠశాల

## విద్యార్థులకు జిల్లా మరియు రాష్ట్రస్థాయి ర్యాంకులు

**శృంగవరపుకోట, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** పట్టణంలోని మోహంతీస్ కౌముది గ్లోబల్ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు సర్ సి.వి. రామన్ యంగ్ జీనియస్ ఒలింపియాడ్ పరీక్షలో జిల్లా మరియు రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారని పాఠశాల కరస్పాండెంట్ శాంతి మెహంతి గురువారం తెలియజేశారు. ఈ సందర్భంగా సుచిర్ ఇండియా ఫౌండేషన్స్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్ర భారతి ఆడిటోరియంలో ఈనెల 1వ తేదీన నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులను సన్మానించి జ్ఞాపికలను అందజేశారని సన్మానించిన వారిలో గంటా శ్రీనివాసరావు , ప్రముఖ నటులు శ్రీకాంత్ , శివాజీ రాజా ప్రముఖులు ఉన్నారని తెలిపారు.



## ఆంధ్రవిశ్వవిద్యాలయానికి బాంబు బెదిరింపు

**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** ఆంధ్రవిశ్వవిద్యాలయానికి ఈ మెయిల్ ద్వారా బాంబు బెదిరింపు హెచ్చరిక వచ్చింది. గురువారం ఉదయం ఏయూ ఇంజనీరింగ్ కళాశాల, మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్స్ ఈ మెయిల్కు ఈ హెచ్చరిక గుర్తుతెలియన వ్యక్తులు పంపారు. వెంటనే అప్రమత్తమైన ఏయూ అధికారులు సత్వరం స్పందించి ఈ విషయాన్ని పోలీసులకు, సైబర్ క్రైంకు ఫిర్యాదు చేశారు. వెంటనే బాంబ్ స్క్వాడ్ సహాయంతో పోలీసులు ఏయూ ఇంజనీరింగ్ కళాశాల, మహిళా ఇంజనీరింగ్ కళాశాలలలో తనిఖీలు చేసారు. ఎటువంటి అనుమానాస్పద వస్తువులు, బాంబ్ వంటివి లభించలేదు. దీనిపై లోతుగా దర్యాప్తు చేయాలని ఏయూ అధికారులు సైబర్ క్రైం విభాగాన్ని కోరారు.

## ఉత్సవ కమిటీ చైర్మన్గా పెదగాడ అప్పలరాజు

**శృంగవరపుకోట, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** ఈనెల 15వ తేదీ మహాశివరాత్రి సందర్భంగా పుణ్యగిరి ఉమా కోటిలింగేశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా మూడు రోజులు పాటు నిర్వహించే శివరాత్రి ఉత్సవాలకు ఉత్సవ కమిటీ చైర్మన్గా పట్టణానికి చెందిన పెదగాడ అప్పలరాజును మరియు 8 మంది డైరెక్టర్లను నియమిస్తూ విజయవాడ ఎండోమెంట్ డిపార్ట్మెంట్ కమిషనర్ కె రామచంద్ర మోహన్ గురువారం జారీచేసిన ఉత్తర్వులలో పేర్కొన్నారు.



## జగన్నాధపురం గ్రామ రైతులకు పట్టాదారు పాస్, పుస్తకాలు అందజేస్తున్న తహసీల్దార్ శ్రీనుబాబు



**ఆనందపురం, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలంలోని చందక రెవెన్యూ పరిధిలోని జగన్నాధపురం గ్రామ రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను తహసీల్దార్ శ్రీనుబాబు అందజేశారు. ఈ కార్యక్రమంలోఆయన మాట్లాడుతూ, ఇంకా ఎవరికైనా పట్టాదారు పాస్ పుస్తకాలు అందని రైతులు తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రీసర్వే ఉప తహసీల్దార్ గోవిందరావు, వైఎస్సార్‌సీపీ ఆనందపురం మండల అధ్యక్షుడు బంక సత్యం, ఎంపీటీసీ వి.అప్పలనాయుడు, వీఆర్ఓ వరలక్ష్మి , కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు పాండ్రంకి అప్పలరాజు గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 7, 8 తేదీలలో 'శిఖర్ సే సాగర్ తక్' స్వచ్ఛతా కార్యక్రమాలు

## కార్యక్రమాల్లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అభివృద్ధికి సహకరించండి -జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



**విశాఖపట్నం, ఫిబ్రవరి 05, మేజర్‌న్యూస్:** విశాఖ నగరంలో 'శిఖర్ సే సాగర్ తక్' అనే స్వచ్ఛతా, అవగాహనా కార్యక్రమాలను ఈ నెల 7,8 తేదీలలో జీవీఎంసీ, సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సంయుక్తంగా నిర్వహిస్తుందని ,ఈ కార్యక్రమాలలో నగర ప్రజలు పాల్గొని స్వచ్ఛ విశాఖ అభివృద్ధికి సహకరించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖ నగరాన్ని పర్యావరణహితంగా ,పరిశుభ్రమైన హరిత విశాఖగా తీర్చిదిద్దేందుకు మహా విశాఖ నగర పాలక సంస్థ తో కలిసి సామాజిక బాధ్యతతో సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ "శిఖర్ సే సాగర్ తక్" అనే వినూత్న స్వచ్ఛత ,ప్రచార కార్యక్రమాలను ఫిబ్రవరి 7, 8 తేదీల్లో విశాఖ నగరంలో ఆర్కే బీచ్, కాళీమాత దేవాలయం సమీపంలో నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ స్వచ్ఛతా డ్రైవ్ కార్యక్రమాలలో ఈ నెల 7న ఆర్కే బీచ్ సమీపంలో ఉదయం 6 గంటల నుండి... 3 కి.మీ. కేటగిరిల స్వచ్ఛత వాక్ లో 60 సం.లు పైబడిన సీనియర్ సిటిజన్లు, 5 కి.మీ. కేటగిరిల స్వచ్ఛత రన్ లో 16–29 సం. లు కలిగిన యువతీ యువకులు.స్వచ్ఛతపై అవగాహన కల్పించేలా ఇసుకతో శిల్పాల (సైకత శిల్పాల) తయారీ, పెయింటింగ్ పోటీలు ప్రజలు పాల్గొనవచ్చునన్నారు.అలాగే ఈ నెల 8న ఆర్కే బీచ్ , కాళీమాత టెంపుల్ సమీపములో ఉదయం 6 గంటల నుండి.. , సైక్లోథాన్ – పర్యావరణ పరిరక్షణ ,స్వచ్ఛతపై సందేశాన్ని ఇస్తూ సైకిల్ ర్యాలీ సామాజిక భాగస్వామ్యంతో భారీ స్థాయిలో సముద్ర తీర పరిశుభ్రత (బీచ్ క్లీనింగ్) కార్యక్రమం నిర్వహించనున్నారు. స్వచ్ఛత ,అవగాహన కార్యక్రమాలలో సామాజిక బాధ్యతతో విశాఖ నగర ప్రజలు , యువతీ యువకులు, సీనియర్ సిటిజెన్లు పాల్గొని స్వచ్ఛ సర్వేక్షన్ లో దేశంలోనే విశాఖ నగరాన్ని ఉత్తమ పరిశుభ్ర నగరంగా ,పర్యావరణహిత నగరంగా, హరిత విశాఖగా విశాఖ నగరాన్ని తీర్చిదిద్దేందుకు ,స్వచ్ఛ విశాఖ అభివృద్ధికి సహకరించాలని కమిషనర్ ప్రజలను కోరారు.

# ఐఎఫ్ఆర్ ఏర్పాట్లుని పరిశీలించిన వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్





**విశాఖపట్నం, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ నెల 18 ఢ 19 తేదీలలో నిర్వహిస్తున్న ఐఎఫ్ఆర్ కు నిర్వహిస్తున్న ప్రముఖ పర్యాటక ప్రదేశాల్లో వీఎంఆర్డీఏ చేపడుతున్న మరమ్మత్తు పనులను, పచ్చదనం పెంపునకు సంబంధించిన పనులను నిర్దేశించిన సమయానికి పూర్తి చేయాలని చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్ ఆదేశించారు. వివిధ పర్యాటక ప్రాంతాల్లో ప్రగతిని క్షేత్ర స్థాయిలో చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ , మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్ లు సంయుక్తంగా పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విశాఖలో జరిగే అంతర్జాతీయ యుద్ధ నౌకల విన్యాసాల సమీక్ష ను విజయవంతం చేసేలా పలు సూచనలు చేశారని చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనలతో విఎంఆర్డి ఎ పరిధిలో అన్ని పర్యాటక ప్రాంతాలని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. అన్నీ చోట్ల ఎక్కడక్కడ డస్ట్ బిన్స్ ఏర్పాటు చేసి, శుభ్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని, అదేవిధంగా టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్ మాట్లాడుతూ పచ్చదనం మరింత పెంచాలని, సందర్శకులకు త్రాగునీటి సదుపాయం కల్పించాలని, వారికి ఎటువంటి అసౌకర్యం లేకుండా అధికారులు సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. అనంతరం అధికారులతో కుర్సుర సబ్మెరైన్ మ్యూజియం, సీహారియర్, హెలికాప్టర్ మ్యూజియం, యుద్ధ విమాన మ్యూజియంల వద్ద చేపడుతున్న పనులను పరిశీలించారు. అదేవిధంగా కైలాసగిరి పై అభివృద్ధి పనులను, తెన్నేటి పార్క్ నందు పనులను కూడా పరిశీలించారు. కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేస్తాం



**విశాఖపట్నం, ఫిబ్రవరి 05, మేజర్‌న్యూస్:** భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి సులభతరంగా చేరుకునేందుకు, జాతీయ రహదారిపై రద్దీని నియంత్రించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. వీఎంఆర్డీఏ అభివృద్ధి చేస్తున్న 7 ప్రధాన రహదార్లను అనుసంధానం చేసే విధంగా చేపడుతున్న తాళ్ళవలస – కొత్తవలస కాపులుప్పాడ– బోయపాలెం మాస్టర్ ప్లాన్ రహదారుల విస్తరణలో భూములు కోల్పోయే రైతులుతో వీఎంఆర్డీఏ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఛైర్పర్సన్ ఎంవి ప్రణవ్ గోపాల్, భీమిలి శాసన సభ్యులు గంటా శ్రీనివాసరావు మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్ తేజ్ భరత్ పాల్గొని వారితో చర్చించారు. ఛైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ 3.30 కి మీ పొడవున అభివృద్ధి పరుస్తున్న రహదారి భాగంలో ఉన్న సమస్యలను పరిష్కరించే దిశగా అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం చూపిస్తామని, రహదారి విస్తరణ ప్రాజెక్టు కారణంగా ప్రభావితమైన యజమానులకు ఈ రహదారి విస్తరణలో ఆస్తులు కోల్పోయే యజమానులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ యొక్క అంగీకార పత్రాలను సత్వరమే అందించి రహదారి అభివృద్ధిలో తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈసందర్భంగా మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్ మాట్లాడుతూ భీమిలి నియోజకవర్గం పరిధిలో ఉన్న 3 రహదారులను మే నెలాఖరుకు పూర్తి చెయ్యాలనే సంకల్పముతో ప్రతివారం సమీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. స్థానిక శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ భూములు ఇచ్చే రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తామని, బాధితులకు తగిన న్యాయం చేస్తామని నిబంధనల మేరకు అవసరమైతే ప్రత్యామ్నాయం కూడా చూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ అర్బన్ ప్లానర్ శ్రీమతి శిల్పా, ప్రధాన ఇంజనీర్ శ్రీ వినయ్ కుమార్, ఎస్టేట్ అధికారి శ్రీ దయానిధి జీవీఎంసీ సీసీపీ శ్రీ ప్రభాకర్, భీమిలి ఆర్డీఓ శ్రీ సంగీత్ మాధుర్, ప్లానింగ్ అధికారులు కిషోర్, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# ముంజేరు దళితులకు న్యాయం చేయండి



**శృంగవరపుకోట, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** ముంజేరు దళితులకు న్యాయం చేయాలని దళిత ఉద్యమనేత ఆతవ ఉదయ భాస్కర్, గుర్రపు శ్రీను, తెరపల్లి కోట్రావ్, డోల కేశవ తహశీల్దార్ శ్రీనివాసరావు కు గురువారం మోమొరాండం సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భోగాపురం మండలం ముంజేరు దళితులు 62 రోజులుగా ఆందోళన చేస్తున్న జిల్లా అధికారులు నిర్లక్ష్యం గా వ్యవరించడం అన్యాయ మని జిల్లా కలెక్టర్ స్పందించి దళితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై తహశీల్దార్ స్పందించి జిల్లా అధికారులకు నివేది స్తానని తెలిపారు. ఉపాధ్యక్షులు కపరెడ్డి వెంకట అప్పా రావు, ప్రదాన కార్యదర్శి బోనెల ఈశ్వరరావు, ఆర్గనైజింగ్ కార్యదర్సి మొయ్యి రమణ, సభ్యులు మొయ్యి దేవా, పాల్, సన్యాసిరావు తదితరులు పాల్గోన్నారు.

# కల్లివానిపాలెంలో రోడ్డుపైనే మురుగునీరు



**ఆనందపురం, ఫిబ్రవరి 5, మేజర్‌న్యూస్:** మండలంలోని గంభీరం పంచాయతీ పరిధిలోని కల్లివానిపాలెం గ్రామంలో మురుగు నీరు ఇళ్ల చుట్టూ నిల్వ ఉండటంతో ఆ గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలువలు మూసుకుపోవడం వల్ల ఆ గ్రామ ప్రజలు అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఓ ప్రైవేట్ లేఅవుట్ యాజమాన్యం మురుగు నీరు బయటకు వెళ్లకుండా అడ్డుకోవడమేఈ సమస్యకు ప్రధాన కారణమని ఆరోపిస్తున్నారు. సమస్యను పంచాయతీ దృష్టికి తీసుకెళ్లడంతో ఏడాది క్రితమే పైపులు తీసుకొచ్చినా పనులు పూర్తి కాలేదని గ్రామస్తులు తెలిపారు. కొంతకాలం చిన్న మోటార్ సహాయంతో నీటిని తొలగించేవారని, ప్రస్తుతం అది కూడా నిలిచిపోయిందని చెప్పారు. తక్షణమే అధికారులు స్పందించి కాలువలను శుభ్రం చేసి మురుగు నీరు సక్రమంగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుచున్నారు.

# పెంట గ్రామంలో వాసవి క్లబ్ సమావేశం



**పద్మనాభం, ఫిబ్రవరి 05, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం పెంట గ్రామంలో వాసవి క్లబ్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని వాసవి క్లబ్ సభ్యులు, కార్యవర్గ సభ్యులు తెలియజేయడం జరిగింది. ఈ వాసవి క్లబ్ గంధవరం క్లబ్ కోడ్ 788, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ( వి సి ఐ ) 214 ఏ గంధవరం గ్రామంలో 2002 వ సంవత్సరంలో రిజిస్ట్రేషన్ చేయడం జరిగింది, ఈ క్లబ్ లో 8 గ్రామాలు ఆర్యవైశ్యులు సభ్యులు గా వున్నారు , ప్రతి నెల 5 వ తారీఖున ఆయా గ్రామంలో నెలకొక గ్రామం లో మంత్లీ మీటింగ్ జరుగుతుంది, ఈ సమావేశంలో పలు సేవా కార్యక్రమాలు వి సి ఐ వారు తెలిపిన కేలండర్ ఆఫ్ ఈవెంట్స్ ను ఉదాహరణకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు, గాంధీ జయంతి , పొట్టిశ్రీరాములు జయంతి , టీచర్స్ డే నాడు ఉపాద్యాయులు ను గౌరవించి సన్మానించడం ,పేద విద్యార్థులకు పెన్నులు పుస్తకాలు ఇవ్వడం, వేసవికాలం లో చలివేంద్రాలు ఏర్పాటుచేయడం , అలాగే నిరుపేదలకు వస్త్రాలు దానం మొదలగు సేవాకార్యక్రమాలు చేయటం ఈ వాసవి క్లబ్ ద్వారా చేయడం జరుగుతుంది , గంధవరం క్లబ్ లో అనంత వారం ,పెంట ,పాత కొవ్వాడ, కొత్త కొవ్వాడ అలమండ సంత శిర్లపాలెం మొదలగు గ్రామాల ఆర్యవైశ్యులు సభ్యులు గా వున్నారు,2026 సం: నకు పల్లంటి సత్యన్నారాయణ ప్రెసిడెంట్ గా, గ్రంధి రామారావు సెక్రటరీ, ట్రెజరర్ వి అప్పలరాజు కేబినెట్ ట్రెజరర్ నాళం లక్ష్మణరావు, జోన్ చైర్మన్ తాటికొండ వెంకటరావు లు ఈ సంవత్సరం పదవీ బాధ్యతలు చేపట్టినట్టు వాసవి క్లబ్ కార్యవర్గ సభ్యులు తెలియజేసినారు.